ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శుక్రవారం, 28 జూన్ 2024 సంపుటి: 17 సంచిక: 55 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:55 AM , సూర్యాస్తమయం : 06:50 PM. దిన ఆనందాది యోగము : ద్వాంక్ష యోగము , ఫలితము:ధననష్టము కార్యహాని

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

నీట్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

బీహార్‌లో ఇద్దరిని అరెస్ట్ సిబిఐ

న్యూఢిల్లీ,జూన్27: నీట్-యూజీ 2024 పరీక్ష పేపర్ లీక్ కేసు దర్యాప్తును సీబీఐ వేగవంతం చేసింది. దీనికి సంబంధించి అరెస్టులు మొదలుపెట్టింది. ఈ కేసుతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్న మనీశ్ ప్రకాశ్, అశుతోష్‌ను బిహార్‌లోని పట్నాలో అదుపులోకి తీసుకొంది.

మిగతా 2లో..

శాం పిట్రోడాకు కాంగ్రెస్ కీలక బాధ్యతలు

భారతీయులను అవమనించిన పిట్రోడా

ఇలా జరుగుతుందని మోడీ ఆనాడే చెప్పారు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ఎద్దేవా

న్యూఢిల్లీ,జూన్27: వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే కాంగ్రెస్ నేత శాం పిట్రోడాకు పార్టీలో మళ్లీ కీలక బాధ్యతలు

మిగతా 2లో..

దేశాభివృద్ధి ప్రతిఒక్కరి లక్ష్యంకావాలి

పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం

రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా ముందుకు

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది

నీట్, నెట్ పేపర్ లీకేజీపై కొనసాగుతున్న దర్యాప్తు

ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

న్యూఢిల్లీ,జూన్27: దేశాభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఆకాంక్షించారు..పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. రిఫార్మ్, పర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ఆధారంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పెట్టుబడులు, ఉపాధి కల్పనకు ప్రాధాన్య మిచ్చామని తెలిపారు. 18వ లోక్‌సభ తొలి సమావేశాల నాలుగోరోజు ఆమో పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి మాట్లాడారు. గత పదేళ్లలో కేందప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు.. రానున్న ఐదేళ్లలో ప్రభుత్వ ప్రాధాన్యతలను ఆమె తన ప్రసంగంలో వివరించారు. మొదటగా ఆమె కొత్తగా గెలిచిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజల విశ్వాసం గెలిచి లోక్‌సభకు

మిగతా 2లో..

రాహుల్ ఇచ్చిన హామీమేరకు రుణమాఫీ

ఫిరాయింపులకు ఆద్యుడే కేసీఆర్

61మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను చేర్చుకున్నారు

పార్లమెంటులో బిజెపికి ఓటేయించిన ఘనులు

ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేస్తోంది

జీవన్‌రెడ్డి అంశంతో రాజకీయంగా లబ్దిపొందాలని చూశారు

మంత్రివర్గ విస్తరణపై ఎలాంటి నర్ణయం తీసుకోలేదు

ఢిల్లీలో మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,జూన్27: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పీసీసీ అధ్యక్షుడిగా మంచి విజయాలు సాధించానని చెప్పారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుభవాన్ని కాంగ్రెస్ పార్టీ వినియోగించుకుంటుందని అన్నారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికత కేసీఆర్‌కు లేదని, దానికి పునాది వేసింది కేసీఆరే అని అన్నారు. గతంలో 61 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఆయన లాక్కున్నారు. ఆ విషయం ఆయనకు గుర్తులేదా? ఫిరాయింపులను ప్రోత్సహించినందుకు కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి.. ముక్కు నేలకు రాయాలి. మా ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే కూలిపోతుందని కేటీఆర్,హరీశ్‌రావు అన్నారు. వారి మాటలకు అప్పట్లో భాజపా వంతపాడింది. ప్రభుత్వాన్ని కూలగొడతామని భారాస, భాజపా రంకెలేశాయి. ప్రభుత్వాన్ని పడగొట్టాలనుకోవడమే కేసీఆర్ భావదారిద్యమని అన్నారు. ఇప్పటికీ ఆయనకు కనువిప్పు కలగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో భారాస ఓటింగ్ 16శాతానికి తగ్గింది. కాంగ్రెస్‌ను ఓడించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో

మిగతా 12లో..

నిలకడగా అద్వానీ ఆరోగ్యం

వృద్ధాప్య సంబంధిత ఆరోగ్య సమస్యలు

యూరాలజీ వైద్యుల పర్యవేక్షణలో వైద్యం

ఎయిమ్స్ వైద్యుల ప్రకటన

ఎయిమ్స్ నుంచి అద్వానీ డిశ్చార్



న్యూఢిల్లీ,జూన్27: బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఎయిమ్స్ ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆయన్ని వైద్యులు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపాయి. ప్రస్తుతం అద్వానీ వయసు 96 ఏళ్లు. వయో సంబంధిత అనారోగ్య సమస్యలతోనే ఆయనను ఆస్పత్రిలో చేర్చినట్టు ఆయన సన్నిహిత

మిగతా 2లో..

స్పీకర్‌తో విపక్షనేత రాహుల్ భేటీ

ఎమర్జెన్సీ ప్రస్తావనపై అభ్యంతరం

స్పీకర్‌కు లేఖరాసిన కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ,జూన్27: లోక్‌సభ స్పీకర్‌గా బుధవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎమర్జెన్సీ పై ఓం బిర్లా చదివిన తీర్మానం లోక్‌సభలో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం స్పీకర్ వద్ద ఈ వ్యవహారంపై అసంతృప్తి

మిగతా 2లో..

నేడు వరంగల్‌లో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

వరంగల్ రెండోరాజధానిగా అభివృద్ధి

పలు పరిశ్రమల ఏర్పాటు, ఆసుపత్రి నిర్మాణాలపై పరిశీలన

అధికారులతో సమీక్ష ఉంటుందన్న మంత్రి కొండా సురేఖ

వరంగల్,జూన్27: వరంగల్ ను రెండో రాజధాని చేసే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కార్యాచరణ ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉందన్నారు. మధ్యాహ్నం 1గంటకు టెక్స్ టైల్ పార్క్ కు చేరుకుని పరిశ్రమల స్థాపన, ఉపాధి కల్పన పై సీఎం పరిశీలిస్తారని తెలిపారు. వరంగల్‌లో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శిస్తారని చెప్పారు. హనుమకొండ కలెక్టరేట్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సీఎం రివ్యూ చేస్తారని వెల్లడించారు. వరంగల్ మాస్టర్ ప్లాన్ అంశం చర్చకు వస్తాయని, గతంలో ఉన్న మాస్టర్ ప్లాన్

మిగతా 12లో..

పిసిసి చీఫ్ కోసం కాంగ్రెస్ కసరత్తు

ఎవిరిని నియమించినా కలిసి పనిచేస్తానని వెల్లడి

రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చానన్న తృప్తి

తన పదవీకాలం ముగిసిందన్న సిఎం రేవంత్ రెడ్డి

సోనియాతో మధుయాష్కీ, మహేశ్‌కుమార్ గౌడ్‌ల భేటీ

పిసిసికోసం పోటీ పడుతున్న పలువురు సినియర్ నేతలు

న్యూఢిల్లీ,జూన్27: టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికలకు మించి

మిగతా 12లో..

ఇందిరమ్మ రాజ్యస్థాపనే ధ్యేయం

అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం ..

ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలకు కట్టుబడే ఉంది.. ఆగస్టుకు ముందే రుణమాఫీ ..

మిషన్ భగీరథ పేరుతో బిఆర్ఎస్ వేలకోట్లు దండుకుంది. ..

రూ.70 లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన గత పాలకులు..

సీతారామ జలాలతో ఈ ప్రాంతం సస్యశ్యామలం..

కొత్తగూడెంను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం ...

రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చేసి భట్టి ..

హాజరైన మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి, పొంగులేటి

కొత్తగూడెం, జూన్ 27, ప్రజాజ్యోతి: ప్రజా ఆకాంక్షలు, కోర్కెల మేరకు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రంలో రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు భట్టి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోస్టాఫీస్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అమృత్ పథకంలో భాగంగా రూ.124.48 కోట్ల

మిగతా 12లో..

రాజీకివచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సిఎం రేవంత్‌తో జీవన్ రెడ్డి చర్చలు

కాంగ్రెస్ సీనియర్లకు ప్రధాన్యం తగ్గదని హామీ

న్యూఢిల్లీ,జూన్27: కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి వివాదం సద్దుమణిగింది. సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి గురువారం ఉదయం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెళ్లారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి నివాసంలో బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ జరిగింది. ఈ భేటీకి మంత్రి శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు.

మిగతా 2లో..

సింగరేణిని ప్రైవేటీకరించేందుకే బొగ్గుగనుల వేలం

మోడీతో కుమ్మక్కయిన సిఎం రేవంత్ రెడ్డి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,జూన్27: సింగరేణిని ప్రైవేటీకరించేందుకే తెలంగాణ బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం వేలం వేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో సింగరేణి ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతోపాటు బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంతో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై.. బీజేపీకి

మిగతా 12లో..

సంపాదకీయం

నాడు ప్రకటిత ఎమర్జెన్సీ..నేడు అప్రకటిత ఎమర్జెన్సీ !

భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ నిస్సందేహంగా ఒక చీకటి అధ్యాయం. అయితే ఆనాటి రాజకీయ పరిస్థితులు నాడు ఇందిరాగాంధీని అలా ప్రేరేపించి వుంటాయి. అయినా దేశమంతా వ్యతిరేకించారు కనుక తప్పే. దాదాపు 40 ఏళ్ల క్రితం నాటి విషయాన్ని ఎంచుకుని ఇప్పుడు రాజకీయం చేయాలని చూడడమే సరికాదు. అలా అయితే అనేక విషయాలను ముందేసుకుని తిడుతూ కూర్చోవాలి. బ్రిటిషర్లు రావడమే తప్పు. అంతకుముందు మొగలులు పాలించడం కూడా తప్పే. మనదేశ సంస్కృతి సంప్రదాయాలను దెబ్బతీయడం మరీ తప్పు. ఇవన్నీ కూడా మననం చేసుకుని మంచి చేయడం కోసం ముందుకు సాగాలి. గొంగట్లో కూర్చుని తింటూ..వెంట్రుకలు వస్తున్నాయని చెప్పడం సరికాదు. విపక్షంగా కాంగ్రెస్ బలంగా లోక్‌సభలో అడుగు పెట్టడంతో మోడీకి చెమటలు పడుతున్నాయా అన్న సందేహం కలుగుతుంది. గిల్లి కజ్జాలుపెట్టుకోవాలన్న మనస్తత్వంతోనే దీని గురించి పదేపదే ప్రస్తావిస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే కుట్రలు చేస్తున్నారని భావించాలి. మోడీ, స్పీకర్ ఓం బిర్లా, చివరకు రాష్ట్రపతి ప్రసంగంలోనూ ఇప్పుడు ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించడం అసవరమా అన్న అనుమానం వస్తోంది. జూన్ 25న ఇందిరా గాంధీ హయాంలో ఎమర్జెన్సీ ప్రకటన వెలువడిన రోజు... మొన్నటి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం రోజయిన జూన్ 24వ తేదీన..ప్రధాని మోడీ ఎమర్జెన్సీ గురించి ప్రస్తావించారు. లోక్‌సభలో స్పీకర్ ఓంబిర్లా 26వ తేదీన ప్రస్తావన చేశారు. ఇప్పుడీ అంశం అవసరమా అన్నదే ముఖ్యం. నిజానికి ఎమర్జెన్సీ లేకుండానే రైతులు ఢిల్లీ వీధుల్లో తిరగకుండా చేశారు. వారు ఆందోళన విరమించేలా చయడంలో మోడీ ప్రభుత్వం విఫలం అయ్యింది. కనీసం వారితో చర్చించడానికి కూడా మోడీ ముందుకు రాలేదు. అనధికారికంగా వందమందిక పైగానే మరణించారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా....కరోనాతో వేలాదిమంది మరణిస్తే లెక్కలు దాచేయడం ఎక్కడి ప్రజాస్వామ్యం. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా విషయాలు ఉన్నాయి. దాదాపు అర్ధ శతాబ్దం క్రితం, 1975 జూన్ 25న భారత రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీ అహ్మద్ అధికారికంగా ఎమర్జెన్సీని ప్రకటించారు. అందుకు కారణం అలహాబాద్ హైకోర్టు తీర్పు. దీని ప్రకారం 1971లో ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదు. అధికార భీతితో ప్రభుత్వం హడావుడిగా రాజ్యాంగంలోని 352వ అధికరణను వర్తింపజేసి అత్యవసర పరిస్థితిని విధించింది. ఇది 1977 మార్చి 21 వరకు కొనసాగింది. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చీకటి కాలం.త్యవసర పరిస్థితి ప్రకటించిన వెంటనే పత్రికా స్వేచ్ఛను హరించేలా ప్రభుత్వం ఒక చట్టం చేసింది. ప్రభుత్వ నియంత్రణలో ఉన్న వార్తాపత్రికలు, ఆకాశవాణి, దూరదర్శన్ మాత్రం ప్రభుత్వ వైభవాన్ని ప్రసారం చేస్తూనే ఉన్నాయి. వార్తాపత్రికలు, మ్యాగజైన్ల నుండి తమకు అభ్యంతరకరమైన విషయాలను తొలగించేం దుకు బ్యూరో ఆఫ్ ప్రెస్ సెన్సార్‌షిప్ పని చేసింది. అయినప్పటికీ, కొన్ని వార్తాపత్రికలు, అనేక మంది జర్నలిస్టులు ప్రధానంగా నిజాన్ని పేర్కొనేందుకు ప్రయత్నించారు. ఫలితంగా ఎందరో ఎడిటర్లు, జర్నలిస్టులు అరెస్ట్ కావాల్సి వచ్చింది. పార్లమెంటరీ వ్యవస్థను నిర్లక్ష్యం చేశారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలపై దాడులు, దేశవ్యాప్తంగా మూకుమ్మడి అరెస్టులు జరిగాయి. సమావేశాలు, ప్రదర్శనలు, ఊరేగింపులు, సమావేశాలు నిషేధించబడ్డాయి. జ్యోతిబసు, జయప్రకాష్ నారాయణ్, మొరార్జీ దేశాయి, అద్వానీ, జార్జి ఫెర్నాండెజ్ సహా దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులు జైళ్ల పాలయ్యారు. మీసా తదితర చట్టాల కింద వేలాది మంది రాజకీయ కార్యకర్తలు, నాయకులను అరెస్టు చేశారు. అంతేగాక, సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులు కూడా ప్రమాదంలో పడ్డాయి. భావ ప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు, పౌరహక్కులు హరించబడ్డాయి. సాంస్కృతిక ప్రపంచంలో ఆంక్షలు, అరెస్టులు కూడా జరిగాయి. నాటక ప్రదర్శనల నిషేధం, సినిమా ప్రదర్శనల నిలిపివేత జరిగాయి. కానీ ఎమర్జెన్సీ లేకుండానే ఇప్పుడు ఆనాడు ఇందిర అమలు చేసిన అన్ని విధానాలు అమలవుతున్నాయి. ఇడి, ఐటి,ఐబిలను ఉపయోగించి విపక్ష నేతలను, సిఎంలను అరెస్ట్ చేసి జైళ్లలో వేసేస్తున్నారు. ధర్నాలు లేవు. పార్లమెంటులో మాట్లాడే హక్కులు లేకుండా చేశారు. మూకుమ్మడిగా సభ్యులను సభనుంచి పంపించేశారు. నరేంద్ర మోడీ హయాంలో అన్నిటినీ పీఎంఓ కార్యాలయం కేంద్రంగా మారింది. మోడీ ఎప్పుడూ ప్రజాస్వామ్య బాటలో నడవలేదు. విలేకరుల సమావేశంలో జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఎన్నడూ సమాధానం ఇవ్వరు. మీడియా సమావేశాలకు దూరంగా ఉంటారు. పార్లమెంటులో విపక్షాల చర్చను ఆయన వినరు. ఎవరి మాట వినకుండా, పార్లమెంట్‌లో చర్చ లేకుండానే డీమానిటైజేషన్ చేశారు. కోవిడ్ కాలంలో అహేతుక, అశాస్త్రీయ చర్యలను చేపట్టారు. పి.ఎం కేర్స్ ఫండ్‌ను ప్రైవేట్ ఫండ్‌గా మార్చారు. ఎటువంటి చర్చ లేకుండా ఎలక్టోరల్ బాండ్లని ప్రవేశపెట్టారు. క్రమంగా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు తగ్గుతున్నాయి. వారికి విలువ లేకుండా చేస్తున్నారు. పార్లమెంటులో చర్చకు అవకాశం రావడం లేదు. పార్లమెంటరీ వ్యవస్థలో చట్టాలు చేసే హక్కును తీసివేసి ఆర్డినెన్స్ రాజ్‌ని స్థాపించారు. వ్యవసాయ చట్టం, విద్యుత్ చట్టం ఆర్డినెన్స్‌లు చేసి అమలుకు దిగింది. పార్లమెంటులో మెజారిటీ వుండడంతో బిల్లులను దాదాపు బలవంతంగా ఆమోదించడం ఆనవాయితీగా మారింది. భారత రాజ్యాంగం ముఖ్య లక్షణాలలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య నిర్మాణం ప్రధానమైనవి. కానీ మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సారాంశం పైనే క్రమపద్ధతిలో దాడికి దిగింది. ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేయడానికి, ప్రభుత్వాలను స్వాధీనం చేసుకోవడానికి, ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఆర్థిక ప్రయోజనం పొందడానికి ఇ.డి, సిబిఐ వంటి కేంద్ర సంస్థలను వినియోగించుతున్నది. కార్పొరేట్లకు అనుకూలంగా ప్రభుత్వం నల్ల వ్యవసాయ చట్టాలను ఆమోదించబోయి భంగపడింది. దేశానికి అన్నం పెట్టే రైతాంగం పైనే యుద్ధానికి దిగి వారిని క్రూర హింసలకు గురి చేసింది. స్వతంత్ర జర్నలిస్టులు, పోర్టళ్లు, సోషల్ మీడియాను నియంత్రించేందుకు ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేసింది. ఇవన్నీ ఎమర్జెన్సీలో ఇందిర చేయగా, ఇప్పుడు ఎమర్జెన్సీ అన్న పదం మాత్రం లేకుండా మోడీ అన్నీ చేస్తున్నారు. పార్టీలో చర్చలు లేవు. ప్రభుత్వంలో చర్చలు లేవు. విపక్షాలను పిలిచి చర్చించే సంప్రదాయం లేకుండా చేశారు. ప్రజల్లో చర్చ ఉన్నా విలువ లేదు. ఇలాంటి తీరును అవలంబిస్తున్న ప్రధాని మోడీ తన విధానాలు మర్చుకుంటే మంచిది. అది తగదన్నట్లు దానికి పరాకాష్టగా ఇప్పుడు ఎమర్జెన్సీ చీకటి రోజులు అంటూ మాట్లాడుతున్నారు. ఇలాంటి గిల్లి కజ్జాల కన్నా దేశం బాగుపడే విధంగా నిర్ణయాలు తీసుకుంటే మంచిది. ప్రజలు కూడా హర్షిస్తారు.

ఇందిరమ్మ రాజ్యస్థాపనే

ధ్యేయం

మొదటిపేజీ తరువాయి..

మంచినీటి పథకం రూ.4 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల పనుల భూమి పూజ పూర్తయ్యిందని, త్వరలో పనులు ప్రారంభించి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో ప్రజలు పెద్ద ఎత్తున దగా పడ్డారని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎంఎల్ఎలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, డా. తెల్లం వెంకట్రావులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఎన్నికల సమయంలో ఏవైతే హామీలను ఇచ్చామో వాటిని తూచా తప్పకుండా పాటిస్తామని, ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలు అమలవుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయదని, రైతు భరోసా ఇవ్వదని కొందరు పనిగట్టుకుని ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని, అరునూరైనా ఆగస్టు కంటే ముందే రుణమాఫీని అమలు చేసి తీరుతామన్నారు. విధి విధానాలు ఖరారైన మరుక్షణమే రైతుభరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని, ఇది కేవలం ప్రజల కోసమే పనిచేస్తుందని తెలిపారు. రూ.125 కోట్లతో అమృత్ పథకం కొత్తగూడెంలో అవసరం ఉందంటే గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన భగీరథ పేరుతో ఏం చేసిందన్నారు. కేసిఆర్ రూ.42000 కోట్లను ఖర్చుపెట్టిన చూపించి వేల కోట్లు దండుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో నీటి యద్దడి ఉందని, భువనగిరి, ఆలేరు, భద్రాద్రి కొత్తగూడెం లాంటి ప్రాంతాల్లో నీరు లేక ప్రజలు అల్లాడి పోతున్నారని, మొన్నటికి మొన్న ట్యాంకర్ల ద్వారా ప్రజలు నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అనేక పథకాలు పేరుతో కేసిఆర్ రూ.70 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రప్రజల నెత్తిన అప్పులు కుంపటి పెట్టారన్నారు. సీతారామ ప్రాజెక్టు పేరుతో అశ్వాపురం మండలంలో నిర్మిస్తున్న పథకం రూపురేఖలు మార్చి ప్రాజెక్టు నిర్మాణ వ్యయాన్ని అమాంతం పెంచేశారని, రూ.9 వేల కోట్లను ఖర్చు చేసిన గత పాలకులు ఒక్క ఎకరాకు కూడా నీరివ్వలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి కమ్మం జిల్లాతో పాటు నల్గొండ ఇతర జిల్లాల్లో భూములను గోదావరి జలాలు తడుపుతాయని, అయితే సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట తదితర నియోజక వర్గాలకు పెద్దగా లాభం చేకూరడం లేదని స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మా దృష్టికి తీసుకొచ్చారని, అసరరమైతే అదనపు కాల్వలు నిర్మించి కొత్తగూడెం న ఇయోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు నీరందేలా కృషి చేస్తామని చెప్పారు. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అశ్వాపురం వద్ద పంప్ హౌస్ ఫేస్ 1కు ట్రైల్ రన్ నిర్వహించారని, ఈ సందర్భంగా ఆయన గోదావరి తల్లికి దండాలు పెట్టారని చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్తగూడెం- పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు తమ దృష్టిలో ఉందని, దానిని పరిష్కరిస్తామని, బైపాస్ రోడ్లు కోసం అటవీ అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపడతామని, కొత్తగూడెం థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు స్టేజ్ 1,2,3,4 లు మూతబడి ఉన్నాయని, నీళ్లు, బొగ్గుతో పాటు తదితర వనరులు అందుబాటులో ఉన్న మూలంగా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ద్వారా ప్రాంభించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కొత్తగూడెం కేంద్రంగా ఐటి హబ్ ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరపబోతున్నామని అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గ ప్రాథమిక అవసరాలను తీరుస్తూ మానవవనరులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తామని చెప్పారు. మంత్రి తుమ్మల ///- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు మంత్రిగా కొనసాగే అవకాశాన్ని ప్రజల తనకు కల్పించారని, తాను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసి ప్రారంభించానని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పంపుహౌస్ ఫెస్ 1ని ప్రారంభించామని,ప్రాజెక్టు నిర్మాణం కోసం భ భూములిచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలలో సశ్యశ్యామలంగా మారేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. విజయవాడ నుండి హైదరాబాద్ వరకు 6 లైన్ల జాతీయ రహదారి అనుమతులు వచ్చాయని, విజయవాడ నుండి జగ్దల్ పూర్ వరకు జాతీయ రహదారి పనులు ప్రారంభిస్తామని, కొత్తగూడెం నుండి వలిగొండ నేషలన్ హై వే పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. కొంత ఆలస్యమైనప్పటికీ రైతు భరోసా డబ్బులు అర్హుల ఖాతాల్లో జమవుతాయని, ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వ్యవసాయం పరంగా కొత్తగూడెం జిల్లాను పరుగులు పెట్టిద్దామని, పామాయిల్ కు కేరాఫ్ అడ్రస్ కొత్తగూడెం గా మారుద్దామని, ఇందు కోసం జిల్లాలోని అధికారులంతా సమన్వయంతో మందుకు పోతూ అంతా కలిసికట్టుగా పనిచేద్దామని చెప్పారు. మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి /// - ఉమ్మడి ఖమ్మం జిల్లా పోరాటాల జిల్లా అని జిల్లా ఇంచార్జ్, రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. భూమి పూజ చేసిన మంచినీటి పథకాన్ని ఆదారు నెలల్లో పూర్తి చేసి ప్రజల చెంతకు చేరుస్తామని చెప్పారు. విజయవాడ నుండి హైదరాబాద్ వరకు జాతీయ రహదారి పనులకు కేంద్ర ఉపరితల రవాణా మంత్రి నితిన్ ఘట్కారితో చర్చించి అనుమతులు తీసుకున్నామని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. హైదరాబాద్ నుండి భద్రాచలం వరకు రూ.20200 కోట్లతో మరో జాతీయ రహదారి ఏర్పాటు చేస్తామని, దాని పలుకు కూడా త్వరలో ప్రారంభంకానున్నాయని తెలిపారు. ఇందిరమ్మ, ఇల్లు, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతు భరసా అర్హుల దరి చేరుతాయని, ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు కొందరు తప్పుడు ప్రచారాలు మొదలు పెట్టారని, దానిని ప్రజలు నమ్మొద్దన్నారు.

దేశాభివృద్ధి ప్రతిఒక్కరి లక్ష్యంకావాలి

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికయ్యా రన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రతి సభ్యుడు నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రథమ కర్తవ్యంగా ఎంపీలు పనిచేయాలన్నారు. ప్రజల సుస్థిరతకు పట్టం కట్టారని.. విశ్వమంతా దేశంలో జరిగిన ఎన్నికలను పరిశీలించిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధిలో తమ ప్రభుత్వం పరుగులు పెడుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మౌలిక వసతలు కల్పలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని.. రైతలు?, మహిళలు, యువత సాధికరత దిశగా ప్రభుత్వం పయనిస్తోందన్నారు. సిఎఎ ప్రకారం శరణార్థులకు ప్రభుత్వం పౌరసత్వం మంజూరు చేయడం ప్రారంభించిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే ప్రతి ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. దేశ ఖ్యాతిని దిగజార్చేలా ఎవరూ వ్యవహరించకూడదని అన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నామన్నారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులందరికీ ఆయుష్మాన్ భారత్ కింద ఉచిత ఆరోగ్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. గతంలో తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలతో దేశంలో ఎన్నో మార్పులు తీసుకురాగలిగామని చెప్పారు. జీఎస్టీ ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్యం, వ్యాపార కార్యకలాపాలు సులభతరమయ్యాయన్నారు. దేశ ప్రజలు సుస్థిరతకు పట్టం కట్టారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. ప్రజలు ప్రభుత్వ సుస్థిరత, నిజాయతీని నమ్మారని అన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. పంటలకు మద్దతు ధరకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. వ్యవస్థలో ఎన్నో మార్పులు తీసుకువచ్చామని.. ప్రజాక్షేమం కోసం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని.. రైతుల సంక్షేమం కోసం అతి పెద్ద నెట్‌వర్క్ ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో అడవుల విస్తరణ ఉంటుందన్నారు. ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్‌తో దేశ ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తున్నామని, చిన్నరైతులకు పీఎం సమ్మాన్ నిధి ఏర్పాటు చేసినట్లు రాష్ట్రపతి తన ప్రసంగంలో పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని, పెట్టుబడులు, ఉపాధికల్పనకు అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను ప్రజలు విశ్వసించారని.. ఆర్గానిక్ ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరిగిందని రాష్ట్రపతి తెలిపారు. ప్రపంచవ్యాప్త డిమాండ్ మేరకు భారత్ ఉత్పత్తులు అందిస్తోందన్నారు. ఆరోగ్య రంగంలో భారత్ అగ్రగామిగా ఉందని తెలిపారు. తమ దేశం వేగంగా పురోగతి సాధిస్తోందన్నారు. దేశంలో పేపర్ లీకేజీ ఘటనలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. నీట్, నెట్ పేపర్ లీకేజీపై ఆమె తన ప్రసంగంలో మాట్లాడుతూ.. దర్యాప్తు కొనసాగుతుందన్నారు. పేపర్ లీకేజీపై నిష్పక్షపాతంగా విచారణ జరుగుతోదంన్నారు. నిందితులపై చర్యలు తప్పవన్నారు. పేపర్ లీకేజీపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించడం ప్రభుత్వ జవాబుదారీతనాన్ని తెలియజేస్తుందన్నారు. అలాగే దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత దేశంలో సంపూర్ణ మెజారిటీతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై ప్రజలు మూడోసారి విశ్వాసం చూపించారని తెలిపారు. ప్రతి భారతీయుడి ఆకాంక్షలను ఈ ప్రభుత్వం నెరవేర్చగలదని రాష్ట్రపతి తెలిపారు. 18వ లోక్‌సభ అమృత కాలం ప్రారంభ సంవత్సరాల్లో ఏర్పడిందన్నారు. త్వరలోనే ఈ ప్రభుత్వం తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుందని తెలిపారు. ఈ బడ్జెట్ ప్రభుత్వ ఆర్థిక విధానాలను తెలియజేయడంతో పాటు అనేక కీలక నిర్ణయాలు బడ్జెట్‌లో ఉండే అవకాశాలున్నాయనే సంకేతాలను రాష్ట్రపతి తన ప్రసంగం ద్వారా ఇచ్చారు. దాదాపు 64 కోట్ల మంది ఓటర్లు తమ కర్తవ్యాన్ని ఉత్సాహంగా నిర్వర్తించారన్నారు. ఈసారి మహిళలు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. కశ్మీర్ లోయలో రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదైందని తెలిపారు.

రాష్ట్రపతి ప్రసంగిస్తున్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికార సభ్యులు బల్లలు చరిచారు.

నీట్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

ఈ కేసులో లీకైన పేపర్‌ను పొందిన విద్యార్థులను మనీశ్ తన కారులోనే తరలించినట్లు గుర్తించారు. వీరిలో రెండు డజన్ల మందికి అతడే ఒక రూమ్ కూడా బుక్ చేసినట్లు తెలుస్తోంది. ఇక రెండో నిందితుడైన అశుతోష్ పేపర్ లీక్‌లో భాగస్వాములైన విద్యార్థులకు తన ఇంట్లోనే ఆశ్రయం కల్పించాడు. ఇప్పటికే పేపర్ లీక్‌కు సంబంధించి సీబీఐ క్రిమినల్ కేసు నమోదు చేసింది. దీంతోపాటు బిహార్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వాలు నమోదుచేసిన అభియోగాలను కూడా తమకు బదలాయించాలని నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే గుజరాత్‌లోని గోద్రా తాలుకా పోలీస్‌స్టేషన్‌లో మాల్‌ప్రాక్టీస్‌పై ఓ ఎఫ్ఐఆర్ నమోదైంది. సీబీఐ మొత్తం ఈ వ్యవహారంలో ఆరు కేసులను దర్యాప్తు చేస్తోంది. నీట్-యూజీ 2024 పరీక్షను దేశవ్యాప్తంగా మే 5వ తేదీన నిర్వహించింది. దీనికి 24 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పేపర్ బిహార్, గుజరాత్ రాష్ట్రాల్లో లీకైనట్లు ఇటీవల కాలంలో ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ మధ్యలోనే జూన్ 4న ఎన్‌టీఏ ఫలితాలు ప్రకటించడం వివాదాస్పదంగా మారింది. దీంతో కేంద్రం కూడా ఈ వ్యవహారంపై దృష్టి సారించింది.

శాం పిట్రోడాకు కాంగ్రెస్ కీలక బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి..

అప్పగించడం చర్చనీయాంశం అయింది. దీనిపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఇలా జరుగుతుందని ప్రధాని మోడీ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. 'రూపు రేఖలను ఉద్దేశిస్తూ భారతీయులను అవమానపర్చిన రాహుల్ గాంధీ సలహాదారును (పిట్రోడా) మళ్లీ కీలక బాధ్యతల్లోకి తీసుకున్నారు. ఇది మమ్మల్ని ఆశ్చర్యపర్చలేదు. ఎందుకంటే ప్రధాని మోడీ దీన్ని ముందుగానే ఊహించారు. 'అని రిజిజు రాసుకొచ్చారు. దీంతోపాటు ఓ ఇంటర్వ్యూలో మోడీ మాట్లాడుతున్న వీడియోను జత చేశారు. అటు బీజేపీ కూడా ఈ వీడియోను పోస్ట్ చేసింది. 'కొన్నిసార్లు ఆ పార్టీ (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) పక్కా ఎ÷-లాన్‌తో ఉంటుంది. వారి నేతలు సొంతంగా అలాంటి వ్యాఖ్యలు చేస్తారని నేను అనుకోను. ముందు వారితో అలా మాట్లాడిస్తారు. ఆ తర్వాత పార్టీ వారిని దూరం పెడుతుంది. కొన్నాళ్లకు మళ్లీ వారిని ప్రధాన కార్యకలాపాల్లోకి తీసుకొస్తారు. అమెరికా లోని వారి గురువు (పిట్రోడా) విషయం లోనూ ఇలాగే జరగనుంది. ఇప్పుడు ఆయన రాజీనామా చేశారు. కొన్ని రోజుల తరువాత మళ్లీ బాధ్యతలు అప్పగిస్తారు చూడండి..! కొత్త అంశాలను తెరపైకి తెచ్చి ప్రజలను గందరగోళానికి గురిచేసేందుకు , ప్రత్యర్థులను తప్పుదోవ పట్టించేందుకు ఆ పార్టీ చేస్తున్న కుట్రలివి' అని మోడీ ఆ వీడియోలో అన్నారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల సమయంలో పిట్రోడా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తొలుత వారసత్వ పన్ను విధానం గురించి మాట్లాడిన ఆయన, ఆ తర్వాత భారతీయుల రూపురేఖలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ' మనది వైవిధ్యమైన దేశం. తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా, పశ్చిమవాసులు అరబ్బుల మాదిరిగా కనిపిస్తారు. ఇక ఉత్తరాది వాళ్లు శ్వేత జాతీయులుగా, దక్షిణాదివాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు' అంటూ ఆయన చేసిన పోలికపై బీజేపీ తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ క్రమం లోనే పిట్రోడా తన పదవికి రాజీనామా చేయగా, ఇప్పుడు మళ్లీ ఆయననే ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్మన్‌గా నియమించడం గమనార్హం.

స్పీకర్‌తో విపక్షనేత రాహుల్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు.. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ జరగలేదని కాంగ్రెస్ పేర్కొంది. విపక్ష నేతగా గుర్తింపు పొందిన అనంతరం రాహుల్ గాంధీ 'ఇండియా' కూటమి నేతలతో కలిసి తొలిసారి స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంటు పనితీరు గురించి చాలా అంశాలు చర్చకు వచ్చాయి. స్పీకర్ 'ఎమర్జెన్సీ ప్రస్తావన తీసుకురావడాన్ని రాహుల్ లేవనెత్తారు. ఇది రాజకీయపరమైన అంశమని, దీనిని నివారించి ఉండొచ్చని చెప్పారని కేసీ వేణుగోపాల్ తెలిపారు. మరోవైపు.. ఆయన కూడా స్పీకర్‌కు ఈ వ్యవహారంపై ఓ లేఖ రాశారు. పార్లమెంట్ విశ్వసనీయతపై ప్రభావం చూపుతోన్న ఓ తీవ్రమైన అంశం నేపథ్యంలో ఈ లేఖ రాస్తున్నాను. 50 ఏళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీని మీరు ప్రస్తావించడం దిగ్భ్రాంతికరం. సభాపతి నుంచి ఇలాంటి రాజకీయ ప్రస్తావన రావడం పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ చూడనిది. పార్లమెంటరీ సంప్రదాయాలను అపహాస్యం చేయడంపై కాంగ్రెస్ తరఫున ఆందోళన వ్యక్తం చేస్తున్నాను అని కేసీ వేణుగోపాల్ తన లేఖలో పేర్కొన్నారు. 1975జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమ్జ్గ÷న్సీ విధించారు. పలువురు ప్రతిపక్ష నేతలను ప్రభుత్వం జైళ్లలో పెట్టింది. మీడ

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
శుక్రవారం, 28 జూన్ 2024
బిజినెస్

కొత్తగా పోర్టల్ 2.0కు రూపకల్పన
18 నెలల్లో పూర్తికానున్న ప్రాజెక్ట్
ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌కు బాధ్యతలు
వ్యవస్థ అమల్లోకి వస్తే రిఫండ్ ప్రక్రియ కూడా వేగవంతం

ప్రస్తుతం రిటర్నులు వేసిన తర్వాత ప్రాసెసింగ్ సమయం 63 రోజులు పడుతోందని పియూష్ గోయెల్ తెలిపారు. తాజా వ్యవస్థ అమలోకి వచ్చిన తర్వాత ఈ సమయం కేవలం 24 గంటలకు తగ్గిపోతుందన్నారు.

ఒక్క రోజులోనే ఐటీ రిటర్నుల ప్రాసెసింగ్..



ఐటీ రిటర్నులను 24 గంటల్లో ప్రాసెసింగ్ చేయడానికి కేంద్రం కసరత్తు ప్రారంభించింది. ఆదాయపు పన్ను రిటర్నులను ప్రాసెస్ చేయటంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడానికి అడుగులు వేస్తోంది. ఇందుకు సంబంధించి రూ.4,242 కోట్ల ఆదాయపు పన్ను (ఐటీ) ఫైలింగ్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టు డెవలపర్‌గా ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌ను ఎంపిక చేసింది. ప్రాజెక్టు 18 నెలల్లో పూర్తవుతుంది. మూడు నెలలు ప్రాజెక్టు పరీక్షా సమయం. అటు తర్వాత పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుందని కేంద్ర మంత్రి పియూష్ గోయెల్ చెప్పారు. ప్రస్తుతం రిటర్నులు ఫైల్ చేసిన తర్వాత ప్రాసెసింగ్ సమయం 63 రోజులు పడుతోందని పియూష్ గోయెల్ తెలిపారు. తాజా వ్యవస్థ అమలోకి వచ్చిన తర్వాత ఈ సమయం కేవలం 24 గంటలకు తగ్గిపోతుందన్నారు. దీనితో రిఫండ్ ప్రక్రియ కూడా వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. క్యాబినెట్ ఆమోదముద్ర వేసిన ఆదాయపు పన్ను శాఖ ఇంటిగ్రేటెడ్ ఈ ఫైలింగ్ అండ్ సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ 2.0 ప్రాజెక్టు రూపకల్పనకు బిడ్డింగ్ ప్రాసెస్‌లో ఇన్ఫోసిస్‌ను ఎంపిక చేశారు. ప్రస్తుతం ఉన్న వ్యవస్థ విజయవంతమైనదే అయినప్పటికీ, తాజా వ్యవస్థ మరింత ట్యాక్స్ ఫ్రెండ్లీ వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఆయా అంశాలకు సంబంధించి పారదర్శకతనూ పెంపొందిస్తుంది. అన్ని స్థాయిల్లోనూ ఆటోమేషన్ సౌలభ్యం ఏర్పడుతుంది. ఆదాయపు పన్ను శాఖ ప్రమేయం ఏమాత్రం లేకుండా పన్ను చెల్లింపుదారుల అకౌంట్‌లోకి డైరెక్ట్‌గా రిఫండ్స్ జారీ అవుతాయి. ప్రస్తుత సీపీసీ?ఐటీఆర్ 1.0 ప్రాజెక్టు అమలుకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి క్యాబినెట్ మరో రూ.1,482 కోట్లను మంజూరు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకూ రూ.1.83 లక్షల కోట్ల రిఫండ్స్ జరిగాయి.

బడ్జెట్‌ను జైట్లీ ప్రవేశపెడతారా? లేదా?



ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80సీ కింద వివిధ ఇన్వెస్ట్‌మెంట్లపై పన్ను మినహాయింపు పొందొచ్చు. అందువల్ల పన్ను మినహాయింపు ఉన్న ఇన్వెస్ట్‌మెంట్ సాధనాల్లో పెట్టుబడి పెట్టండి. ఈఎల్ఎస్ఎస్, పీపీఎఫ్ వంటి వాటిలో ఇన్వెస్ట్ చేయవచ్చు.



ట్యాక్స్ మినహాయింపు కోసం దీర్ఘకాల ఇన్వెస్ట్‌మెంట్ సాధనాల జోలికి వెళ్లాల్సిన అవసరం లేదు స్వల్పకాల పెట్టుబడి సాధనాల్లో కూడా పన్ను ప్రయోజనాలు పొందొచ్చు పన్ను ఆదా చేసుకోవడానికి చాలా మార్గాలే అందుబాటులో ఉన్నాయి. అయితే దీర్ఘకాల పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేయకుండానే పన్ను ఆదా చేసుకోవడానికి కొన్ని మార్గాలున్నాయి. ఏ ఏ విధానాల్లో పన్ను ప్రయోజనం పొందొచ్చో ఒకసారి చూద్దాం..

ఇన్వెస్ట్ చేయకుండానే పన్ను

ఆదా ఇలా..

పన్ను ఆదా కోసం అందుబాటులో పలు మార్గాలు

ఇంటి అద్దె అలవెన్స్

హెచ్ఆర్ఏ ట్యాక్స్ మినహాయింపు పొందాలంటే ఇంటి అద్దె రశీదులను సమర్పించాల్సి ఉంటుంది. లేదా అద్దె ఒప్పంద పత్రానైనా ఇవ్వాలి. మీరు వార్షికంగా రూ.1,00,000కు పైగా అద్దె చెల్లిస్తుంటే (నెలకు రూ.8,333).. అప్పుడు పన్ను మినహాయింపు కోసం పాన్ తప్పనిసరి. ఒకవేళ అద్దె ఒప్పంద పత్రం మీవద్ద లేకపోతే ఇంటి యజమాని నుంచి సంతకం కలిగిన డిక్లరేషన్ పత్రాన్ని తీసుకోండి.

విద్యా రుణం



ఉన్నత చదువుల కోసం ఎడ్యుకేషన్ లోన్ తీసుకొని ఉంటే.. ఆ రుణం ఇంకా కొనసాగుతుంటే.. దీన్ని ద్వారా కూడా పన్ను మినహాయింపు పొందొచ్చు. ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80ఈ కింద విద్యా రుణంపై చెల్లించిన వడ్డీపై మినహాయింపు పొందొచ్చు. గరిష్టంగా ఎనిమిదేళ్లపాటు ఈ సౌకర్యం ఉంటుంది. అయితే రుణ మొత్తంపై ఎలాంటి పన్ను మినహాయింపు ఉండవు. అయితే ఇక్కడే ఇంకో విషయం గుర్తుపెట్టుకోవాలి. పన్ను మినహాయింపు కోసం రుణం తీసుకున్న బ్యాంక్ లేదా ఇతర ఆర్థిక సంస్థ నుంచి వడ్డీ చెల్లింనట్టు పత్రాన్ని తీసుకోవాలి. దీన్ని కంపెనీకి సమర్పించాలి.

ఆరోగ్య బీమా

హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. దీనికి చెల్లించిన ప్రీమియం మొత్తానికి పన్ను మినహాయింపులు ఉంటాయి. సెక్షన్ 80డీ కింద ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. తన కోసం, భార్య, పిల్లలు, తల్లిదండ్రుల కోసం తీసుకున్న హెల్త్ ఇన్సూరెన్స్‌లకు చెల్లించే ప్రీమియానికి ఇది వర్తిస్తుంది. కంపెనీ గ్రూప్ పాలసీని అందిస్తే.. మీకు అదనంగా ఆరోగ్య బీమా అవసరం ఉండకపోవచ్చు. ఇలాంటి సందర్భాల్లో మీరు మీ తల్లిదండ్రుల కోసం పాలసీ తీసుకోవడం ఉత్తమం. హెల్త్ పాలసీకి ప్రీమియం చెల్లిస్తే, బీమా కంపెనీ బిల్లు సమర్పించాలి.

మరోవైపు ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80సీ కింద వివిధ ఇన్వెస్ట్‌మెంట్లపై పన్ను మినహాయింపు పొందొచ్చు. అందువల్ల పన్ను మినహాయింపు ఉన్న ఇన్వెస్ట్‌మెంట్ సాధనాల్లో పెట్టుబడి పెట్టండి. ఈఎల్ఎస్ఎస్, పీపీఎఫ్ వంటి వాటిలో ఇన్వెస్ట్ చేయవచ్చు.

బంగారం పరుగు.. వెండి మలమల

ఢిల్లీలో రూ.90 పెరిగిన 10 గ్రాముల పసిడి ధర
దీంతో రూ.34,590 స్థాయికి చేరిక
రూ.140 పెరిగిన కేజీ వెండి ధర
అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర పైకే

అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 1,328.90 డాలర్ల వద్ద ముగిసింది. వెండి ధర ఔన్స్‌కు 16 డాలర్ల వద్ద క్లోజయ్యింది. ఫ్యూచర్స్‌లో బంగారం ధర ఔన్స్‌కు 1,330.65 గరిష్ట స్థాయిని కూడా తాకింది.

ఒక రోజు పెరగడం.. మరో రోజు తగ్గడం.. బంగారం ధరల విషయంలో ప్రస్తుతం ఇదే ట్రెండ్ నడుస్తోంది. శుక్రవారం తగ్గిన బంగారం ధర శనివారం పెరిగింది. దేశీ మార్కెట్‌లో పది గ్రాముల బంగారం ధర రూ.90 పెరుగుదలతో రూ.34,590కు చేరింది. దేశీ జువెలర్ల నుంచి డిమాండ్ పెరగడం కారణంగా బంగారం ధరలు పైకి కదిలాయని ట్రేడర్లు పేర్కొంటున్నారు. అదేసమయంలో అంతర్జాతీయంగా కూడా ట్రెండ్ బలంగా ఉందని తెలిపారు. బంగారం ధర బాటలోనే వెండి ధరలు కూడా నడిచాయి. కేజీ వెండి ధర రూ.140 పెరుగుదలతో రూ.41,500కు చేరింది. పరిశ్రమ యూనిట్లు, నాణేపు తయారీదారుల నుంచి డిమాండ్ పెరగడం సానుకూల ప్రభావం చూపింది.

అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర ఔన్స్‌కు 1,328.90 డాలర్ల వద్ద ముగిసింది. వెండి ధర ఔన్స్‌కు 16 డాలర్ల వద్ద క్లోజయ్యింది. ఫ్యూచర్స్‌లో బంగారం ధర ఔన్స్‌కు 1,330.65 గరిష్ట స్థాయిని కూడా తాకింది. కాగా దేశీ మార్కెట్‌లో శుక్రవారం బంగారం ధర రూ.330 తగ్గిన విషయం తెలిసిందే.

ఢిల్లీలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.90 పెరుగుదలతో రూ.34,590కు, 22 క్యారెట్ల బంగారం ధర రూ.90 పెరుగుదలతో రూ.34,440కు చేరింది. ఇక ప్రభుత్వ సార్వభౌమ పసిడి పథకంలో 8 గ్రాముల బంగారం ధర రూ.26,600 వద్ద స్థిరంగా

ఐటీ రిటర్న్స్ ఫైలింగ్, ఆడిట్ తుది గడువు

మరోసారి పొడిగింపు

ఐటీఆర్ ఫైలింగ్‌తో పాటు ఆడిట్ రిపోర్టు తుది గడువును కూడా సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 15కు పొడిగిస్తున్నట్లు సీబీడీటీ తెలిపింది. దీంతో ఉద్యోగులకు మరోసారి ఊరట కలిగింది.

వేతన జీవులకు మరోసారి ఊరట. ఇన్‌కమ్ టాక్స్ రిటర్న్స్ ఫైలింగ్ తుది గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి ఐటీఆర్ ఫైలింగ్‌కు అక్టోబర్ 15 వరకు అనుమతి ఇస్తున్నట్లు సీబీడీటీ (సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ సోమవారం (సెప్టెంబర్ 24) ప్రకటించింది. వాస్తవానికి ఈ గడువు సెప్టెంబర్ 30తో ముగుస్తుండగా.. తాజా నిర్ణయం ప్రకారం మరో 15 రోజులు అవకాశం కల్పించారు.

టాప్ వ్యాఖ్య | అన్ని వ్యాఖ్యలు మీ కామెంట్ రాయండి

ఐటీఆర్ ఫైలింగ్‌తో పాటు ఆడిట్ రిపోర్టు తుది గడువును కూడా సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 15కు పొడిగిస్తున్నట్లు సీబీడీటీ తెలిపింది. కొన్ని ప్రత్యేక విభాగాలకు సంబంధించిన టాక్స్ పేయర్లకు మాత్రమే ఈ అవకాశం ఇచ్చినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. ఆయా టాక్స్ పేయర్ల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.
ఇంతకుముందు ఆగస్టు 31 వరకు ఒకసారి, ఆ తర్వాత సెప్టెంబర్ 30 వరకు మరోసారి ఐటీఆర్ ఫైలింగ్ తుది గడువును పెంచిన విషయం తెలిసిందే. ఆయా విభాగాలకు చెందిన ఉద్యోగుల నుంచి అందిన విజ్ఞప్తుల మేరకే తాజా నిర్ణయం తీసుకున్నట్లు సీబీడీటీ తెలిపింది. ఇప్పటివరకూ 71 శాతం మంది ఐటీ ఫైలింగ్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఇన్‌కమ్ టాక్స్ యాక్ట్‌లో చేర్చిన కొత్త నిబంధన 234ఎఫ్ ప్రకారం.. గడువులోగా ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయనివారికి రూ.5000 అపరాధ రుసుం విధిస్తారు. డిసెంబర్ 31 తర్వాత రూ. 10,000 అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి మార్పు లేదని మరోసారి స్పష్టం చేశారు.
ఐటీ శాఖలో సూచించిన ఆదాయం

ఎవరెవరు ఐటీఆర్ ఫైలింగ్ చేయాలంటే..

పరిధిలో ఉన్న ఉద్యోగులందరూ పన్ను కట్టాల్సిందే. ఎల్ఐసీ, స్వచ్ఛంద సేవలకు రుణ వితరణ లాంటి వాటిని చూపెట్టి పన్ను మినహాయింపులు కోరదలుచుకున్నా, టీడీఎస్ రిటర్న్ రావాలనుకున్నా ఐటీ రిటర్న్స్ సమర్పించాల్సిందే.
2017 ఏప్రిల్ 1 నుంచి 2018 మార్చి 31 ఆర్థిక సంవత్సరంలో రూ. 2,50,000 మించి ఆదాయం ఉన్నవారు ఆదాయపు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. రీఫండ్ కోరుకునే వ్యక్తులు, వార్షిక ఆదాయం రూ. 5 లక్షలకు మించి ఉన్నవారు తప్పనిసరిగా ఇ-ఫైలింగ్ చేయాలి.
ఆయా వ్యక్తుల వృత్తి, ఆదాయ మార్గాల ఆధారంగా ఆదాయపు పన్ను రిటర్నులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. సాధారణంగా పాన్ సంఖ్య, ఐటీఆర్ ఫారం-16, బ్యాంక్ స్టేట్‌మెంట్లు, వడ్డీకి సంబంధించిన పాస్‌బుక్ తదితరాలకు సంబంధించిన కాపీలను జత చేయాల్సి ఉంటుంది.

150 సీసీ విభాగానికి

బజాజ్ పల్సరే కింగ్

జనవరిలో 122 శాతం పెరిగిన పల్సర్ 150 అమ్మకాలు
67,682 యూనిట్లుగా నమోదు
2018 జనవరిలో బైక్ విక్రయాలు 30,425

బజాజ్ పల్సర్ 150 తానేంటో మరోసారి నిరూపించుకుంది. దశాబ్ద కాలం నుంచి 150 సీసీ విభాగాన్ని ఏలుతూ వస్తున్న ఈ బైక్ ఇప్పుడు కూడా ఇదే ట్రెండ్‌ను కొనసాగించింది. జనవరిలో ఈ బైక్ అమ్మకాలు 67,682 యూనిట్లుగా నమోదయ్యాయి. వార్షిక ప్రాతిపదికన చూస్తే ఏకంగా 122 శాతం పెరుగుదల కనిపించింది. 2018 జనవరిలో బజాజ్ పల్సర్ 150 బైక్ విక్రయాలు 30,425 యూనిట్లుగా ఉన్నాయి.
టాప్ వ్యాఖ్య
అన్ని వ్యాఖ్యలు మీ కామెంట్ రాయండి
బజాజ్ పల్సర్ 150 నియాన్, సింగిల్ డిస్క్, డ్యూయెల్ డిస్క్ వేరియంట్ల రూపంలో కస్టమర్లకు అందుబాటులో ఉంది. దీని ధర రూ.64,998 నుంచి ప్రారంభమౌతోంది. బైక్ గరిష్ట ధర రూ.87,226గా ఉంది. అపాచీ ఆర్‌టీఆర్ 160 సిరీస్‌కు దీనికి మధ్య గట్టి పోటీనిస్తోంది.

బైక్ ప్రత్యేకతలు

149 సీసీ ఇంజిన్
మాగ్జిమమ్ పవర్- 14 హెచ్‌పీపీ 8000 ఆర్‌పీఎం
మాగ్జిమమ్ టార్క్-13.4 ఎన్ఎంపీ 6000 ఆర్‌పీఎం
సిలిండర్లు- 1
గేర్లు- 5
సీట్ హైట్-785 ఎంఎం
గ్రౌండ్ క్లియరెన్స్-165 ఎంఎం
బరువు-144 కేజీలు
ఫ్యూయెల్ ట్యాంక్ సామర్థ్యం- 15 లీటర్లు
టాప్ స్పీడ్- గంటకు 115 కిలోమీటర్లు

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

-ఎమ్మెల్యే కూచకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 27 జూన్:
విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.గురువారం జిల్లా

కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్కులు,ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తల్లితండ్రులు కన్న కలలను నెరవేర్చాలన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా విద్యను అభ్యసించాలన్నారు.తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ మంచి ప్రవర్తనతో సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలను గడించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కౌన్సిలర్లు నిజాముద్దీన్, శ్రీను, కొండ నాగేష్ ,ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పెద్దాపూర్ లో పశు వైద్య శిబిరం

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 27 గురువారం:
నాగర్ కర్నూల్ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నేడు (28 శుక్రవారం) పశు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తూడుకుర్తి పశు వైద్యాధికారి డాక్టర్.సరిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరంలో ఎద్దులకు, ఆవులకు ముద్ద చర్మ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని,పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని,టీకాలు వేయించేవారు ఆధార్ కార్డుతో శిరానికి రావాలని ఆమె తెలిపారు.

ఎట్టకేలకు గద్వాల ప్రైవేటు డాక్టర్ల సమ్మె విరమణ

గద్వాల జూన్ 27(ప్రజాజ్యోతి ప్రతినిధి) :
ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లపై ప్రజల దాడి ఘటనపై చేపట్టిన నిరసనను విరమించుకొనాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ డాక్టర్లను కోరారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,ప్రైవేటు డాక్టర్లు,జిల్లా అధికారులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు.జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం ప్రైవేటు ఆసుపత్రి డాక్టర్లపై జరిగిన దాడిని నిరసిస్తూ ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా

కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా డాక్టర్లు,ప్రజలు సంయమనం పాటించాలన్నారు.జరిగిన సంఘటనపై విచారణ చేపట్టేందుకు ఇండిపెండెంట్ కమిటీని ఏర్పాటు చేసి, విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోకుండా, చట్టపరంగా చర్యలు చేపట్టేందుకు పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు.డాక్టర్లకు, ప్రజలకు మునుముందు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.చికిత్స సమయంలో పేషెంట్ మరణించి నట్లయితే డాక్టర్లు ప్రజలకు స్పష్టంగా కారణాలను తెలియపరిచినట్లయితే ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించవచ్చు అన్నారు.డాక్టర్లు వెంటనే తమ సమ్మెను విరమించుకొని ప్రజలకు అందుబాటులో ఉండి మంచి వైద్య సేవలు అందించాలన్నారు.జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ప్రైవేటు డాక్టర్లు తమ సమ్మెను విరమించుకుంటున్నట్లు తెలిపారు.

ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

దేవరకద్ర, జూన్ 27 (ప్రజా జ్యోతి): పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా గురువారం దేవరకద్ర నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో

బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ రాజధాని న్యూఢిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద వివిధ మండలాల యువత అధ్యక్షులు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో శరత్ కుమార్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, కరాటే శ్రీనివాస్, భూపతి రెడ్డి, నరేష్, కరాటే శివ పాల్గొన్నారు.

పాత బకాయిలు వసూలు చేసిన తర్వాత తై బజార్ వేలం నిర్వహించాలని ఎంపీడీవోకు వినతి

దేవరకద్ర, జూన్ 27 (ప్రజా జ్యోతి) అడ్డాకుల గ్రామపంచాయతీకి గతంలో ఉన్న పాత బకాయిలు మొత్తం చెల్లించిన తర్వాతనే శుక్రవారం తై బజార్ వేలం

నిర్వహించాలని గురువారం గ్రామస్తులు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాకోబు, ప్రేమ్ కుమార్,.సుదర్శన్, మన్యం, సులమాను పాల్గొన్నారు.

బ్యాంకర్లు నిర్దేశించిన రుణాల లక్ష్యాలను చేరుకోవాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

రూ.3268.21 కోట్ల మంజురుతో 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక విడుదల చేసిన కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్27:
బ్యాంకర్లు ప్రజలకు అందించే రుణాల్లో నిర్దేశి%శీ%చ బడిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో 2023-24 ఆర్థిక సవత్సరంలో జరిగిన ప్రగతిపై బ్యాంకర్లతో డిసిసి,డి ఎల్ ఆర్ సి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ స%శీ%దర్భంగా ఆమె 2023-24 ఆర్థిక సంవత్సరంలో 2024 మార్చి 31 ముగింపు నాటికి జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పై బ్యాంకర్ల తో సుదీర్ఘంగా చర్చించారు.
ఈ ఆర్థిక సంవత్సరంలో పి.ఎం.ఈ.జి.పి కింద యూనిట్ లు స్థాపించడానికి అర్హులైన వారికి రుణాలు అందించాలని ఆదేశించారు.గత సంవత్సరం పె%శీ%డింగ్ లో ఉన్న దరఖాస్తులను బ్యాంకర్ లు మంజూరు చేయాలని సూచించారు.ఈ ఆర్థిక సంవత్సరం లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎస్.హెచ్.జి మహిళా సంఘాల సభ్యులకు వ్యక్తిగత,గ్రూప్ ద్వారా వివిధ కార్యకలాపాలకు బ్యాంక్ ల ద్వారా రుణం మంజూరు

చేయాలని కోరారు.జిల్లాకు నిర్ణయించిన ఆయా కార్యక్రమాల లక్ష్యం ప్రకారం రుణం మంజూరు చేయాలని సూచించారు.జిల్లాలో బ్యాంకర్లు, జిల్లా అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేసి జిల్లా అభివృద్ధి కోసం పని చేయాలన్నారు. వ్యవసాయ,ప్రాధాన్యత రంగాలకు ప్రాధాన్యత నివ్వాలని ఆమె సూచించారు.అనంతరం 3268.21 కోట్ల అంచనాతో రూపొందించిన 2024-25 జిల్లా వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. అయితే గత ఆర్థిక సంవత్సరంలో 23-24 గాను రూపాయలు 1863.95 కోట్లు రుణ మంజూరు చేయడం జరిగిందని, ఇందులో అగ్రికల్చర్ కోసం 1451.57,మరియు ఎం ఎస్ ఎం ఈ రంగానికి గాను 125.79. మంజూరు చేయడం జరిగిందని,అలాగే ఈ సంవత్సరం 24-25 కు గాను 3268.21 కోట్లు ఇందులో 2768.33 అగ్రికల్చర్ కు మరియు 252.16 కోట్లు ఎం ఎస్ ఎం ఈ రంగానికి కేటాయిస్తూ జిల్లా రుణ ప్రణాళిక ఎ సిపి 24-25 ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్,అర్ బి ఐ ప్రతినిధి గోమతి, నాబార్డు నుండి శ్రీ షణ్ముఖ చారీ,లీడ్ బ్యాంకు మేనేజర్ విజయ్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్,డి ఆర్ డి ఓ రాజేశ్వరి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎస్ బి ఐ ఏ జి ఏం శ్రీ అనిల్ కుమార్,డీ సీ సీ బీ సీ ఈ ఓ లక్ష్మయ్య, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందించాలి: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

శాంతిభద్రతలు కాపాడటంలో బ్లూ కోట్స్ సిబ్బంది ముందు ఉండాలి

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్27:
నారాయణపేట జిల్లాలో గురువారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో బ్లూ కోట్స్ సిబంధికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా

ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పాల్గొని మాట్లాడుతూ... సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో బ్లూ కోట్స్ సిబ్బంది తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం అందించాలని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల యొక్క ధన, మాన, ప్రాణ, రక్షణకు కాపాడవలసిన బాధ్యత పోలీసు వ్యవస్థపై ఉన్నదని కావున పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తున్నటువంటి (వర్టికల్స్) విభాగాలలో ఉన్నటువంటి బ్లూ కోర్టు సిబ్బంది ముందు వరుసలో ఉండి ఆపద సమయంలో తక్షణ స్పందన కలిగి ఉండాలని ఎస్పీ తెలిపారు.బ్లూ కోట్స్ సిబ్బంది మంచి క్రమశిక్షణ,సమయపాలన, వృత్తి పట్ల బాధ్యత, యూనిఫామ్ నీట్ టర్ణఅవుట్ కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని ప్రజలతో సూచించారు.సమాజంలో వేగంగా పెరుగుతున్న జనాభా మరియు సాంకేతికంగా అనేక మార్పులు చెందుతున్నయి ఈ తరహాలోనే నేరాలు బాగా పెరుగుతున్నాయి నేరాలు అరికట్టడంలో పోలీసు వ్యవస్థలో కూడా మార్పులు రావాలని ప్రతి ఒక్కరు సాంకేతికంగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.
తక్షణ స్పందన డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు బ్లూ కోర్ట్స్ సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో ఉన్న సంబంధిత ప్రదేశాలకు వెళ్లి బాధితులకు సహాయం చేయాలని అత్యవసర కాల్స్ వచ్చినప్పుడు సంబంధితఎస్ ఎచ్ ఓ కు సమాచారం ఇస్తూ అక్కడికి వేగంగా చేరుకోవాలని అక్కడ ఎటువంటి సమస్యను రిసీవ్ చేసుకున్న సమయం, ప్రమాద స్థలం కు చేరుకున్న సమయం, సమస్య పరిష్కరించుటకు మరియు పరిష్కారం లకు పట్టిన సమయం వంటి వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. సమస్య పెద్దదిగా ఉంటే వెంటనే పై అధికారులకు తెలపాలి అని సూచించారు.డయల్ 100 కాల్స్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించకుంటే సంబంధిత వ్యక్తులపై శాఖపారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.
నేరస్తులపై నిఘా తమ పరిధిలోని ఉన్న పాత నేరస్తుల పై నేర ప్రవృత్తి గల వ్యక్తులు రౌడీలు, అనుమానిత వ్యక్తులు, మొదలగు నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని ప్రతిరోజు పాత నేరస్తులను తనిఖీలు చేస్తూ వారి కదలికలపై నిఘ ఏర్పాటు చేయాలని తెలిపారు.బ్లూ కోర్ట్స్ సిబ్బంది ముందస్తు నేర నియంత్రణలో భాగంగా ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ఆస్తుల దగ్గర పాయింట్ బుక్స్ ఏర్పాటుచేసి ప్రతిరోజు తనిఖీ నిర్వహిస్తూ సంబంధిత ఏరియాలో గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎక్కువగా జన సమర్థత గల ప్రదేశాలలో,స్కూల్స్, కాలేజ్, హాస్పిటల్స్, బస్టాండ్, ఏరియాలలో విజిబుల్ పోలీస్ ఇంకా ఉండి ప్రజల్లో భద్రతాభావం పెంపొందించాలని తెలిపారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు,వాణిజ్య సంస్థలు కాలనీలు, అసోసియేషన్స్, వెల్ఫేర్ అసోసియేషన్స్ మొదలగు వ్యక్తులతో కమ్యూనిటీ సమావేశాలు ఏర్పాటు చేసి సీసీటీవీ కెమెరాల గురించి అవగాహన కల్పించి తమ ఏరియాలో పెట్టుకునే విధంగా చూడాలని, అలాగే సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బ్లూ కోట్స్ విధులు నిర్వర్తించేవారు అప్రమత్తంగా ఉండాలని ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఎన్ లింగయ్య,ఎస్ బి సిఐ రామ్ లాల్, ఐటి కోర్ టీం శ్రీనివాసులు, జిల్లా బ్లూ కోర్ట్స్, పెట్రో కార్స్ పోలీసు సిబంది మొదలగు వారు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం

-అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం
-మీడియాకు నా సహకారం ఉంటుంది
-జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్

నాగర్ కర్నూలు, ప్రజాజ్యోతి జూన్27:
నాగర్ కర్నూలు జిల్లా సమగ్ర అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ అన్నారు.జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టి యు డబ్ల్యూ జే-హెచ్ 143 జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ను పూలమాలలు,శాలువాలు,బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా జర్నలిస్టులకు నా సహాయం ఉంటుందని కలిసికట్టుగా ముందుకు పోతే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో మారుమూల ప్రాంతంలో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని సమస్య

పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్ ప్రదీప్,మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ అహ్మదుల్లా ఖాన్,జాతీయ నాయకుడు జెమినీ సురేష్ ,టీ న్యూస్ రిపోర్టర్ శేఖర్ ఆచారి,యూనియన్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ గౌడ్,రిపోర్టర్లు మొహమ్మద్ సాజిద్,బాలస్వామి,సత్యం, మహమ్మద్ వాజిద్,పాలది యాదయ్య,ప్రదీప్,మహమ్మద్ సాదిక్,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

వచ్చే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ

-ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 27 జూన్:
లి వచ్చే డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి అన్నారు.గురువారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల పరిధిలోని కుమ్మెర,సీరసవాడ గ్రామాలలో నూతనంగా నిర్మించిన పాఠశాలలను ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందని,విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ప్రభుత్వం పేద విద్యార్థుల

కోసం పాఠశాలల్లో నూతన సంస్కరణలను తీసుకొస్తుందని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యాశాఖను కూడా ముఖ్యమంత్రి తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పాఠశాల కాంపౌండ్ నిర్మాణానికి 60 లక్షల బిల్లు చేయించుకుని తానే సొంతంగా ట్రస్టు ద్వారా పాఠశాల భవనాన్ని నిర్మించానని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రోహిణి గోవర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ మల్లయ్య,ఉపాధ్యాయులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరె కటికల బతుకుచిత్రం

నాగర్ కర్నూల్ జిల్లా(ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 27
పెళ్ళైనా పేరంటమైనా జన్మదినమైనా శుభకార్యమైనా కార్యమేదైనా జరిగే విందులలో మాంసాహారపు వంటలే ప్రత్యేకం. అందులో ముఖ్యంగా మాంసాహార భోజనం ఉంటేనే ఆ విందులకు సార్థకం. దీనికి కుల%శీ%మతం పేద ధనికనే ఉండదు. మరి ఆ మాంసమును ఆ కార్యానికి అందించువారే ఆరె కటికలు. ఆరెకటికల ప్రధాన వృత్తి మాంస విక్రయం. వీరిని కటిక వారు అని కూడా అంటారు వీరు గతంలో మాంసం విక్రయంతో పాటు ప్రభుత్వం వారి సారాయి అమ్మేవారు. సామాజికంగా వీరికి తగిన గౌరవం లేకపోయినా ప్రతి పేరు చివరన జీ అనే అక్షరం ఉంటుంది అలాగే స్త్రీలకు బాయి అనే అక్షరం ఉంటుంది పెద్దవారిని దాదా అని పిలుస్తుంటారు ఇది వీరికి ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెడతాయి వీరంతా హిందూ ధర్మాన్ని తూచా తప్పకుండా పాటిస్తారు అదేవిధంగా కొంతమంది దర్గా దేవుళ్లను కూడా ఆరాధిస్తారు వారి పేర్లనూ పెట్టుకుంటారు. ఆరెకటికలు మాంస విక్రయాలతో పాటు కుటుంబంలోని మహిళలు మేకలు గొర్రెలు పొట్టేలు మేకపోతు యాటల రక్తంలో బోటి కలిపి నల్ల చాకన తయారుచేసి వీటితోపాటుగా సీకీలు కూడా (కాల్చినవి) కల్లు దుకాణాలు మరియు అంగళ్ల వద్ద కూర్చొని విక్రయిస్తుంటారు. మీరు చేసే ఈ చిన్న వ్యాపారం కుటుంబానికి పెద్ద ఆసరా ఇదియే ఆరెకటికల బ్రతుకుచిత్రం. ఇప్పుడు రోజులు మారాయి బేరాలు తగ్గాయి ఒకప్పుడు గ్రామాల్లో మేకలు గొర్రెలు మందలు మందలుగా ఉండేవి బేరమాడే కటికోల్లకు గొర్రెల యజమానులు ప్రేమతో ఎంతనో కొంత తగ్గించి బేరం కుదుర్చుకునేవారు ఇప్పుడు అలా లేదు అందరూ బేరగాళ్లే ఎంత బ్రతిమిలాడినా ధర తగ్గించడం లేదు ధర కుదరలేదంటే వారానికోసారి జరిగే సంతలో వారికి ఇష్టం వచ్చిన ధరకు అమ్ముకుంటున్నారు ఇందులో ఏ మార్పులు జరిగినా చితికి పోతున్న బతుకులు మాత్రం ఆరెకటికలవే. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ఇప్పుడు మార్కెట్ అంతా చికెన్ సెంటర్లతో నిండిపోయింది. ఈ వృత్తికి కులం లేకుండా పోయింది అనేక కులాల వారు ఈ మాంసం , చికెన్ వ్యాపారం చేస్తున్నారు విచిత్రం ఏమిటంటే వేరే ఏ ఇతర కులవృత్తులలో ఇలాగా ఇతర కులాల వారు దూరలేదు. ఇది ఆరెకటికల వారి జీవితాల్లోనే ఇలా జరుగుతున్నది.

వ్యాపారంలో పోటీ తట్టుకోవాలి కోడి కూయకముందే లేచి స్నానం చేసి ఇష్ట దైవాన్ని తలచుకొని సైకిల్ ఎక్కి పల్లె పల్లె తిరిగి యాటలు బేరం చేసుకుని వచ్చి ఆరె కటికలు యాటలు కోసి ఒలిచి యాట కడుపులో ఉండే అపరిశుభ్రమైన కసర్ను తమ చేతులతో తీసి కడిగి శుభ్రంగా తయారు చేసి మాంసంను విక్రయించాలి. అందులో ఇది మేకపోతు పొట్టేలు మాంసం అని వినియోగదారులని సంతృప్తి పరచాలి. ఆరెకటికలు యాటను కోయించి శుభ్రంచేసి విక్రయించే క్రమంలో ఇంటిల్లిపాది పనిచేస్తారు ఈ పరిస్థితులలో వీరిపై రక్తపు మరకలు పడటం వల్ల ఎంతో అపరిశుభ్రంగా కనిపిస్తారు. సద్ది బువ్వ సంగతి మరిచి మాంసం విక్రయంలో చాలాసార్లు పొద్దుపోయేంతవరకు కూర్చొని మాంసం అమ్మాలి. అందులో వీరు దుమ్ము కొట్టుకుపోయినట్లుగా కనిపిస్తారు. అందుకే వీరిని చాలా రాష్ట్రాలలో అపరిశుభ్రమైన జాతిగా గుర్తించి ఎస్సీ గ్రూపులో ఉంచారు. కానీ ఇక్కడ తినడానికి తిండి లేకున్నా కూడు గూడు గుడ్డకు అల్లాడిపోతున్నా ఆరెకటికలను బీసీ డీలో క్రమ సంఖ్య రెండు లో చేర్చారు. బీసీడీ వారికి అవకాశాలు చాలా తక్కువ. ఈ జాతిలో ఉన్న తమ బిడ్డలు తగిన రిజర్వేషన్ లేనందున ఉన్నతమైన చదువులు , కొలువులలో లేకపోవడం తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. ఆరెకటిక జనాభా లక్షలలో ఉన్నా అత్యధికులు నిరుపేదలే. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలు చాలా ఎక్కువ. పాలకులు అనాలోచితంగా వీరిని బీసీడీలో చేర్చారు ఇక్కడ. దీనితో ఈ ప్రాంతంలోని ఆరెకటికల జీవితాలు పాతాళానికి చేరాయి ఉత్తరాదిన మొదలు చాలా రాష్ట్రాలలో చాలా ప్రాంతాలలో ఈ కులంవారు ఎస్సీ కేటగిరీలో ఉండటంతో ఎంతోమంది ప్రజాప్రతినిధులుగా ఉన్నతాధికారులుగా ఉన్నారు. కానీ మన తెలుగు రాష్ట్రాలలో స్వాతంత్ర్య%శీ% వచ్చి 75ఏండ్లు దాటినా గాని కౌన్సిలర్ స్థాయి దాటడం లేదు. అక్కడ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఎంపీ ఉండటమే కాక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రులుగా ఉన్నారు. ఇక్కడ ఎంపీ ఎమ్మెల్యేలు కాదు కదా కనీసం జిల్లా స్థాయిలో ఓ నామినేటెడ్ పదవి కూడా దక్కలేదు. దేశంలో వజోత్సవాలు జరుపుకుంటున్న వేళ ఆరె కటికలు గడప దాటి చట్టసభలలో కాలు మోపని దౌర్భాగ్య స్థితిలో ఉన్నారు. బీసీలలో ఉన్న చాలా కులాలు చట్టసభలలో ప్రవేశించి ఉన్నత పదవులు పొందినా ఆరెకటికలకు మాత్రం ఏ రాజకీయ పార్టీ వీరికి తగిన ప్రాతినిధ్యం కల్పించలేదు. కనీసం ఈ కులానికి ఓ ఫెడరేషన్ కూడా ఏర్పాటు చేయలేదు తగిన బేరాలు లేక అల్లాడుతున్న వీరికి గతంలో హైదరాబాదులో అనేక కల్లు దుకాణాల మూసివేత ఒక ఉరిగా మారింది. దీంతో వేలాదిమంది రోడ్డన పడ్డారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో వీరి పరిస్థితి మరింతగా దిగజారి పోయింది. సారా దందా చేజారిపోయి , వ్యవసాయ భూములు లేక వ్యాపారం చేసుకోవడానికి ఆర్థిక స్థోమత లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

గ్రామాలలో వస్తున్న అనేక మార్పుల వల్ల వ్యాపారం బాగా తగ్గింది. విద్యలో వెనుకబాటుతనం వీరికి శాపంగా మారింది. దీనితో ఉద్యోగాలలో చిట్టచివరన నిలబడిపోయారు. ఆరెకటికలను బీసీలో అందునా డి గ్రూపులో ఎందుకు కలిపారని అడిగితే పాలకుల దగ్గర సమాధానం లేదు. ఈ విషయంలో బీసీ కమిషన్ వారిని కుల పెద్దలు కలిసినప్పుడు అవును ఆరెకటికలకు అన్యాయం జరిగిన మాట వాస్తవమని ఒప్పుకున్నారు. అపరిశుభ్రత జాతిలో ఉన్న మీరు మీకు న్యాయంగా ఎస్సీ హోదా దక్కాలి కానీ మిమ్మల్ని జనరల్ కేటగిరికి దగ్గరలో ఉన్న బీసీడీలో చేర్చడం న్యాయం కాదని అన్నారు. మారుమూల గ్రామాల్లో ఉండీలేని పరిస్థితుల్లో ఉన్న లక్షలాదిమంది ఆరెకటికల జీవనస్థితిగతులగురించి ఆలోచించే వారేలేరు. వారందరూ అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్నా , ఉన్నత విద్యను అభ్యసించినా అందుకు తగిన ఉద్యోగాలు లేక కత్తి మొద్దు పట్టలేక అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. మిగతా వారి మాదిరిగా ఆరెకటికలకు బ్యాంకు ఋణాలు దొరకవు. ప్రభుత్వం ఆదరించదు ఆసరాగా నిలబడే వారు ఉండరు. వారి కుటుంబంలో ఆడపిల్లలకు లక్షల కట్నాలు ఇవ్వలేక ఆడపిల్లల వివాహాలు చేయలేక బ్రతుకు పోరాటంలో అలసి మద్యానికి బానిసై మధ్యలోనే తను జీవితాల చాలిస్తున్నారు. రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఉద్యోగాలలో అన్నింటిలోనూ వెనకబడిపోయి అల్లంత దూరాన ఉండిపోయారు.

మలిదశ తెలంగాణ ఉద్యమం ఓ చారిత్రాత్మకం. ఆ ఉద్యమంలో ఆరెకటికలు ఎంతోమంది క్రియాశీలకంగా పని చేశారు. ఎందరో పోలీస్ లాఠీ దెబ్బలకు గురయ్యారు , కేసుల పాలయ్యారు. వరంగల్ కు చెందిన సునీల్ కుమార్ ఉద్యమంలో ఒరిగిపోయాడు కూడా. ఇలా చాలామంది మాటలతో పాటలతో ధూంధాం నిర్వహించి ఆందోళనలలో అగ్ర బాగాన నిలిచారు. సకలజనుల పోరాటంతో తెలంగాణ వచ్చింది ప్రభుత్వం మారింది కానీ తెలంగాణలో ఆరెకటికల బతుకులు మాత్రం మారలేదు. ఆరెకటికలు మాత్రం వచ్చిన ఈ తెలంగాణలో ఎలాంటి గుర్తింపుకు నోచుకోకుండా ఎందులోనూ ప్రాతినిధ్యం లేకుండా చిట్టచివరినా నిలబడిపోయారు. వచ్చిన సర్కారు ఎన్నో కులాలను గుర్తించి అధికారం కట్టబెట్టి మరికొంతమందికి పదవులు కట్టబెట్టారు కానీ రాష్ట్ర ఏర్పాటుకు ముందు కటికలకు ఇచ్చిన మాటలు నీటిమూటలుగా మిగిలిపోయి ఆరె కటికలకు ఇది తీరని ఆవేదనగా మిగిలిపోయింది. ఇప్పటికైనా ఇప్పుడున్న పాలకులు ఈ జాతిని గుర్తించి లక్షలాది మందితో కూడిన అన్నింటిలో వెనుకబడి ఉన్న ఆరె కటికలకు బీసీ డీ నుంచి బయటికి తీసి ఎస్సీ హోదా కల్పించి మిగతా రాష్ట్రాలలో ఉన్న విధంగా వీరిని అన్ని రకాలుగా ఆదుకోవాలని ఆరెకటిక జాతి కోరుతున్నది. ఇలాంటి విన్నపాలు ఎన్నో సందర్భాలలో చేసినప్పటికీని ఎవ్వరు కూడా స్పందించడం లేదు నిద్రాణమై ఉన్న ఈ జాతి మేల్కొని ఉప్పెనై కదిలి ఉద్యమ పంతాన నడిచినప్పుడే గుర్తిస్తారు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తారు. అందరూ ఏవైనా విభేదాలు ఉంటే పాతరేయండి.. లెండి మేల్కోండి చేయి చేయ

సమతా ఫౌండేషన్‌కు స్ఫూర్తి పురస్కారం

దుర్గం.నగేష్-ప్రమీల దంపతులను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి.

వెంకటాపురం జూన్ 27 (ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలం తమ సంపాదనలో 20% పేద ప్రజలకు ఖర్చు పెడుతూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వెంకటాపురం మండల నివాసి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు,సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం.నగేష్ -ప్రమీల దంపతులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వసుంధర విజ్ఞాన వికాస మండల చైర్మన్ వైద్యుల.మధుకర్ రెడ్డి సూచించారు.బుధవారం వసుంధర విజ్ఞాన వికాస మండలి(సామాజిక విజ్ఞాన వేదిక)31వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాదులోనీ రవీంద్ర భారతిలో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,బాల చెలిమి సంపాదకులు వేద కుమార్, వసుంధర విజ్ఞాన వికాస మండలి చైర్మన్ వైద్యుల మధుకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గుడికందుల భూమయ్య, సామాజిక సేవకులు లక్ష్మీదేవి నరసయ్యలు హాజరై రాష్ట్రంలో వివిధ రంగాలలో సేవ లందించిన వారికి స్ఫూర్తి పురస్కారాలు ప్రధానం చేశారు. దానిలో భాగంగా మార్షల్ దుర్గం.నగేష్-ప్రమీల దంపతులు తమ సమతా ఫౌండేషన్ సభ్యులతో కలిసి అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,బాల చెలిమి సంపాదకులు వేద కుమార్ చేతులమీదుగా 2024 సంవత్సరపు వసుంధర విజ్ఞాన వికాస మండలి స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వసుంధర విజ్ఞాన వికాస మండల చైర్మన్ వైద్యుల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ..మార్షల్ దుర్గం. నగేష్ తమ సభ్యులతో గత 20 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో అంబేద్కర్ ఐడియాలజీని వ్యాప్తి చేస్తూ,సమతా సైనిక దళ్,సమతా ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో నిరుపేదలకు విద్యా,వైద్యం,ఉపాధి మొదలైన సేవా కార్యక్రమాలు , కరోనా సమయంలో ఎంతోమంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించారని తెలిపారు.అనంతరం నగేష్ మాట్లాడుతూ..ఈ అవార్డుతో సామాజిక సేవలో మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. తనతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు సమత ఫౌండేషన్ ద్వారా చేసిన కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరిదని తెలిపారు. మేము చేసిన సేవలను గుర్తించి స్ఫూర్తి అవార్డు అందించిన వసుంధర విజ్ఞాన వికాస మండలి చైర్మన్ వైద్యుల మధుకర్ రెడ్డికి, అవార్డు రావడానికి సహకరించిన రిటైర్డ్ పోలీసు సామాజిక కార్యకర్త లక్ష్మీదేవి నరసయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ చైర్మన్ జాడి మాధవరావు,రిటైర్డ్ పోలీస్,సామాజిక సేవా కార్యకర్త, లక్ష్మీ దేవి,నరసయ్య, చదువుల.వెంకటరెడ్డి,కేకే డెవలపర్స్ కోట కుమార్, సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం.విశ్వనాథ్, ముడిమడుగుల.సురేష్, చిదురు.వసంతరావు,బండారి. శివశంకర్, చీమల.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని వైద్యాలయాలు,డయాగ్నస్టిక్స్‌ను తనిఖీ చేసిన అధికారులు



మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 27(ప్రజా జ్యోతి) గురువారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా లోని తొర్రూరు పట్టణంలో తొర్రూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్ నేతృత్వంలో నోద హాస్పిటల్, సుప్రీత హాస్పిటల్స్ ను, విజయలక్ష్మి క్లినిక్ అండ్ డయాగ్నస్టిక్స్ మరియు మాతృశ్రీ డయాగ్నస్టిక్స్ ను తనిఖీ చేశారు.

ఇందులో భాగంగా అనుమతి లేని మాతృశ్రీ డయాగ్నస్టిక్స్ ను అ నుమతి లేకుండా నడుపుతున్నందుకు గాను నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర క్లినికల్ ఎస్టాబ్లి మ్మెంట్ చట్టం ప్రకారం ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను,డాక్టర్ల వివరాలను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెజర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రమాణాలను పాటించాలని లేనియెడల చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలోడిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య

ప్రధానోపాధ్యాయుడు సంతోష్

రఘునాథపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ అన్నారు. మండలంలోని కొమల్ల ప్రాథమిక పాఠశాలలో గతంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి కన్నారపు ప్రవీణ్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఎక్కడ ఉన్న విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను మరువద్దనే ఉద్దేశంతో ప్రవీణ్ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యా బోధనలు చేస్తారని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. అనంతరము ప్రవీణ్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల మురళి, నాయకులు బొల్లపల్లి ఎర్ర కుమారస్వామి, మేకల నరేందర్, మంకెన అన్నపురెడ్డి, బంధ కుమారస్వామి, తాళ్లపల్లి యాదగిరి, తాటికొండ వెంకటేష్ యాదవ్, పొన్నం రాజు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో వంటగదిలేక అవస్థలు

- అస్తవ్యస్తంగా ఆదర్శ పాఠశాల నిర్వహణ
- శంకుస్థాపన చేశారు.నేటి వరకు ముగ్గు పోయని వైనం

కేసముద్రం జూన్ 27 (ప్రజా జ్యోతి): అస్తవ్యస్తంగా ఆదర్శ పాఠశాల నిర్వహణ వంటగదిలేక అవస్థలు పడుతున్న పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే కేసముద్రం మండలంలోని కల్వల మోడల్ స్కూల్ లో వంటగది లేక మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2013లో ప్రారంభమైన పాఠశాలలో ఇప్పటివరకు కిచెన్ షెడ్డు నిర్మించకపోవడం వందలమంది దూరప్రాంత విద్యార్థులు కోసం హాస్టల్ సరిగా నిర్వహించకపోవడం, మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేకపోవడం, మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడం ,పాఠశాలకు గ్రౌండ్ సరిగా లేకపోవడం, త్రాగునీటి ఇబ్బందులు పాఠశాలలో విద్యార్థులు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఫిబ్రవరి మాసంలో ప్రిన్సిపాల్ వ్యవహార శైలి సక్రమంగా లేదని విద్యా బోధన అస్తవ్యంగా మారిందని సమస్యలకే నిలయమైందంటూ మోడల్ స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన చేపట్టడంతో మహబూబాబాద్ అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, డీఈవో రామారావు స్వయంగా పాఠశాలకు వచ్చి తనిఖీలు చేసి తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి భోజన సామాగ్రిని పరిశీలించి ఇక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక స్పందించి 10 లక్షల రూపాయలతో కిచెన్ చెడు డైనింగ్ హాల్ నిర్మాణంతో పాటు రూ.5.లక్షలతో తాగునీటి ఏర్పాట్లకు మార్చి 16న ఎమ్మెల్యే మురళి నాయక్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.నేటికీ మూడు నెలలు పై బడిన ముగ్గు పోసిన దా ఖలాలు లేవు. నేటి వరకు కిచెన్ షెడ్డు పనులను ప్రారం భించలేదు.ఇదిలా ఉండగా విద్యార్థులకు వండే మధ్యాహ్నం భోజనం బియ్యంలో నాణ్యత కనుమరుగైంది .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మోడల్ స్కూల్లో ఉన్నటువంటి సమస్యను పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జిల్లాను టూరిజం హబ్‌గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికాలు సిద్ధం చేయండి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): ములుగు జిల్లాను టూరిజం హబ్ గా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లాలోని పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయుటకుగాను జిల్లా టూరిజం మేనేజ్మెంట్ కమిటి ఏర్పాటు చేసి సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ గట్టమ్మ దేవాలయం, రామప్ప దేవాలయం,లక్నవరం, తాడ్వాయిలోని బ్లాక్ బెర్రీ ఇలాండ్,బోగత,మల్లూరు దేవాలయం, కిన్నెరసాని స్టాటింగ్ పాయింట్ ఐన లవ్వాల,ట్రెక్కింగ్ జిల్లాలో ఉన్న తదితర టూరిజం స్థలాలను గుర్తించి, జిల్లాలో ఉన్న టూరిజం స్థలాలను రూట్ మ్యాప్ కమిటి తయారు చేయాలని తెలిపారు.అధికారులు సమన్వయంతో కొత్త ఆలోచనలతో 15 రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్,ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి,డిఆర్డీఓ శ్రీనివాస్ కుమార్,జిల్లా టూరిజం అధికారి శివాజీ, పిఆర్ ఈఈ అజయ్ కుమార్,ఇరిగేషన్ ఈఈ నారాయణ,కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, సూపరింటెండెంట్ శివ కుమార్,డిప్యూటి ఎస్ఓ లక్ష్మినారాయణ,టూరిజం ఏఈ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ మరియు గూడూరు మండల విద్యా సంస్థల సందర్శించిన ఐటిడిఎ పిఓ చిత్ర మిశ్రా

మహబూబాబాద్ ప్రతినిధి జూన్ 27(ప్రజా జ్యోతి):డిడి యెర్రయ్య, ఆర్సిఓ రాజ్యలక్ష్మి ఏటీడిఓ సత్యవతి తో కలిసి సంయుక్త వారు తనిఖీలో పాల్గొన్నారు. 1. ఆశ్రమ ఉన్నత పాఠశాలలు బాలికలు మహబూబాబాద్ 2. ఏహెచ్ ఎస్ ముత్యాలమ్మగూడెం 3. గూడూరు మండలం దామరవంచ గిరిజన సంక్షేమం అప్‌గ్రేడ్ చేసిన జూనియర్ కళాశాలలలో తనిఖీ నిర్వహణలో భాగంగా విద్యార్థులతో సంభాషించారు. మరియు అందించబడుతున్న ఆహార నాణ్యత ప్రమాణాలను పరిశీలించి బాగున్నాయని ధృవీకరించారు. అలాగే కిచెన్ షెడ్ మరియు డైనింగ్ హాల్ ప్రాంతాలైన-తాగునీటి నిర్వహణ సమస్యల కోసం ఆర్ఓ ప్లాంట్లు పరిశీలించారు. డైనింగ్ మరియు కాంప్లెక్స్,టాయిలెట్ సంబంధిత మరమ్మతులు ఏవైనా ఉన్నట్లు అయితే ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైకప్పు మరియు తాగునీటి సరఫరా లీకేజీ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని త్వరగా రిపేరు చేయించి పిల్లలకి ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న తరగతి గది మరియు డార్మిటరీ లలో లైట్లు మరియు ఫ్యాన్లు పరిశీలించారు. సంస్థల్లో కొనసాగుతున్న మరమ్మత్తు పనులే కాకుండా, ఏదైనా బ్యాలెన్స్ పని ఉంటే, దానిని అవసరానికి అనుగుణంగా పూర్తి చేయాలన్నారు.

మృతుల కుటుంబాలకి 25కేజీల రైస్ బ్యాగ్ అందజేసిన సీపీఐ పార్టీ నాయకులు

వర్ధన్నపేట, జూన్ 27 (ప్రజా జ్యోతి): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని అంగిడి భద్రయ్య మృతి చెందాగా వారి సంవత్సరికం లొ వర్ధన్నపేట సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు పెల్లి సాయిలు, సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కడ మంచి యాదగిరి, గోడిశాల బిక్షపతి, సదానందం లు మృతుని కుటుంబాని పరామర్శించి 25కేజీల బియ్యం అందించారు. వారి కుటుంబానికి సిపిఐ పార్టీ అండదండలు ఉంటాయని భరోసాకల్పించారు...

కార్యాలయానికి తాళం వినతులు ఇచ్చేదెల?

మహాముత్తారం,జూన్ 27. ప్రజాజ్యోతి: ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుండి నిరంతరం వినతులు స్వీకరించడానికి తెలంగాణ ప్రభుత్వం మండల కేంద్రాలలో ప్రజా పాలన కేంద్రాలను ఏర్పాటు చేసింది.అయితే మారుమూల మండలమైన మహా ముత్తారంలో మాత్రం గురువారం ప్రజా పాలన కార్యాలయం 12 గంటలైనా తెరుచుకోలేదు.దీనితో వినతులు ఇవ్వడానికి వచ్చిన ప్రజలు చూసి చూసి వెనుదిరిగారు.దీనిపై సంబంధిత అధికారులను వివరణ కోరగా కార్యాలయంలో ఇద్దరు సిబ్బందే పని చేస్తున్నారని ఒకరు సెలవులో ఉన్నారని మరొకరు రాలేదని తెలిపారు.మారుమూల గ్రామాల్లోని ప్రజలు మండల కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడి కార్యాలయానికి రాగ కార్యాలయం మూసి ఉండడంతో తీవ్ర నిరాశతో వెనుదిరిగారు. ఇప్పటికైనా కార్యాలయం నిరంతరం తెరిచి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ, జూన్27(ప్రజా జ్యోతి) ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరిపెడ లో అతిథి అధ్యాపకుల నియమాకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. కవిత గురువారం ప్రకటలో తెలిపారు. ఖాళీల వివరాలు తెలుగు-1, ఇంగ్లీష్ -1, అర్థశాస్త్రం-1, వాణిజ్యశాస్త్రం -2, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ -1 పై సబ్జెక్టులో సంబంధిత పీజీలో 55 శాతం ఓసి, బిసిలకు, 50 శాతం ఎస్సీ, ఎస్టి లకు మార్కులు కలిగి ఉండాలి. నీట్/సెట్/స్లేట్, పిహెచ్‌డి మరియు బోధన అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తును జులై 2 మంగళవారం సాయంత్రం 4: 30 గంటల వరకు కళాశాలలో సమర్పించాలని కోరారు. జులై 8వతేదీన 10.30 గంటలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబాబాద్ (నూకల రామచంద్ర రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల) లో జరిగే ఇంటర్వులకు హాజరు కావాలని కోరారు.

రెండు లక్షల రుణమాఫీ నిర్ణయం హర్షణీయం...

- ఏఎంసీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి

హన్మకొండ, జూన్27(ప్రజా జ్యోతి): రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ తెలంగాణ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని ఆత్మకూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు ఉచిత కరెంటు అందిస్తే నేడు రేవంత్ రెడ్డి హయం లో దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రైతులకు ఒకే సారి రెండు లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకుని కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని మరోసారి నిరూపించారని అన్నారు. రైతులకు ఇంత మే లు చేస్తున్న రేవంత్ రెడ్డి మంత్రిమండలికి రైతుల పక్షాన ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి కె అభిమన్యుడు

గంగారం జూన్ 27 (ప్రజా జ్యోతి) గంగారం మండల కేంద్రంలోని కోమట్ల గూడెం గ్రామంలో రైతు అగ్రోస్ సేవా కేంద్రం వెంకటేశ్వర సీడ్స్ శ్రీకృష్ణ సీడ్స్ విగ్నేశ్వర సీడ్స్ శ్రీలక్ష్మి సీడ్స్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి కె అభిమన్యుడు ఆకస్మిక తనకి నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని విత్తన డీలర్లు అందరూ నియామకాలను పాటించాలి స్టాక్ బోర్డ్ లైసెన్స్ ప్రదర్శన రైతులకు రసీదు ఇవ్వడం స్టాక్ రిజిస్టర్ అప్డేషన్ అమ్మకాలు జరపాలి లేని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉదయ్ ఏవో ధర్మేష్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు పై కంకర పోశారు.. మూగజీవాలకు తప్పని ఇక్కట్లు

కేసముద్రం ,జూన్ 27 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల రూపు మార్చాలని సంకల్పంతో లక్షల రూపాయలు వెచ్చించి రోడ్లను నిర్మించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం రోడ్డు మంజూరు చేసింది. కానీ మంజూరైన రోడ్డుపై కంకర పోశారు డాంబర్ ను మరిచారు. వివరాల్లోకి వెళితే కేసముద్రం మండలం నారాయణపురం గ్రామపంచాయతీ పరిధి తులస్యతండ ప్రభుత్వ పాఠశాల నుండి ఆలేరు - చిన్న ముప్పారం డాంబర్ రోడ్డు వరకు బీటీ రోడ్డు మంజూరి అయింది .గత సంవత్సరం జూన్ మాసంలో కాంట్రాక్టర్ పుణ్యమా అని కంకర పోశారు. కానీ నేటి వరకు కంకర పై డాంబర్ పోయని దుస్థితి.. రోడ్డుపై మూగజీవాలకు ప్రజలకు తప్పని ఇక్కట్లు ఎదురవుతున్నాయి. పలుమార్లు ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు కూడా జరిగాయి. కానీ కాంట్రాక్టర్ కండ్లు కప్పేస్తున్నాయా రోడ్డుపై డబ్బులు కాజేసారా రోడ్డు నిర్మాణం పూర్తి చేసేదేన్నడో అంటూ ప్రజలువాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు , స్థానిక ఎంపీ బలరాం నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవ చూపి రోడ్డు పనులను పూర్తయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

కరెంట్ షాక్‌తో రైతు మృతి

కేసముద్రం , జూన్ 27 (ప్రజా జ్యోతి): మండలం లోని తాళ్ళపూసపల్లి గ్రామానికి చెందిన రైతు వాలేరు ప్రకాష్ (40)వ్యవసాయ బావి దగ్గర పొలం నారుమడికి నీరు పెట్టే క్రమంలో మోటర్ నడవనందున విద్యుత్ ట్రాన్స్ఫారం నుంచి వచ్చిన సర్వీస్ వైర్ ను సరి చేసే క్రమంలో కరెంట్ షాక్ గురై అక్కడికక్కడే మృతి సంఘటన చోటుచేసుకుంది. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మృతుడికి భార్య సరోజన,కుమారులు నాగేష్,బిష్మంత్ లు ఉన్నారు. ఈ సంఘటనతో తాళ్లపూసపల్లి గ్రామంలో విషాదం ఛాయలు నెలకొన్నాయి.

ఓవర్ లోడుతో రోడ్డు డ్యామేజ్ చేసే ఇసుక లారీలపై 15 కేసులు నమోదు

-మంగపేట ఎస్సై టివిఆర్ సూరి

మంగపేట మండలం జూన్ 27 (ప్రజాజ్యోతి): మండలంలోని ఇసుక క్వారీ లలో ఎటువంటి ఇసుక అక్రమ రవాణా జరగడం లేదని కేవలం కొంతమంది లారీ డ్రైవర్లు అత్యాశతో ఓవర్ లోడు తో వెళ్తూ రోడ్ డ్యామేజ్ చేస్తున్నలారీలపై ములుగు ఎస్పీ ఆదేశాల మేరకు ఇప్పటి వరకు మంగపేట పిఎస్ పరిధిలో 15 కేసులలో 25 లారీలను సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్మెంట్ కి అప్పగించడం జరిగిందని మంగపేట ఎస్సై టివిఆర్ సూరి ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక క్వారీ నిర్వాహకులు పరిమితికి మించి ఇసుకను రవాణ చేయకూడదని, లారీలు ఓవర్ లోడ్ తో వెళ్ళటం వలన రోడ్డు గుంతలు పడి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని ఇసుక క్వారీ నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లో ఓవర్ లోడ్ చెయ్యొద్దని పోలీస్ శాఖ ద్వారా హెచ్చరించారు.

చేస్ పోటీలో గ్రీన్ ఉడ్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

-ఆటలు శారీరక పెరుగుదలకు మానసిక స్థైర్యం పెంచేందుకు దోహదపడతాయి

పాఠశాల చైర్మన్ తుమ్మా లూర్డు మర్రెడ్డి

హుజూర్ నగర్ జూన్ 27 (ప్రజా జ్యోతి)

గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు చేస్ పోటీల్లో సత్తా చాటారు. బుధవారం సూర్యాపేట జిల్లా చేస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కోదాడ లో నిర్వహించిన మేకల అభినవ్ మెమోరియల్ చేస్ టోర్నమెంట్ లో హుజూర్ నగర్ కు చెందిన గ్రీన్ ఉడ్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.అండర్-7

విభాగంలో బి.జైశ్వరన్ మొదటి బహుమతి సాధించాడు, అండర్-15 విభాగంలో పి. విశ్వ రెండవ బహుమతిని సాధించాడు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల చైర్మన్ తుమ్మా లూర్డు మర్రెడ్డి విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతో పాటుగా ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఆటలు శారీరక పెరుగుదలకు జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకునేందుకు దోహదపడతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మా సరిత, కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలి...

దేవరకొండ యూత్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ వంశీ ..

దేవరకొండ,జూన్ 27 (ప్రజా జ్యోతి)

గిరిజన, దళిత,బీసీ వర్గాలు మైనార్టీలలో ఉన్న పేదల కోసం నిరంతరం అహర్నిశలు కష్టపడుతున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ కాంగ్రెస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ వంశీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.పేదల పెన్నిధి, ఆశాజ్యోతి గా పిలవబడే దేవరకొండ ఎమ్మెల్యే పేదల కోసం ఎన్నో మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకున్నారు అలాగే ప్రతి గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డారు రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒకసారి జడ్పీ చైర్మన్గా పనిచేసిన అనుభవం బాలునాయక్ ఉన్నది. ఇప్పటికీ వెనుకబడ్డ ప్రాంతం దేవరకొండ గా గుర్తించినప్పటికీ ఇక్కడ ఒక మినిస్టర్ గా అధికారం ఇస్తే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రాంత ప్రజలు అందరూ ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నారని అన్నారు. గిరిజన సామాజిక వర్గం నుంచి ఇప్పటివరకు నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పదవి దక్కలేదు ఇప్పటికైనా గిరిజన సామాజిక వర్గానికి న్యాయం చేయడానికి దేవరకొండ నియోజకవర్గం లో అత్యధికంగా 70% గిరిజన జనాభా కలిగి ఉండడం గిరిజన మంత్రులు లేకపోవడం నిరాశ గురిచేస్తుంది అని తెలిపారు కాబట్టి అత్యధిక గిరిజన జనాభా కలిగిన దేవరకొండ ప్రాంతానికి చెందిన నేనావత్ బాలు నాయక్ కి మంత్రివర్గంలో స్థానం కల్పించి గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పెంచాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కి ఖచ్చితంగా మంత్రి పదవి వస్తుందని తన ఆశ భవాని ఒక ప్రకటనలో తెలిపారు.

కే ఎన్ ఎం డిగ్రీ కాలేజీలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం: ప్రిన్సిపాల్

మిర్యాలగూడ, జూన్ 27,(ప్రజా జ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని కె ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక (గెస్ట్ లెక్చరర్) పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. తెలుగు లెక్చరర్ పోస్ట్ -1, వాణిజ్యశాస్త్రం -2,కంప్యూటర్ సైన్స్ - 1 పోస్టులకు గాను సంబంధిత సబ్జెక్టులలో పీజీలు 55 శాతం, ఎస్సీ ఎస్టీలు అయితే 50 శాతం మార్కులు పొందిన వారు అర్హులన్నారు.నెట్, సెట్, పి.హెచ్.డి లతోపాటు బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జులై 3వ తారీకు లోపు కళాశాలలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఇంటర్వ్యూ తేదీలను దరఖాస్తులు చేసిన అభ్యర్థులకు తెలియజేస్తామని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించని వారి అనుమతులు రద్దు చెయ్యాలి: డివైఎఫ్ఐ డిమాండ్

హుజుర్ నగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి):

ప్రభుత్వ నిబంధనలకు విరుదంగా నడుస్తున్నా స్కూల్స్, కాలేజీ, ప్రైవేట్ హాస్పిటల్ లు హోటల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించని వారి అనుమతులు రద్దు చెయ్యాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్ డిమాండ్ చేశారు. హుజూర్ నగర్ పట్టణంలో ప్రైవేటు స్కూల్స్, కాలేజీ , హాస్పటల్లో ఫైర్ పరిమిషన్ లేకుండా నడుస్తున్నదున ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే చిన్న పిల్లలు, విద్యార్థులు, పేషెంట్లు ప్రాణాలకి ఇబ్బందులు కలుగుతాయని కావున విటన్నిటి మీద విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలు పాటించని వారి అనుమతులు రద్దు చేయాలన్నారు. అనంతరం ఫైర్ స్టేషన్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ పట్టణంలోని పలు స్కూళ్లలో, పలు హాస్పిటల్ లో కూడా రోజు 10 ల సంఖ్య లో పేషెంట్లు వస్తు పోటు ఉంటారు. కావున ఎలాంటి నిబంధనలు పాటించని స్కూల్స్, కాలేజీ, హాస్పటల్ ల, సినిమా హాల్స్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు, జిల్లా కమిటీ సభ్యులు గోబ్బి అబ్బురాం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం

అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలి..

-బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ.

దేవరకొండ, జూన్ 27 (ప్రజా జ్యోతి)

ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరం అని బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు.గురువారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.....పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యున్నత, నాణ్యమైన రెసిడెన్షియల్ తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందించే లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద సంఖ్యలో గురుకులాలు ఏర్పాటు చేసింది అని ఆయన గుర్తు చేశారు.టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 9210 టీచర్ పోస్టుల భర్తీకి గత బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అని ఆయన తెలిపారు.-మంత్రులు, అధికారులను కలిసి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా, సీఎం ఇంటి ముందు మోకాళ్ళ మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా అభ్యర్థుల మొర అలకించకపోవడం శోచనీయం అని ఆయన అన్నారు.నిరుద్యోగులకు నష్టం జరగకుండా ఉండాలని, ఒక్క పోస్ట్ కూడా మిగిలిపోవద్దనే లక్ష్యంతో ఉన్నత హోదా పోస్టుల నుండి ప్రారంభించి కింది స్థాయి పోస్టుల వరకు ఫలితాలు వెల్లడించి భర్తీ చేయాలని నిర్ణయించింది,అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇందుకు భిన్నంగా వ్యవహరించడం వల్ల ఒకే అభ్యర్థికి ఒకటి కంటే ఎక్కువ ఉద్యోగాలు రావడం జరిగింది అని,దీనివల్ల దాదాపు 2500 పైగా టీచర్ పోస్టులు మిగిలిపోయి, అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చింది అని ఆయన అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్లాగ్ అవ్వకుండా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పోస్టులు భర్తీ చేసి, అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు.

వీర్లపాలెం రామాలయం లో చోరీ

సుమారు 8 లక్షల విలువైన బంగారం, వెండి సొత్తు,సిసి కెమెరాల హార్డ్ డిస్క్ అపహరణ

దామరచర్ల జూన్ 27, (ప్రజా జ్యోతి) :

దామరచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామ రామాలయంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. గురువారం తెల్లవారుజామున రామాలయ పూజారి యధావిధిగా పూజ నిర్వహించేందుకు వచ్చేసరికి గుడి గేటు తాళాలు, గర్భగుడి గేటు తాళాలు పగలగొట్టి ఉండడంతో వెంటనే ఆలయ చైర్మన్,గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో గుడి వద్దకు చేరుకుని పరిశీలించారు.గ్రామస్తులు వెంటనే స్థానిక వాడపల్లి పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వడంతో ఎస్సైఇరుగు రవి తన సిబ్బంది తో ఆలయానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు.అనంతరం ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో నల్గొండ నుండి క్లూస్ టీం వచ్చి దొంగతనం జరిగిన గర్భగుడిలో,చల్లా చెదురుగా పడి ఉన్న వస్తువుల మీద ఉన్న ఫింగర్ ప్రింట్లు ఆనవాళ్ళు సేకరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పారేపల్లినాగరాజు మాట్లాడుతూ

ఆలయం చుట్టూ సీసీ కెమెరాలు ఉన్న కానీ ఆలయంలో దొంగలు పడ్డారని, సొత్తు తోపాటు సీసీ కెమెరాలను ధ్వంసం చేసి డి వి ఆర్ ని ఎత్తుకొని వెళ్లారని తెలిపారు.ఆలయంలో ఒక కేజీ వెండి శౌఠారి పెద్దది, 750 గ్రాముల వెండి చిన్న శౌఠారి,ఒక కేజీ వెండి పళ్ళెం, 800 గ్రాముల చిన్న వెండి పళ్లెం,500 గ్రాముల వెండి గిన్నె,600 గ్రాముల వెండి ఉద్ధరణి,300 గ్రాముల వెండి జంజ్యాలు,4తులాల బంగారపు అమ్మవారి పుస్తెలు,10 గ్రాముల బంగారు ముక్కుపుడక,5 గ్రాముల బంగారు ముక్కుపుడక లతోపాటులక్ష్మీనరసింహస్వామి,కృష్ణుని పంచలోహ విగ్రహాలు

దొంగలించబడ్డాయని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఇరుగు రవి తెలిపారు.

అనుమతిలు లేని పాఠశాల లను తక్షణమేమూసివేయాలి కేశబోయిన మురళీ

కోదాడ టౌన్ జూన్ 27 ప్రజా జ్యోతి

కోదాడ పట్టణంలోని న్యూ విజన్ ది నెక్స్ట్ జనరేషన్ స్కూలు తక్షణమే మూసివేయాలని టిఎస్ఏరాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆదేశాల మేరకు టిఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యాపేట జిల్లా ఇన్చార్జి మురళీకృష్ణ అధ్యక్షతన పాఠశాల ఆవరణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేశబోయిన మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా బుక్స్ యూనిఫార్మ్స్ అమ్ముతున్నారన్నారు.

పాఠశాలలో సిబిఎస్ సిలబస్ ఉందని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అత్యధిక ఫీజులు దండుకుంటున్నారని ఆరోపించారు. పాఠశాల అనుమతులన్నీ న్యూ విజన్ తో ఉంటాయి కానీ విద్యార్థులకు అమ్మే బుక్స్,కోట్,టై బెల్టు,యూనిఫామ్ ఇతరత్రా అన్ని ఏకశిలా పాఠశాల పేరు మీద ముద్రించి విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు.

తక్షణమే ఉ పాఠశాల ను మూసివేయాలన్నారు.కాగా ధర్నా విషయాన్ని తెలుసుకున్న ఎంఈఓ సలీం షరీఫ్ పాఠశాలకు చేరుకొని బుక్స్,యూనిఫామ్ అమ్ముతున్న రూమ్ లకు తాళాలు వేయించారు.గదుల్లో ఉన్న బుక్స్ ,యూనిఫార్మ్స్ పరిశీలించి వీటిని విక్రయాలు జరపపద్దని రెండు రూములకు తాళాలు వేసి సీల్ వేసి సీజ్ చేసారు.ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థి నాయకులు మేకల వీరబాబు,కాసాని వెంకటేష్,మేకల వీరేష్,పందిటి నవీన్ కుమార్,గుండా రామిరెడ్డి,నమృత్ లు పాల్గొనారు.

పార్లమెంట్ ముట్టడి లో పోలీసుల లాఠి చార్జీలో స్పృహ తప్పి పడిపోయిన యాదాద్రి భువనగిరి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

భువనగిరి,జూన్ 27(ప్రజాజ్యోతి):

యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు,బివి శ్రీనివాస్ పిలుపుమేరకు,ఢిల్లీలోని నీట్ పరీక్షలో,జరిగిన అవకతవకలపై పార్లమెంట్ ముట్టడి కార్య క్రమంలో భాగంగా యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పిలుపు మేరకు,గురువారం ఢిల్లీలోని, పార్లమెంట్ ముట్టడి కార్య క్రమంలో పోలీసులు లాఠీచార్జ్ చేయగా,యాదాద్రి భువనగిరి జిల్లా,యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ స్పృహ తప్పిపోవడం జరిగింది.అక్కడే ఉన్న యువజన కాంగ్రెస్ నాయకులు గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స ను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, శివసేన రెడ్డి,మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యల పైన మాట్లాడే వారి పైన లాఠీలను ప్రయోగిస్తు న్నారని,నీట్ పరీక్షలలో అవకతవకలు జరిగి ఒకే సెంటర్లో,ఏడుగురికి ప్రథమ ర్యాంకులు వచ్చాయని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదే విధంగా యాదాద్రి జిల్లా యువజన అధ్యక్షులు బర్రె నరేష్ పైన పోలీసులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే పోలీసుల లాఠీలకు, తూటాలకు భయపడేది లేదని తీవ్రంగా హెచ్చరించారు.నీట్ పరీక్ష లో జరిగిన అక్రమాలకు కేంద్ర మంత్రులు విద్య శాఖః మంత్రులు రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసారు ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి హరీష్,కొత్తగూడెం జిల్లా,ఉ

పాధ్యక్షులుసందీప్ ఆలేటి,రామ్ కొండల్ రామ్ రెడ్డి అశోక్ అంజన్ సురేష్ పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో జరిగిన కౌలు రైతుల సమావేశం

ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్యా పద్మ

చిలుకూరు జూన్ 27 (ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని రైతు వేదిక హాలులో కౌలు రైతు సంఘం గ్రామ అధ్యక్షుడు కొండ వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ముక్కా వీరబాబు, రామిశెట్టి కోటయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ వాస్తవ సాగుదారులైన రైతులకు మరియు కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలని, 2011 కౌలుదారు చట్టాన్ని అనుసరించి కౌలు రైతులను గుర్తించాలని, వ్యవసాయ శాఖ మరియు రెవిన్యూ తదితర ప్రభుత్వ శాఖల ద్వారా అలాగే గ్రామ సభల ద్వారా వాస్తవ సాగుదారులైన రైతులు, కౌలు రైతులను గుర్తించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రెండు లక్షల రుణమాఫీకి ఎలాంటి కట్ ఆఫ్ డేట్లు గాని, ఆంక్షలు గాని పెట్టకుండా ఒకేసారి రుణమాఫీ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 14 రకాల పంటల మద్దతు ధరలు అశాస్త్రీయంగా ఉన్నాయని, డా: స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం పెట్టిన పెట్టుబడికి 50% మద్దతు ధర కల్పించాలని పంటలకు మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని అన్నారు .పంటలకు బీమా పథకాన్ని అమలు చేసి చీడ, పీడల ప్రకృతి వైపరీత్యాలు వలన పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ఆమె అన్నారు. 2 లక్షల రుణమాఫీ తో పాటు ఇప్పటికే ప్రారంభమైన వ్యవసాయ పనులు సీజన్ కనుక రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిల్లుట్ల కనకారావు ,బెల్లం నాగయ్య ,ప్రభాకర్ ,జి రవీంద్ర రెడ్డి ,మాతాంగి ప్రసాద్ భుజంగరావు ,ఎస్ శ్రీను ,కేతిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక అతిథి అధ్యాపకులు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్ నగర్, జూన్ 27 (ప్రజా జ్యోతి):

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024 -25 విద్యా సంవత్సరానికి తాత్కాలిక అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రధానోపాధ్యాయులు ఎం.భీమార్జున్ రెడ్డి తెలిపారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్ లో 0 1 ఖాళీ ఉన్నదని పీజీలో 55% ఉత్తీర్ణత సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పిహెచ్డి, నెట్, సెట్ బోధనా అనుభవం కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు జులై 5వ తేదీ లోపు దరఖాస్తులను కళాశాల కార్యాలయంలో నేరుగా సమర్పించాలని తెలిపారు. ఈ నియామకాలు కమిషనర్, కళాశాల విద్య వారు జారీచేసిన ఉత్తర్వులకు లోబడి ఉంటాయని తెలిపారు.

సకాలం లో ఇంటి టాక్స్ చెల్లించి పట్టణ అభివృద్ధి కి తోడ్పడండి

మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి

భువనగిరి,జూన్ 27(ప్రజాజ్యోతి):

భువనగిరి పట్టణ వ్యాపార , వాణిజ్య మరియు గృహ సముదాయ యజ మానులకు తెలుపునది ఏమనగా, 2024-2025 ఆర్థిక సంవత్సరం జూన్ 30వ తేదీ లోపు పన్ను పై,ఎలాంటి పెనాల్టీ లేకుండ పూర్తి ఇంటి పన్నును చెల్లించాలని,ఇట్టి అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరని భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి తెలిపారు. లేని యెడల 24% పెనాల్టీ తో చెల్లించవలసి ఉంటుందని కావున పట్టణ ప్రజలందరు తమ యొక్క ఇంట్టి,పన్నును పెనాల్టీ లేకుండా సంబంధిత బిల్ కలెక్టర్లకు,కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో పన్ను చెల్లించి రశీదు పొందగలరని కోరారు.

అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికైన కోదాడ వాసి ధీకొండ సుమవర్శిత

కోదాడ టౌన్ జూన్ 27 (ప్రజా జ్యోతి)

టిజి పీఏసి ప్రకటించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగాల ఎంపిక ఫలితా ల్లో కోదాడ కు చెందిన ధీకొండ సుమవర్శిత రాష్ట్ర స్థాయి లో 45 వ ర్యాంకు సాధించినీటి పారుదల శాఖ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికయింది.సుమవర్శిత పదవ తరగతి వరకు తేజ పాఠశాలలో ఇంటర్మీడియట్ హైదరాబాదులో బీటెక్ జెఎన్టియు కూకట్పల్లిలో , గేట్ ర్యాంకు ద్వారా ఎంటెక్ ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసింది. ఇప్పటికే ఆమె ఎన్టిపిసి సింగ్రోలీ లో అసిస్టెంట్ మేనేజర్ గా ఉద్యోగం సాధించడంతోపాటు పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ ఉద్యోగానికి రాష్ట్రస్థాయిలో 50 సాధించి ఆ ఉద్యోగం కూడా పొందే అవకాశం ఉంది సుమ వర్షిత తండ్రి కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తుండగా తల్లి అరుణ కుమారి గృహిణి అక్క దీకొండ స్వాతి ఐఐటి హైదరాబాదులో పిహెచ్డి చేస్తుంది. సుమ వర్షిత ఉన్నత ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్,బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మిత్రులు, బంధువులు అభినందించారు.

అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలి

కోదాడ టౌన్ జూన్ 27 (ప్రజా జ్యోతి)

అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను పకడ్బందీగా అమలు చేయాలని సిడిపిఓ పారిజాత అన్నారు. గురువారం కోదాడ ప్రాజెక్టు కార్యాలయంలో కోదాడ మునిసిపల్, మండల పరిధి అంగన్వాడీ టీచర్లకు చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ పై మూడు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ లో ఆమె మాట్లాడారు .శిక్షణలో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యా నైపుణ్యాలు పెంపొందించే అంశాలను అవగాహన పరుస్తామన్నారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ సూర్య కళా,శ్రీలత, సెక్టార్ సూపర్వైజర్ లు సరిత, రమణ,పోషణ అభియాన్ టీం పరిడ్,అంగనవాడి టీచర్స్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

సిరికొండ, జూన్ 27 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో గల కామధేను జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఇద్దరు 7వ ర్యాంకు సాధించడం జరిగిందని, రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంకు సాధించిన జె. సవీన మరియు జె. అక్షయ ఎంపిసి లో 470 కి గాను 462 సాధించిన విద్యార్థులను నరేంద్ర గ్రూప్స్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఛైర్మన్ శంకర్ , కామధేను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పుష్పాల లక్ష్మి నర్సయ్య మరియు అధ్యాపక బృందం కలిసి సన్మానించారు. అదేవిధంగా రాష్ట్రస్థాయి 13వ ర్యాంకు సాధించిన టి. విజయ 470 కి 455,15 వ ర్యాంక్ సాధించిన బి. శ్రీజ 470 కి గాను 453 మరియు 17 వ ర్యాంక్ సాధించిన కె జ్యోత్స్న 470 కి గాను 451 లను సాధించడంతో అభినందించారు. ఇట్టి విజయానికి దోహదపడిన అధ్యక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పుష్పాల లక్ష్మి నర్సయ్య మరియు అధ్యాపకులు నరేంధర్, ప్రశాంత్, శ్రీవాణి మరియు మౌనిక పాల్గొన్నారు.

రావా రావా రావమ్మా.. వానమ్మా

– వర్షం కోసం రైతుల ఎదురుచూపులు – తూతు మంత్రంగా వర్షాలు

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 27 : రావా రావా రావమ్మా... వానమ్మా అంటూ రైతులు ఎదురుచూపులు ఆకాశం వైపు చూస్తున్నాయి. రెంజల్ మండలంలో గత 15 రోజుల నుండి సుమారు రెండు రోజులకు మాత్రమే వర్షాలు కురిశాయి. మృగశిర కార్తె 15 రోజుల్లో కేవలం రెండు రోజుల్లోనే వర్షాలు కురిసాయి. ఆరేద్ర కార్తె తరువాత ఒక రోజే వర్షం కురిసి వెళ్లిపోవడంతో నేటికీ 15 రోజులు నుండి 20 రోజుల వరకు అయినప్పటికీ వర్షాలు లేకపోవడంతో రైతులు దుక్కులు దున్నుకొని సిద్ధంగా ఉన్న వర్షం లేకపోవడంతో ఆకాశం వైపు ఎదురుచూపులు చూస్తున్నారు. వర్షాకాలంలో ఏదైనా బంగాళాఖాతం తో పాటు, అల్పపీడనలు ఏర్పడితే కానీ వర్షాలు సమృద్ధిగా కురిసే అవకాశం ఉంటుందన్నారు. పంటల సాగు ముందుకుపడే పరిస్థితి లేదని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆయమండలలో అక్కడక్కడ నామమాత్రంగానే వర్షాలు కురుస్తాయని అధికారులు తెలుపుతున్నారు. రెంజల్ మండలంలో సుమారు వర్షాలు లేకపోవడంతో రైతులు పంటలు పండించుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. బోరు బావుల వద్ద కూడా ఉన్న నీటితో ఎకరాల సాగు చేసేందుకు కష్టంగా ఉందని రైతులు అంటున్నారు. అక్కడక్కడ వరి నాట్లు వేసిన ఎండ వేడి తాపంతో పంటలకు కూడా నీరు బోరు బావుల నుండి సరైన మోతాదులో రాకపోవడంతో వేసిన రైతులు భయాందోళనకు గురవుతున్నారు. జూన్ నెల చివరి వరకు వర్షాలు కురగకపోతే పంటలు వేసేందుకు వెనుకంచ వేయక తప్పదని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గత మే నెలలో వర్షాలు సమృద్ధిగా ఉన్నాయని అధికారులు తెలిపిన నాటి నుండి నేటి వరకు కూడా వర్షాలు లేకపోవడంతో, జూలై నుండి సెప్టెంబర్ వరకు వర్షాలు కురిసినట్లయితే పంటల నష్టం వాటిల్లుతుందని రైతులు తెలుపుతున్నారు. ఆకాశం వైపే రైతులు ఎదురుచూపులు కొనసాగుతున్నాయి.

గడ్కోల్ గ్రామంలో కప్పతల్లికి నీటితో స్నానం చేయించిన గ్రామస్తులు

సిరికొండ, జూన్ 27 (ప్రజా జ్యోతి): మండలంలోని గడ్కోల్ గ్రామంలో గురువారం గ్రామాభివృద్ధి కమిటీ ,గ్రామ ప్రజలు కలిసి వర్షాలు కురవడం లేదని కప్పతల్లి ని కర్రకు కట్టి ఇంటింటికి వెళుతూ నీటితో స్నానం చేయించి పండగల జరుపుకున్నారు.గతంలో వర్షాలు కురువకపోతే పెద్దలు ఈ విధంగా కప్పను కర్రకు కట్టి కావడిలాగా మోస్తూ గ్రామంలో ఇంటింటికి,ప్రధాన వీధులలో వెళ్ళేవారని,మహిళలు బిందెలతో నీటిని తీసుకొనివచ్చి కావడి మోసేవారిని,కర్రకు కట్టిన కప్పను నీటితో తడిపి వర్షాలు బాగా కురువాలని మొక్కులు మొక్కేవారని,ఇప్పటికి ఆ ఆచారం అలాగే కొనసాగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మామిడి రాములు,పాప గంగారెడ్డి,నర్సారెడ్డి గ్రామ ప్రజలు,యువకులు పాల్గొన్నారు.

రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేయాలి

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 27 : గర్భిణీ, బాలింతల మరియు అంగన్వాడి చిన్నారుల యొక్క వివరాలను రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీలరాణి సూచించారు. గురువారం రెంజల్ మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రాల్లో మండల స్థాయి కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులు నమోదు చేయాలని, అంగన్వాడీ లోని చిన్నారుల బరువు కొలతలతో పాటు వారికి అందించే పోషకహారాలను వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. అంగన్వాడి పసర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ట్రీ గాడ్ ల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 27 కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన జ్యమగోని ప్యాట్ల నవ్య మృతి చెందగా ఆమె భర్త స్వామి గౌడ్ కు,బీబీపేట్ మండలం యాదరం గ్రామానికి చెందిన అరేటి వడ్ల సంగమేశ్వర మృతి చెందగా అతని భార్య ఆరేటి స్వప్న లకు ఒక్కొక్కరికి 2 లక్షల రూపాయల చొప్పున మొత్తం 04 లక్షల రూపాయల బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా నుండి మంజూరైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆయన నివాసంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ప్రమాదవశాత్తు పార్టీ కార్యకర్తలు మృతి చెందగా వారి కుటుంబాలను రోడ్డున పడకుండా పార్టీ భీమా నుండి 2 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుంది. అని తెలిపారు. పార్టీ కార్యకర్తలను కాపాడుకోవాలనే మంచి ఉద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కెసిఆర్ ప్రమాద భీమా చేయించారని అన్నారు. పార్టీ కార్యకర్తలు అధర్య పడవద్దని పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబాలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, ఎంపీపీ బాలమణి.పార్టీ నాయకులు బిక్క జీ బల్వంత్ రావు , రమేష్, భూరెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి బల్వంత్ రావు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంను ప్రయివేట్ వ్యక్తులు కబ్జాచేస్తే ప్రజలతో బుద్ధి చెప్తాం

– గెస్ట్ హౌస్ కోసం కేటాయించిన స్థలంను కొట్టేయ్యడానికి రియల్టర్ల మాస్టర్ ప్లాన్

– సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్ రమేష్ స్పష్టికరణ

సిరికొండ, జూన్ 27 (ప్రజా జ్యోతి): సిరికొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలంను, కొంతమంది ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించే ప్యాయత్నాలు చేస్తున్నారని,వారిని ప్రజలతో ఆందోళన చేపట్టి బుద్ధి చెప్తాం అని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.....సిరికొండ మండల కేంద్రంలో భూములకు విలువ పెరగడంతో,ఎక్కడ ప్రభుత్వ భూములు, స్థలాలు ఉన్న గద్దల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాలి కబ్జా చేయడం ఇక్కడ జరుగుతుందని, అందులో భాగంగానే సిరికొండ లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ప్రభుత్వ స్థలం అందులో గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం కేటాయించి శంకుస్థాపన సైతం జరిగినటువంటి ప్రభుత్వ స్థలమును కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కన్ను వేసి కబ్జా చేయాలని మాస్టర్ ప్లాన్ వేశారన్నారు. ఎప్పుడో పాత విషయాన్ని తెరపైకి తెచ్చి కొంతమంది వ్యక్తులను ముందు పెట్టి ఇట్టి స్థలంలో మొరం పనులు చేశారని, తెర వెనుక ఉండి రియల్ ఎస్టేట్ వ్యాపారులు చీకటి భారతానికి తెరలేపారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎంపీడీవో కార్యాలయంకు సంబంధించిన ప్రహరీ గోడను కూల్చి తమ ప్లాట్స్, భూములకు సంబంధించిన వాటికి రోడ్డు వేసుకునే ప్రయత్నం చేశారని ఇట్టివిషయంను ఆనాడు సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) ప్రధానంగా అడ్డుకొని, అఖిలపక్షముతో కలిపి పోరాడిన ఫలితంగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల కుట్రలను అడ్డుకోగలిగామని ఆయన గుర్తు చేశారు. 10సంవత్సరాలనుండి బిఆర్ఎస్ పార్టీ అధికారములో ఉండడంతో మౌనంగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక మళ్లీ కబ్జా చేయడానికి ఎక్కడ ఎక్కడ ప్రభుత్వ భూములు, స్థలాలు ఉన్నాయో వెతికి మరి కబ్జాకు పూనుకుంటున్నారన్నారు. రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.భూపతి రెడ్డి తక్షణమే కబ్జాదారుల నుండి ప్రభుత్వ స్థలమును పరిరక్షించి, అక్కడ మండల ప్రజల కోరిక ప్రకారం గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఎస్డీఎఫ్ నిధుల కింద 40లక్షలు 2022-23ప్రకారం గెస్ట్ హౌస్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేయగ, 2023 సంవత్సరం లో అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారని, కానీ నిర్మాణంలో మాత్రం విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్.భూపతి రెడ్డి కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సంబంధం లేదని ప్రకటించి ఇట్టి ప్రభుత్వ స్థలమును తక్షణమే స్వాధీనం చేసుకుని గెస్ట్ హౌస్ నిర్మాణం కు పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, జి. సాయరెడ్డి, మండల నాయకులు ఈ. రమేష్, కె. ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

పనులను మరింత త్వరగా పూర్తి చేయాలి

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 27 : అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను మరింత త్వరగా పూర్తి చేయాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం రెంజల్ మండలంలోని బోర్గాం, అంబేద్కర్ నగర్ పాఠశాలలో జరుగుతున్నటువంటి పనులను ఆయన పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. నిధులు ఉన్నప్పటికీ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఆయన వెంట పంచాయతీరాజ్ ఏఈ, ఆయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

రోడ్డుపై కేజీవిల్ నడిపితే జరిమానా విధించాలి

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 27 : రైతులు వరి నాట్లు వేసే సమయంలో ట్రాక్టర్ల కేజీవీలతో రోడ్లపై నడిపినట్లయితే జరిమానా విధించాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు జిల్లా ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఉత్తర్వులను ఎంపీడీవో అందజేశారు. రోడ్లపై కేజీవిల్ వాహనాలతో వెళ్లినట్లు కనిపిస్తే పంచాయతీ కార్యదర్శి తో పాటు సిబ్బంది కలిసి సుమారు 5000 రూపాయల వరకు జరిమానా విధించవచ్చన్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే పోలీసులకు మరియు ఆర్ అండ్ బి శాఖకు మరియు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేసి పోలీస్ స్టేషన్కు వాహనాన్ని తరలించే అధికారం ఉందని అన్నారు.

లింగంపేట మండలంలో నాగన్న బావిని పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూన్ 27 లింగంపేట మండల కేంద్రంలో నాగన్న బావిని గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ప్రాచీన కట్టడాలను పరిరక్షించడానికి స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు ముందుకు రావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కొనియాడారు.ప్రాచీన కట్టడాలను భావితరాలకు తెలియజేయడానికి స్వచ్ఛంద సంస్థలు వాటిని పునరుద్ధరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా నాగన్న బావికి వెళ్లడానికి పర్మేషన్ రోడ్డు వేయాలని అధికారులకు చెప్పారు. రోడ్డు కిరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటాలని సూచించారు. నాలుగు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. బావి చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా పూడికతీత పనులు చేపట్టడం ద్వారా బావిలో వర్షపు నీరు నిలిచి సమీపంలోని బోర్లలో భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. పునరుద్ధరణ చేసిన తీరును స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి కలెక్టర్ కు వివరించారు.తదుపరి

లింగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...!

అమ్మ ఆదర్శ పాఠశాల మరమ్మతు పనులను కలెక్టర్ పరిశీలించారు. స్లాబు మరమ్మత్తులు, తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తయినట్లు తెలిపారు. మధ్యాహ్న భోజనం వండే విధానాన్ని చూశారు. రుచికరమైన వంటలు ఉండాలని ఉండాలని ఏజెన్సీ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు గణితం బోధించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. వారికి నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులను, మందులు, సిబ్బంది వివరాలను జిల్లా ఉప వైద్యాధికారి శోభా రాణిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాల్లో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ఉన్నాయని, వాటిని తొలగించి పరిసరాలు పరిశుభ్రంగా మార్చాలని పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ ను ఆదేశించారు. కార్యక్రమంలో డిఎల్పిఓ సురేందర్, ఎంపీపీ గరీబున్నిసా, ఎంపీడీవో నరేష్, మండల విద్యాధికారి రామస్వామి, పంచాయతీ రాజ్ ఎఈ రాకేష్, వైద్యాధికారిని హిమబిందు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బుర్ర మత్తడి కాలువను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

– గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 27 కామారెడ్డి పట్టణంలోని గురువారం బుర్ర మత్తడి కాలువను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, పేరుకుపోయిన మట్టిని డ్రైనేజ్ నీటి కాల్వ,(మంచినీటి కాలువ) పరిశీలించారు అలాగే ఈ యొక్క మత్తడి కాలువ పనులు అతివేగంగా చేయాలని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, నజీరుద్దీన్, మహమ్మద్ అంజాద్,మమత సాయిబాబా, ఇమ్రాన్ మొయినుద్దీన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు,

ప్రకృతి వనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

– గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి జూన్ 27. కామారెడ్డి పట్టణంలోని గురువారం 24 వార్డులోని ఉన్న ప్రకృతి వనాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ, ప్రకృతి వనం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్మికులకు ఎప్పటికప్పుడు చెట్లకు నీళ్లు అందేలా చూడాలని మరియు శుభ్రంగా చుట్టుపక్కల ఉంచాలని మున్సిపల్ కార్మికులకు చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలోని మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల లత వేణు, పాత శివ కృష్ణమూర్తి, ఇమ్రాన్ మొయినుద్దీన్ పాల్గొన్నారు.

నీట్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

– ఎన్టిఏ చైర్మన్ని అరెస్ట్ చేయాలి – విద్యార్థి సంఘాల డిమాండ్

– కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాప్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ..!

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూన్ 27 కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎన్టిఏ వైఖరి పై విద్యార్థి యూనియన్ ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వరుస పేపర్ లీకేజీ లతో కేంద్ర ప్రభుత్వం, ఎన్టీఏ అధికారుల నిర్లక్ష్యం వలన లక్షలాది విద్యార్థులు రోడ్డున పడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులను చదువుకు దూరం చేయాలని పేపర్ కు 30 లక్షల నుంచి 50 లక్షల వరకు వసూలు చేసి అంగట్లో సరుకుల విద్యాను వ్యాపారం చేస్తున్న అధికారులు. దేశవ్యాప్తంగా నీట్ ,నెట్ పేపర్ లీకేజీ పై భారీ ఎత్తున ఆందోళన చేస్తుంటే బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం సిగ్గుచేటు.అని దేశంలో వరుసగా లీక్ అవుతున్న ప్రశ్నాపత్రాలపై ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పాలి అన్నారు.

పరీక్ష పే చర్చ మన్ కీ బాత్..?

అనే ప్రధాని ప్రశ్నాపత్రాల లీకేజీలపై చర్చ జరపాలి

24 లక్షల విద్యార్థులకు ఏ విధంగా న్యాయం చేస్తారు కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలి,పేపర్ లీకేజీ జరిగిన 3 వారాలు అవుతున్న ఇప్పటి వరకు కేంద్రం ప్రధాన సూత్ర దారిని అరెస్ట్ చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ నిజమైన సూత్రధాలను తప్పించే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు.తెలంగాణ నీట్ విద్యార్థుల తరపున బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు ఎందుకు స్పందించడం లేదో బహిరంగంగ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము.అన్నారు. బిజెపి ప్రభుత్వం వెంటనే నీట్ లీకేజీ పై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని లీకేజీలో కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా విద్యార్థులతో ఉద్యమం చేసి బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నాము . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడు ఐరెని సందీప్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్, బిడిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆజాద్, బివిఎం రాష్ట్ర కార్యదర్శి జివిఎం విటల్, పిడిఎస్యు రాష్ట్ర కోశాధికారి సురేష్, వివిధ విద్యార్థి సంఘ నాయకులు భరత్, సోఫియాన్, బుల్లెట్,రోషన్ నరేందర్, సురేష్, నవీన్, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం పదవి నాకు పెద్ద విషయం కాదు

- 25 ఏండ్ల ప్రజా ప్రస్థానం ఆగలేదు
- బిఆర్ఎస్ కు కార్యకర్తలే బుల్లెట్లు
- కాంగ్రెస్ హామిలను నమ్మి ప్రజలు మోసపోయారు
- పార్టీని విడితే బిఆర్ఎస్ నష్టం లేదు
- మాజీ సీఎం కేసీఆర్
- ఆర్మూర్, హుజురాబాద్ ప్రజలు, కార్యకర్తలతో కేసీఆర్

మర్కూక్, జూన్ 27(ప్రజాజ్యోతి): తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యం కోసం ప్రారంభమైన 15 ఏండ్ల ఉద్యమ ప్రయాణం గమ్యాన్ని చేరుకుని తిరిగి స్వయంపాలన అనే గమనంలో దేశానికే ఆదర్శవంతమైన పాలననందిస్తూ స్వరాష్ట్రంగా పదేండ్ల అనతికాలంలోనే మరో ఉదాత్తమైన లక్ష్యాన్ని చేరుకున్నదని, ఉద్యమం తో పాటు పాలనలో తెలంగాణ కోసం సాగిన తన 25 ఏండ్ల ప్రజా ప్రస్థానం ఇక్కడితో ఆగిపోలేదని, అయిపోలేదని మరెన్నో గొప్ప లక్ష్యాలను చేరుకుంటూ ముందుకు సాగాల్సివున్నదని బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఆరు దశాబ్దాల పాటు దిక్కు మొక్కు లేక ఒక అదెరువు లేక కొట్టుమిట్టాడిన తెలంగాణ ను దరికి చేర్చేందుకు నాడు ఉద్యమ కేతనమై ఎగిరిన గులాబీ జెండా రెప రెపలు., తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి దాకా, కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో ఆగమైతున్న తెలంగాణ ను అక్కున చేర్చుకుని మల్లా గాడిలో పెట్టేదాకా, కొనసాగుతూనే ఉంటుందని కేసీఆర్ పునరుద్ఘటించారు. తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వందలాదిగా తరలి వచ్చిన ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ గారు మాట్లాడుతూ" తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యాన్ని సాధించిన. అంతటి ఉదాత్తమైన లక్ష్యం కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది. తెలంగాణ సాధించిన ఘనత కన్నా నాకు సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు.." అని పునరుద్ఘటించారు. "తెలంగాణ సాధించేనాటికి మనది సమైక్యపాలనలో దిక్కు మొక్కు లేని పరిస్థితి. సాగునీరు తాగునీరు కరెంటు వంటి అనేక కీలక వసతులను కల్పించుకున్నాం. తీర్చిదిద్దుకున్నాం. పదేండ్ల అనతి కాలం లోనే తెలంగాణ లో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం. ఇటువంటి కీలక సమయం లో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు. కొన్ని కొన్ని సార్లు ఇట్లాంటి తమాషాలు జరుగుతుంటాయని చరిత్ర లోకి వెళితే అర్థమౌద్ది. కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారు. "పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది" అని పల్లెల్లో ప్రజలు బాధపడుతున్నారు" అని కేసీఆర్ వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందట్లేవని ప్రజలు ఆందోళన చెందుతున్నారని కేసీఆర్ అన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి కేసీఆర్ కిట్, రైతు బంధు అందట్లేవన్నారు. తాగునీరు, సాగునీరు,విద్యుత్ సరఫరా కాట్లేవన్నారు. ఇవన్నీ ప్రజల మనసుల్లో రికార్డ్ అవుతున్నాయని తెలిపారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రేస్ పాలనలో దారి తప్పిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

అయినా ఎటువంటి ఆందోళన చెందవద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు." మన 25 ఏండ్ల సుధీర్ఘ ప్రయాణం ఆగలేదు, అయిపోలేదు. నాడు ఎన్టీఆర్ ని తిరిగి ఎట్లైతే ప్రజలు గద్దె మీద కూర్చోబెట్టారో అంతకన్నా గొప్పగా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరిగి ఆదరిస్తారని., అంతకంటే రెట్టింపు మద్దతుతో మనలను గద్దె మీద కూర్చుండ బెట్టే రోజు త్వరలోనే వస్తుందని కార్యకర్తల హర్షధ్వానాల నడుమ అధినేత ప్రకటించారు.

కాంగ్రేస్ ప్రభుత్వ పాలన రోజు రోజుకు దిగజారుతున్నదన్నారు.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నిచ్చెన మెట్లు ఎక్కేది పోయి మొదటి దశలోనే మెట్లు దిగ జారుకుంటూ వస్తున్నదని విశ్లేశించారు. పార్టీ అనేది నాయకులను సృష్టిస్తదని, నాయకులు పార్టీ లోకి వచ్చి పోతుంటారని కొంతమంది నాయకులు పార్టీని వీడినంత మాత్రాన పార్టీకి ఎటువంటి తేడా రాదని కేసీఆర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి బుల్లెట్ల వంటి కార్యకర్తలున్నారని, వారినే నాయకులుగా తీర్చిదిద్దుకుందామని సందర్శకుల చప్పట్లు నడుమ ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ బీ ఫార్మ్ ఇచ్చి అవకాశమిస్తే ఎవరైనా సిపాయీలుగా తయారౌతారని కేసీఆర్ తెలిపారు. ప్రజల్లో చైతన్యం వచ్చి తమకు కాంగ్రేస్ ద్వారా జరిగిన మోసాన్ని గుర్తించి తిరిగి బిఆర్ఎస్ను ఆదరిస్తారని అప్పటిదాకా ఓపికతో ప్రజాసమస్యలపైన దృష్టి సారించాలని, పట్టుదలతో ప్రజల నడుమనే జీవించాలని కార్యకర్తలకు అధినేత పిలునిచ్చారు. కాగా ఎంపికచేసిన నియోజక వర్గాలవారీగా ముందస్తు సమాచారం తో నిర్దేశిత సమయం ప్రకారం అన్ని నియోజకవర్గాల కార్యకర్తలు నేతలతో అధినేత వరుస సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇంచార్జీలకు ఇచ్చిన సమయం మేరకు అధినేత తో నియోజక వర్గాల వారీగా వరుస సమావేశాలు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా తమ అధినేతను కలిసేందుకు అభిమానులు పార్టీ కార్యకర్తలు ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్నారు.

సందర్శకుల సందడి గురువారం కూడా కొనసాగింది.

ముందస్తు సమాచారం మేరకు ఆర్మూర్,హుజూరాబాద్ నియోజక వర్గాలకు చెందిన నేతలు కార్యకర్తలు వందలాదిగా ఎర్రవెల్లి లోని కేసీఆర్ నివాసానికి తరలివచ్చారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కేసీఆర్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్, దుండిగల రాజేందర్, చైర్మన్లు, సర్పంచులు, తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు.

పెద్ద తండా గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

- సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామన్న ఆర్టీసీ డిఎం వెంకటేష్

హుస్నాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పెద్ద తండా గ్రామానికి ఆర్టీసీ బస్ రావడం లేదని, బస్ సౌకర్యం కోసం పెద్ద తండా ముఖ్య కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్, రాంబాబు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గిరిజన తండా అయినా పెద్దతండాకు వెంటనే బస్సు సౌకర్యాన్ని కల్పించాలని హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకటేష్ ను ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు డిఎం వెంకటేష్ పెద్ద తండా, గిరిజన తండాలను సందర్శించి శుక్రవారం నుండి పెద్దతండాకు ఆర్టీసీ బస్సు వస్తుందని వెల్లడించారు. ఈ మేరకు డీఎం వెంకటేష్ తోకలిసి కాంగ్రెస్ ముఖ్య నాయకులు, స్థానిక పెద్ద తండా నాయకులు, భాస్కర్ నాయక్ తండాలో బస్ రూట్ ను పరిశీలించారు. శుక్రవారం నుండి పెద్ద తండాకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం పట్ల తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. డిఎం రూట్ మ్యాప్ చూసిన కార్యక్రమంలో గిరిజన నాయకులు భాస్కర్ నాయక్, రాంబాబు, తండా నాయకులు, తదితరులు ఉన్నారు.

దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

చిన్నకోడూర్ ,జూన్ 28 (ప్రజా జ్యోతి): దానిమ్మ పండ్లు తెంపుతున్న దళితుడిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ తరపున డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని కేసారం గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలుడు యాదగిరి, అదే గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి, ఇంటి ముందు ఉన్న దానిమ్మ చెట్టుకు దానిమ్మ పండ్లు తెచ్చుకోవడానికి జీర్ణించుకో లేక బాలుని పట్టుకొని తాళ్లతోకట్టివేసిహింసించినారన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా నాయకులు భీమ్ శేఖర్ మాట్లాడుతూ దళితులపై దాడి చేస్తున్నటువంటి వారిని వెంటనే దుండగులను కఠినంగా శిక్షించాలి. లేని పంక్షన దళిత బహుజన ప్రింట్ ఆధ్వర్యంలోఆందోళనకార్యక్రమాలు చేపడతామని అన్నారు.

మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ గురువారం పోలీస్ అధికారులతో కమిషనర్ కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాను గ్రేవ్ కేసుల గురించి ఎసిపి, సిఐలను, ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా లోక్ సభ ఎమ్మెల్సీ ఎన్నికలు ఇన్సిడెంట్ ఫ్రీ గా నిర్వహించినందుకు పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించి అధికారులకు సిబ్బందికి అప్రిసియేషన్ సర్టిఫికెట్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ ఉన్న దొంగతనాల కేసులను టెక్నాలజీ అన్ని కోణాలలో పరిశోధన చేసి ఛేదించాలని సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్/ నాన్ గ్రేవ్ కేసులను అన్ని కోణాలలో పరిశోధన చేసి త్వరగా ఇన్వెస్టిగేషన్ చేసి ఫైనల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి దరఖాస్తుపై ఎలాంటి జాప్యం లేకుండా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు.పెండింగ్ దరఖాస్తులను వెంటనే విచారణ జరిపి డిస్పోజల్ చేయాలని ప్రజలకు సత్వరం న్యాయం చేయడానికి అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్లో అందుబాటులో ఉండాలని సూచించారు. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ (NBWs) ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు.పెండింగ్ ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని గంజాయి ఇతర డ్రగ్స్ కేసులలో ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి ఎక్కడ నుండి వస్తుంది దాని మూలాలు కనుక్కోవాలని సూచించారు. గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై పోలీస్ అధికారులు సిబ్బంది గ్రామాలను సందర్శించినప్పుడు కమ్యూనిటీ పోలీసు ఇందులో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.తరచూ దొంగతనాలకు పాల్పడే అలవాటు పడ్డ నేరస్తులపై సస్పెక్ట్ షీట్స్ ఓపెన్ చేయాలని డ్రగ్ మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, సామాజిక రుక్మతల గురించి కాలేజీలలో స్కూల్లలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టాలి ఎలాంటి జాప్యం చేయకూడదు. అన్నారు విధి నిర్వహణలో అలసత్వం వహించే వారిపై శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.నేరాలు జరగకుండా ప్రో యాక్టీవ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలి అన్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.ప్రతి అధికారి పారదర్శకంగా విధులు నిర్వహించాలి.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, శ్రీనివాస్, రవీందర్, సుమన్ కుమార్, ఎస్సై ఇన్స్పెక్టర్ కిరణ్, ఇన్స్పెక్టర్లు సిఐలు,ఎస్ఐలు పాల్గొన్నారు.

నిరుపేద లబ్ధి దారులకు అండగా ఉంటాం

* వంటేరు

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక: ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లను ఇవ్వాల్సింది పోయి అధికార దర్పంతో 19 కుటుంబాలను నిర్దాక్షిణ్యంగా నడిరోడ్డుపై పడేసి కాంగ్రెస్ పార్టీ పైశాచిక ఆనందం పొందుతోందని మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం ఖమ్మం పల్లి గ్రామంలో బుధవారం అధికారులు, రెవిన్యూ సిబ్బంది, పోలీసులతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న నిరుపేదలను బలవంతంగా బయటికి పంపించి వారి సామాన్లు సైతం బయట పెట్టడం కాంగ్రెస్ పార్టీ మూర్ఖత్వానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఖమ్మం పల్లి గ్రామంలోని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కెసిఆర్ ప్రభుత్వం ఖమ్మం పల్లి గ్రామంలో 60 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి దాదాపు 41 ఇండ్లను నిరుపేదలకు కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ రావడంతో మిగిలిన 19 ఇండ్ల లబ్ధిదారులను డబుల్ బెడ్ రూంలకు పంపించడం జరిగిందన్నారు. 19 డబుల్ బెడ్ రూమ్ లలో ఉంటున్న వారు నిరుపేదలనీ, వారిని రోడ్డున పడవేసి ఇండ్లలో ఉన్న సామాన్లను సైతం బయట పడవేసి ఇండ్లకు తాళాలు వేయడం దారుణమన్నారు. వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు కూడా లేవన్నారు. నిరుపేదలని చూడకుండా వర్షాలు పడుతున్నాయని కూడా ఆలోచించకుండా వారి సామాన్లను బయటపడేయడంతో బుధవారం కొండాపురం పద్మ అనే మహిళ సొమ్మసిల్లి అక్కడే పడిపోయిందన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ , ఆర్డీవో, మానవతా దృక్పథంతో ఆలోచించి వారి ఇండ్లకు వేసిన తాళాలను తీసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించి పట్టాలను అందించాలన్నారు. లబ్ధిదారులకు పట్టాలు లభించే వరకు పోరాటం చేస్తామని, లబ్ధిదారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి మాజీ కోఆర్డినేటర్ రాగల దుర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, ఖమ్మం పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు జిర్ర రాజు,అహ్మద్, దున్న సాయిలు, కోడెల మల్లేశం, మర్పడగ కనకయ్య, దోమల శ్రీశైలం, అందె యాదగిరి లబ్ధి దారుల కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

అమ్మ ఆదర్శ పనుల్లో నాణ్యత లోపం

- నాసిరకం ఇసుక, రాతిపోడితో పనులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

జగదేవపూర్, జూన్27(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బడులలో మౌలిక సదుపాయాల కల్పన కోసం అమ్మ ఆదర్శ పాఠశాలలకు శ్రీకారం చుట్టింది. అమ్మ ఆదర్శ గ్రామ కమిటీలను మహిళ సంఘాల సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులతో ఏర్పాటు చేశారు. పాఠశాలలో కనీస వసతుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల తీరుగా నిధులను మంజూరు చేసింది. ఒక్క పాఠశాలకు రూ. లక్ష నుంచి ఐదారు లక్షల వరకు నిధులు మంజూరు చేసింది. ఉమ్మడి జగదేవపూర్ మండలంలో 34 ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నారు. నేటికి ఒకటి రెండు పాఠశాలలు మినహా మిగతా పాఠశాలలో నేటికి పనులు కొనసాగుతూనే ఉన్నాయి. పనుల మధ్యనే విద్యార్థులకు పాఠాలు కొనసాగుతున్నాయి. చాలా పాఠశాలలో కాంట్రాక్టర్ లు ఇష్టానుసారంగా మరమ్మత్తు పనులు చేపడుతున్నారు. నాసిరకం ఇసుక, రాతిపోడితో అమ్మ ఆదర్శ పనులు చేస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. రాయవరం ప్రాథమిక పాఠశాలకు అమ్మ ఆదర్శ కింద రూ. ఐదు లక్షల తోబై వేలు మంజూరు అయ్యాయి. నిధుల ద్వారా పాఠశాలలో తాగునీటి వసతి, వంట గది నిర్మాణం, మరుగుదొడ్లు మరమ్మత్తు పనులు, విద్యుత్ సౌకర్యం తదితర మరమ్మత్తు పనులు చేస్తున్నారు. కానీ వంట గది, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి పాత ఇటుకను వాడుతున్నారు. అలాగే నిర్మాణ పనులకు ఎక్కువ శాతం రాతిపోడితో మరమ్మత్తు పనులు చేస్తున్నారు. అలాగే చాలా పాఠశాలలో నాసిరకం ఇసుకతో నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. మరమ్మత్తు పనుల్లో జాప్యం జరుగుతుంది. పాఠశాలలు ప్రారంభం అయి పదిహేను రోజులు గడుస్తున్న పనుల్లో వేగవంతం లేకుండా పోయింది. నాసిరకం పనులు వల్ల భారీ వర్షాలు కురిసిన సమయంలో మళ్లీ కొన్ని పాఠశాలలో మరమ్మత్తు పనుల నాణ్యత లోపం బయట పడే అవకాశాలు ఉన్నాయి. అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల పనుల్లో నాణ్యత లోపిస్తుందని ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శలు వ్యాసాలు వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

ఆగ్రోస్ దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మెదక్ ప్రజాజ్యోతి,జూన్ 27: ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం చిలిపిచేడు మండలంలో అగ్రో రైతు సేవా కేంద్రం ఎరువుల దుకాణాన్ని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్ ను మరియు గోదాంలోని ఎరువుల నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లావ్యాప్తంగా యూరియా 10168 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 704 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 4417 మెట్రిక్ టన్నులు, పొటాష్ 373 మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్ఫేట్ 285 మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 15947 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు.ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు .అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ గోవింద్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎఫ్డిసి మాజీ చైర్మన్

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక: కొండపాక మండలంలోని దుద్దెడ గ్రామంలో బుధవారం కొంక ప్రభాకర్ అనే వ్యక్తి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయనతో పాటు మండల రైతు బందు సమితి మాజీ కోఆర్డినేటర్ దుర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నూనెకుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు చిల్ముల రామ్మోహన్, సీనియర్ నాయకులు దోమల ఎల్లం, అహ్మ ద్, మల్లేశం తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : కొండపాక మండలంలోని విశ్వనాథ్ పల్లి గ్రామంలో గొడుగు చంద్రం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, అహ్మద్, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు కోడెల మల్లేశం, స్వామి, ఐలయ్య, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తను వేరు చేసే మున్సిపల్ వాహనానికి అందివ్వాలి

* మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న

హుస్నాబాద్, జూన్ 27 (ప్రజా జ్యోతి): తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందివ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం పట్టణంలోని 15వ వార్డ్ లో స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 కార్యక్రమంలో భాగంగా యుబిఆర్-బాసిల్ ఫౌండేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో తడి చెత్త, పొడి, హానికరమైన చెత్త పై ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న గ హాజరై మాట్లాడారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ చెత్త విభజనకు సంబంధించిన కరపత్రాలను వార్డు ప్రజలకు చూపిస్తూ గ్రీన్ రంగు డబ్బాలో తడి చెత్తను, బ్లూ రంగు డబ్బాలో పొడి చెత్తను వేయాలని వివరించారు. చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం జరిమానా విధిస్తామన్నారు. చెత్త వేరు చేసి ఇవ్వకపోతే ఇంటి నుండి చెత్త సేకరించమని, ఇక నుండి చెత్త వేరు చేసి ఇవ్వకపోతే జరిమానతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అయిలేని అనిత రెడ్డి, కమీషనర్ మల్లిఖార్జున్, కౌన్సిలర్ బోజ్జ హరీష్, కో ఆప్షన్ మెంబర్ లు అయి లేని శంకర్ రెడ్డి, ఆయుబ్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, వార్డ్ ప్రజలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా,

– స్పెషల్ ఆఫీసర్ డిఈ రత్న ప్రసాద్,

ధారూర్ జూన్ 27(ప్రజా జ్యోతి)

గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్నంతకాలం గ్రామంలో సమస్యలు లేకుండా అన్ని విధాలుగా అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామ స్పెషల్ ఆఫీసర్ డిఈ రత్న ప్రసాద్ అన్నారు.మండల పరిధిలోని నాగసముందర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం నాడు గ్రామసభ లో ఆయన మాట్లాడుతూ.... గ్రామ ప్రజల సహకారంతో

గ్రామంలో ఉన్న సమస్యలను సాధ్యమైనంతవరకు పరిష్కారం చూపిస్తామని సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల వాడుక పై కల్వర్టు నిర్మాణం చేస్తామని కోట్ పల్లి పానాది మధ్యలో పొలాల వద్ద ఉన్న కల్వర్టుపై స్లాబ్ నిర్మాణం కు చర్యలు తీసుకుంటామని పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తామని అలాగే గ్రామంలోని మైసమ్మ గుడి వెనకాల ఉన్న బోర్ ను బాగు చేస్తామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల ఉన్న కాలానికి సిసి రోడ్లు మురుగు కాలువలు నిర్మాణంకు గ్రామసభలో తీర్మానం చేసినట్లు ఆయన అన్నారు.గ్రామంలో సాధ్యమైనంతవరకు సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరేశం,గ్రామపంచాయతీ కార్యదర్శి అనంత్ రాజారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఈ రేణు కుమార్,ఏఎన్ఎం రాధా రాణి,ఆశా వర్కర్లు లావణ్య,లక్ష్మి మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు రిలీవ్ ఆర్డర్స్ లను ఇచ్చిన ఎంఇఓ హరిశ్చంద్ర

పరిగి, జూన్ 27 : (ప్రజా జ్యోతి)

ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిర్వహిస్తున్న బదిలీలు అదేవిధంగా పదోన్నతిలలో భాగంగా మండలంలోని ఎస్ జి టి/ఎల్ పి టి/ఎల్ పి హెచ్

ఉపాధ్యాయులుగా విధులను నిర్వహించి పిఎస్ హెచ్ యం అలాగే స్కూల్ అసిస్టెంట్ లుగా పదోన్నతులు పొంది వివిధ మండలాలకు బదిలీ అవుతున్న ఉపాధ్యాయులకు గురువారం మండల విద్యావనరుల కేంద్రం పరిగిలో మండల విద్యాధికారి హరిశ్చంద్ర వారికి రిలీవ్ ఆర్డర్స్ లను ఇచ్చారు. రెండు దశాబ్ద కాలం పాటు ఎస్జీటీలు గా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విద్యాభివృద్ధి తోపాటు పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ నేడు పదోన్నతి పొందుతూ పిఎస్ హెచ్ఎం గా నూతన పాఠశాలలకు వెళుతున్న సందర్భంగా పరిగి, పూడూరు, దోమ మండలాల విద్యాధికారి వారికి హరిశ్చంద్ర శుభాకాంక్షలు తెలిపారు.

రాజీవ్ గాంధీ నగర్ లో అంతర్గత డ్రైనేజీ పొంగిపొర్లుతుంది...

కూకట్ పల్లి, జూన్ 27 (ప్రజా జ్యోతి) :

వీలైనంత తొందరగా డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు.

కూకట్ పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో అంతర్గత డ్రైనేజీ పొంగి పొర్లుతుందన్న విషయం తెలుసుకున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో కలిసి డ్రైనేజీ పొంగుతున్న ప్రాంతాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ ఈ విధంగా డ్రైనేజీ పొంగుతుంటే డ్రైనేజీ నీళ్లు ఇండ్లలోకి చేరుతుందని, అందువలన ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతారన్నారు. కావున వీలైనంత త్వరగా డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని, 20 వేల లీటర్ల మంచినీళ్ళ వాడుకోవడం కోసం గత ప్రభుత్వం జీఓ జారీ చేసింది. అయినా వాటర్ వర్క్స్ అధికారులు గత ప్రభుత్వంలో వాడుకున్న నీటికి కూడా డబ్బులు కట్టమని ప్రజలకు పిడిస్తున్నారు. ఈ విధంగా ప్రజలను ఇబ్బందులు పెట్టి డబ్బులు తీసుకొవడం మంచి పద్ధతి కాదని, పేదవారిని ఇబ్బంది పెట్టి అధికారులు డబ్బులు వసూలు చేస్తే ప్రజా ఉద్యమం చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, వీరారెడ్డి, సయ్యద్ రియాజ్, రమేష్ , ముత్యాల దుర్గ మరియు జీహెచ్ఎంసీ అధికారులు డి.ఈ ఆనంద్, ఎ.ఈ.రంజిత్, జలమండలి అధికారులు విలయం ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వానమ్మ వానమ్మా... ఒక్కసారైనా వచ్చిపో...!

– పొలాల్లో నీళ్లు లేవు రైతు కళ్ళల్లో సంతోషం లేదు,

ధారూర్ జూన్ 27(ప్రజా జ్యోతి)

వర్షాకాలం ప్రారంభం కావడంతో తొలకరి వర్షాలకు

కొంతమంది రైతులు పత్తి కంది పంటలను వేయడంతో అవి పెరిగిన నాటినుండి నేటి వరకు వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వానమ్మ వానమ్మ వానమ్మ ఒక్కసారి అయినా వచ్చి పోవే వానమ్మ అని రైతులు మేఘాల వైపు కనులెత్తి చూస్తున్నారు.ఓ వరుణ దేవా కరుణించవాఅని అనుకుంటున్నారు.పొలాల్లో రైతులు కంది పత్తి తదితర విత్తనాలను రైతులు విత్తడం జరిగింది.దీంతో వర్షాలు పడకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు తొలకరి వర్షాలు పడడంతో రైతన్నలు సంబరపడ్డారు ఎంతో సంతోషంతోపొలాల్లోవిత్తనాలను ఎత్తుకున్నారు తీర విత్తనాలు మొలకెత్తే సమయంలో వర్షాలు ముఖం చాటేయడంతో మొలకెత్తిన విత్తనాలు వాడు ముఖం పడుతున్నాయి దీంతో రైతులువానకాలంపై ఆశలు వదులుకొని కొన్ని గ్రామాలలో వర్షాల కోసం వరద పాశం వేయడంతో పాటు గ్రామ దేవతలకు సైతం నీళు పోసి మొక్కులుమొక్కుకుంటున్నారు.మొక్కలు పెరిగిన నాటినుండి నేటి వరకు భారీ వర్షాలు కురవకపోవడంతో కొన్ని మొక్కలు వాడిపోగా మరికొన్ని విత్తనాలు మొలకెత్తకుండా భూమిలోనే కుళ్లిపోయాయి.మండల పరిధిలోని నాగసముందర్,గడ్డమీది గంగారం,కుక్కింద,కేరెల్లి, నాగారం,తరిగోపుల,గురుదొడ్ల రాజాపురం,దోర్నాల,గట్టేపల్లి తదితర గ్రామాలలో నల్ల రేగడి నేలల్లో కంది పత్తి పెసర మినుములు తదితర పంటలు వేశారు కానీ రైతన్నలు విలవిల పడుతున్నారు.ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులకు వరణుడు కనికరించడం లేదు..అక్కడ అక్కడ చిరుజల్లులు పడి వెళ్ళిపోతున్నాడు.గ్రామాలలో రైతులు మొలకెత్తినమొలకలకు డిఏపి,యూరియా తదితర

మందులు వేసి వర్షం లేకపోవడంతో మందులు కరగడం లేదు. మొలకలకు బలం ఇవ్వడం లేదు.మొలకలు పెరగడంతో రైతులు వరుణ దేవా కరుణించవయ్యా అని వేడుకుంటున్నారు.ప్రస్తుతం రైతు పొలాల్లో నీళ్లు లేవు రైతు కళ్ళల్లో సంతోషం లేదు.

కరణ్ కోట్ లో ముగిసిన షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాట

–రూ 10 వేల డిపాజిట్ చేసిన 9 మంది వ్యక్తులు

–పోటీ లేకపోవడంతో స్వల్ప తేడాతో సొంతం చేసుకున్న వ్యాపారులు

తాండూర్ జూన్ 27 ప్రజా జ్యోతి :–

తాండూర్ మండలం కరణ్ కోట్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 9 దుకాణముల సముదయములను తాండూరు మండల పంచాయతీ అధికారి రతన్ సింగ్ సమక్షంలో వేలంపాట నిర్వహించారు. ఇట్టి వేలం

పాటలో 9 మంది వ్యక్తులు మాత్రమే పదివేల రూపాయల డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొన్నట్లు ప్రకటించారు. ఇందులో షాప్ .నం .1 కి సంబంధించినర్సిములు గౌడ్ అనే వ్యక్తి రూ 2010లకు షాప్ .నం.2 మడపతి గుణ శేఖర్,రూ :2000లకు షాప్ .నం.3 పీర్ పాషా, రూ 2010లకు షాప్ .నం.4 షబ్బీర్ మియా, రూ 2000లకు షాప్ .నం.5 దశరథ్, రూ 2000లకు షాప్ .నం.6 దోమ శ్రీనివాస్ రూ 2010లకు షాప్ .నం.7 చాకలి మల్లేష్ రూ 2000లకు షాప్ .నం8 మంగలి వసంత్ రూ 2000లకు షాప్ .నం.9 జె సాయిలు రూ 2000లకు దక్కించుకున్నట్లు చెప్పారు. పంచాయతీ నిబంధనల ప్రకారం 9నెల కాలపరిమితికి దుకాణ సముదాయాలను వేలం పాట ద్వారా అప్పగించేందుకు నిర్ణయించడం జరిగిందని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపిఓ రతన్ సింగ్ మాట్లాడుతూ కరణ్ కోట్ గ్రామపంచాయతీ పరిధిలోని 9 దుకాణ సముదాయాలను పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు ఓపెన్ వేలం పాట ద్వారా షాపింగ్ కాంప్లెక్స్ లను 9 నెలల కాలపరిమితి ఒప్పందం మేరకు ఆయా షాపుల యజమానులకు అప్పగించామని చెప్పారు.

వేలం పాట ప్రకారం ప్రతి నెల ఒక్కో షాపుకు కేటాయించిన డబ్బులను క్రమం తప్పకుండా చెల్లించాల్సిందిగా ఆదేశించనైనదని చెప్పారు. ఇట్టి వేలం పాట కార్యక్రమంలో షాపులు దక్కించుకున్న వారి డిపాజిట్ డబ్బులు ఫోను మిగతా డబ్బులు వాయిదాల ప్రకారం చెల్లించాలని సూచించామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పట్వారి ఆనంద్ రావ్, అకౌంటెంట్ నర్సింలు, వ్యాపారులు ప్రజాప్రతినిధులు జర్నప్ప, సాయిలు ఉన్నారు.

ఏడు నెలల నుంచి ఆగిపోయిన చెత్త బండి

-చెత్త బండి లేక ఎవరు చెత్తను వారే వాగులు పోసుకుంటున్నారు.

-ఏడు నెలల నుంచి గుబ్బడి ఫతేపూర్ గ్రామం పై స్పందించని అధికారులు.

-అండర్ డ్రైనేజీ ద్వారా వచ్చే నీటితో కలుషితమవుతున్న బోరు నీరు.

నవాబుపేట్ జూన్ 27 (ప్రజా జ్యోతి) నవాబుపేట్ మండల పరిధిలోని గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో గ్రామ పరిశుభ్రత నిర్లక్ష్యం లో ఏడు నెలలు గడుస్తున్నా అధికారులు స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. స్థానిక గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతి కాలనీ ప్రతి ఇల్లు పరిశుభ్రంగా ఉండాలని ప్రతి గ్రామంలో చెత్త బండిని ఏర్పాటు చేయడం జరిగింది. అయితే గుబ్బడి పత్తేపూర్ గ్రామంలో గత ఏడు నెలల నుంచి చెత్త బండి నిలిచిపోవడంతో ఎవరి చెత్తను వారే వాగులో వెయ్యడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చెత్త బండి

నడిపీయడానికి డ్రైవర్ లేడని సాకులు చెబుతున్నారు తప్ప శాశ్వత పరిష్కారము ఆలోచించడం లేదంటున్నారు అని అన్నారు. ఇంటింటి చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ లో పోయాల్సిన చెత్త బండి ఏడు నెలలుగా నిరూపయోగంగా ఉంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామం మధ్యలో ఉన్న వాగులో చెత్త వేయడం ద్వారా ఆ చెత్త నిండినప్పుడు నిప్పు పెట్టితే ఆ చెత్తలో ఉన్న దుర్వాసన ఇండ్లలో ప్రవేశిస్తుందని దీని ద్వారా అనారోగ్య సమస్యలు కూడా వస్తున్నాయని తెలిపారు. గ్రామంలో ఉన్న అండర్ డ్రైనేజీ నీరు పాఠశాల ప్రక్కన ఉన్నటువంటి బోరులోకి వెళ్లి నీటిని కలుషితం చేయడం జరుగుతుందన్నారు. వర్షం బాగా కురిసినప్పుడు బోరు ప్రక్కన డ్రైనేజీ నీరు చేరడంతో ఆ నీరంతా బోరులోకి వెళ్లి మంచి బోరు నీటిని కలుషితం చేయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత సుమారు నాలుగు రోజుల క్రితం బోరు మోటరు రిపేర్ అయినదని అందులో ఉన్న మోటార్ తీసి తిరిగి మరల బిగించి బోర్ ఆన్ చేస్తే మొత్తం డ్రైనేజీ వాటర్ వస్తుందని అన్నారు. ఈ కలుషితమైన నీటిని తాగితే మనిషికి ఇలాంటి రోగాలు వస్తాయో ఉన్నత స్థాయి అధికారులే గమనించాలని కోరారు. గుబ్బడి పత్తేపూర్ గ్రామం అభివృద్ధిలో రోజురోజుకు దిగజారి పోతుంటే మరి సంబంధిత అధికారులు మాత్రం ఈ గ్రామ అభివృద్ధికి ఎందుకు సహకరించడం లేదో మాకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్య గురించి తెలుసుకొని ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే విధంగా గ్రామ అభివృద్ధికి తోడ్పాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుంది కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

– పదవులు అనుభవించిన సీనియర్లు కష్టకాలంలో పార్టీని విడవడం విచారకరం

– ఉద్యమకారుడు సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు దేవదాస్

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 27(ప్రజా జ్యోతి):

తెలంగాణ ప్రజల 60 ఏళ్ల స్వరాష్ట్ర కల సాధించిన కెసిఆర్ ఎల్లప్పుడూ ప్రజల్లో గుండెల్లో ఉంటాడని తిరిగి బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు దేవదాస్(దాసన్న) అన్నారు.

రాష్ట్రాన్ని సాదించి, అభివృద్ధిలో పరుగులు పెట్టించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును ప్రజలు ఎన్నడూ మర్చిపోరని అన్నారు. గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు నాసన్ పల్లి దేవదాస్(దాసన్న) కెసిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా తన సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా దాసన్న మాట్లాడుతూ కష్ట కాలంలో పలువురు సీనియర్లు పార్టీని వదలి వెళ్లడం విచారకరమన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి,అదికారం పోగానే పార్టీని వీడడం వారి స్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఎవరు పార్టీని వీడిన కెసిఆర్ అంతకు రెట్టింపు నాయకులను తయారు చెయగలరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ లేనిపోని హామీలు గుప్పించి అదికారం లోకి వచ్చిందన్నారు. అత్యంత తక్కువ సమయంలో మూడు నెలల్లోనే ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం ఏదైనా ఉన్నదంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరాశానిస్పృహలకు లోను కాకుండా,ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్ తిరిగి అదికారం లోకి వస్తుందని,కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు నేటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక పాలనను ఎండగడుతూ, ప్రజలలో ఉంటూ పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ కు అండగా నిలబడదాం పార్టీని నిలబెడదామన్నారు. తిరిగి కేసీఆర్ ను ముఖ్యమంత్రిని చేసే వరకు అందరం కంకణబద్ధులం అవుదామన్నారు.

ఆన్-స్పాట్ అడ్మిషన్స్ నూతన తరపు ప్రోగ్రామ్‌ల కోసం కౌన్సెలింగ్

ప్రారంభించిన కెఎల్ హెచ్ జిబిఎస్ కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ

శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి): కెఎల్ హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ కెఎల్ హెచ్ జిబిఎస్ కెఎల్ డీమ్డ్ టు యూనివర్శిటీలు తమ

మేనేజ్‌మెంట్, హ్యూమానిటీస్ మరియు సైన్స్ ప్రోగ్రామ్‌ల కోసం ఆన్-స్పాట్ అడ్మిషన్లు కౌన్సెలింగ్ సెషన్‌లను ప్రారంభించాయి.అడ్మిషన్ల ప్రక్రియను సులభతరం చేయడం విద్యార్థులకు వ్యక్తిగతీకరించిన మార్గదర్శకాలను అందించడం ఈ కౌన్సెలింగ్ లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే అకడమిక్ సెషన్‌లో,అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలను తీర్చడానికి విశ్వవిద్యాలయం కొత్త ప్రోగ్రామ్‌లను ప్రవేశపెడుతోంది.బ్యాంకింగ్ %డ% ఫిన్‌టెక్‌లో ఎంబీఏ వంటివి వీటిలో వున్నాయి.విజయవాడ హైదరాబాద్‌లోని క్యాంపస్‌లలో ఎంబీఏ ఫిన్‌టెక్ మరియు బిబిఎ ఫిన్‌టెక్ ప్రోగ్రామ్‌లు వీటిలో ముఖ్యాంశాలు.ఫిన్‌టెక్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మద్దతుతో బ్యాంకింగ్ %డ% ఫిన్‌టెక్‌లో ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ,ఫైనాన్షియల్ టెక్నాలజీలో అత్యాధునిక విద్యకు సైతం తన నిబద్ధతను వెల్లడిస్తుంది.

విజయవాడ,ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్, తెలంగాణ లోని అత్యాధునిక క్యాంపస్‌లు పరిశోధన, అభివృద్ధి కోసం పరిశ్రమలతో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ అకడమిక్ ఎక్సలెన్స్ స్టూడెంట్-సెంట్రిసిటీకి గొప్ప ప్రచారకర్త.కౌన్సెలింగ్ సెషన్‌లతో సహా చురుకైన కార్యక్రమాల ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.ఇవి విద్యార్థులు తల్లిదండ్రులకు వారి విద్యా ప్రయాణం కెరీర్ మార్గాల గురించి పూర్తి సమాచారం తో నిర్ణయాలు తీసుకునేలా చేస్తుంది.దేశవ్యాప్తంగా విద్యార్థుల నుండి వచ్చిన ఉత్సాహభరితమైన ప్రతిస్పందన మా వినూత్న కార్యక్రమాలు విభిన్న స్ట్రీమ్‌లపై బలమైన ఆసక్తిని వెల్లడిస్తుంది,పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా విద్యా పరిశ్రమ నిపుణుల సహకారంతో నిశితంగా ఇవి రూపొందించబడినవి అని ఆయన వెల్లడించారు.

అత్యుత్తమ పనితీరు అవార్డు.తో మెరిసిన కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్

శేరిలింగంపల్లి,జూన్ 27 (ప్రజాజ్యోతి): ఐఐటి హైదరాబాద్ నిర్వహించిన పిఏఎల్ఎస్ హబ్ ఈవెంట్ వద్ద అత్యుత్తమ ప్రదర్శన అవార్డును అందుకోవడం ద్వారా మహోన్నత విజయాన్ని సాధించినట్లు కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్ వెల్లడించింది.పిఏఎల్ఎస్ కార్యక్రమం కింద వివిధ కార్యక్రమాలలో విద్యార్థులు అధ్యాపకుల అసాధారణ ప్రయత్నాలను అవార్డు ప్రదానోత్సవం సత్కరించింది. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీకి చెందిన కెఎల్‌హెచ్ హైదరాబాద్ తరపున కెఎల్‌హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ ఆకెళ్ల అవార్డును ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డా.బి.ఎస్ మూర్తి నుంచి స్వీకరించారు.కె ఎల్ హెచ్ హైదరాబాద్ దాదాపు 28 ఈవెంట్‌లలో చురుకుగా పాల్గొనడం ద్వారా ఈ గుర్తింపును పొందింది,ఇందులో ఎలక్ట్రికల్ వెహికల్ ఇండస్ట్రీ ఇన్‌సైట్‌లపై వర్క్‌షాప్ నిర్వహించడం సైతం వుంది.దీనికి పార్టనర్ ఇన్‌స్టిట్యూట్‌లలో అపూర్వమైన ప్రశంసలు లభించాయి.కె ఎల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థ సారథి వర్మ మాట్లాడుతూ ఈ గుర్తింపు మా విద్యార్థులలో ఆవిష్కరణ,పరిశ్రమ సంసిద్ధతను పెంపొందించడంలో మా శ్రేష్ఠత, అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం. గ్రాడ్యుయేట్లు కేవలం పార్టిసిపెంట్స్ గా మాత్రమే కాకుండా ప్రపంచ సాంకేతిక రంగంలో నాయకులుగా ఉండే భవిష్యత్తును మా విశ్వవిద్యాలయం ఊహించింది.ఇలాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనటం అనేది ఆధునిక ప్రపంచంలోని సవాళ్లు అవకాశాలను ఎదుర్కొనేందుకు విద్యార్థులు చక్కగా సన్నద్ధమవుతారని నిర్ధారిస్తుంది.ఈ విజయానికి సహకరించిన మా అధ్యాపకులు,విద్యార్థులు మరియు భాగస్వాముల గురించి మేము చాలా గర్విస్తున్నాము మా అద్భుతమైన ఆవిష్కరణల ప్రయాణాన్ని కొనసాగించడానికి ఎదురుచూస్తున్నాము అని అన్నారు.

మంథన్ విద్యార్థుల ఔదార్యం

ప్రభుత్వ పాఠశాలలో తరగతుల నిర్వహణ గ్రంథాలయ ఏర్పాటుకు పుస్తకాల అందజేత

శేరిలింగంపల్లి, జూన్ 27 (ప్రజాజ్యోతి):

'మంథన్' విద్యార్థులు ఔదార్యం ప్రదర్శించారు. ఒక వైపు విద్యనభ్యసిస్తూ.. ఇంకోవైపు సేవా భావంతో అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌లోని గౌలిదొడ్డిలోని కేశవ్ నగర్

ప్రభుత్వ పాఠశాలలో ప్రాజెక్ట్ ప్రజ్ఞా పేరుతో విద్యా వ్యాప్తి కార్యక్రమం చేపట్టారు. కేంబ్రిడ్జ్ బోర్డులోని తొమ్మిదవ తరగతి విద్యార్థులు పది మంది, ఉపాధ్యాయులు ఐదుగురు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, సైన్స్, గణితం, శారీరక విద్య (పీఈ) బోధనపై దృష్టి సారించారు. బోధన అంచనా కోసం ప్రీ, పోస్ట్ సెషన్ పరీక్షలు కూడా నిర్వహించారు.ఎడ్యుకేషన్ ఔట్‌రీచ్ ప్రోగ్రాం నాకు చాలా ఉత్సాహాన్నిచ్చింది. గ్రౌండ్ లెవెల్‌లో పని చేయడం, పిల్లల చదువుకు సహకరించడం నాకు గొప్ప అనుభవం. ఈ సేవలో భాగమైనందుకు సంతోషిస్తున్నాను అని మంథన్ విద్యార్థి చెప్పారు.ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్ సింగ్ మాట్లాడుతూ ఐఎస్పీ మద్దతుతో దీనిని చేపట్టామన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం, సమాజానికి అర్థవంతమైన సహకారాన్ని అందించడం మాకెంతో ఆనందాన్ని కలిగిస్తుందన్నారు.మంథన్ కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనమని,సాధ్యమైనంత వరకు సహకరించమని ప్రోత్సహిస్తున్నానని తెలిపారు.

వ్యవసాయ బడ్జెట్ 64 వేల కోట్లు

– ఆర్థికశాఖకు వ్యవసాయశాఖ ప్రతిపాదనలు.. పంట రుణాల మాఫీకి రూ.31 వేల కోట్లు
– ఒక్కో రైతు కుటుంబానికి 2 లక్షల మాఫ– రైతుభరోసా'కు రూ.23 వేల కోట్లు
– పరిమితి విధించి పథకం అమలు! – పంటల బీమా పథకానికి 3 వేల కోట్లు – రైతు బీమాకు రూ.1,500 కోట్లు!

శంకరపట్నం, జూన్ 27, (ప్రజా జ్యోతి), రైతు సంక్షేమ పథకాలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.64 వేల కోట్ల నిధులు అవసరమవుతాయని వ్యవసాయశాఖ ప్రతిపాదనలు తయారు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న రుణమాఫీ పథకానికి రూ.31 వేల కోట్లు, రైతుభరోసాకు రూ.23 వేల కోట్లు, ఉచిత పంటల బీమా పథకానికి రూ.3 వేల కోట్లు, రైతుల బీమాకు రూ.1,500 కోట్ల నిధులు అవరసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ.500 కోట్లు, ఇతర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు మ్యాచింగ్ గ్రాంటు, ఉద్యోగుల వేతనాలు.. అన్నింటికీ కలిపి మరో రూ.5 వేల కోట్లు అవసరమవుతాయని లెక్కించారు. మొత్తమ్మీద ఏడాదికి రూ.64 వేల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు తయారుచేసి ఆర్థికశాఖకు సమర్పించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక చేపట్టబోయే పథకాల్లో వ్యవసాయశాఖకు సంబంధించినవే కీలకంగా ఉండడం గమనార్హం. ప్రధానంగా రూ.2 లక్షల రుణమాఫీ పథకానికి పెద్ద ఎత్తున నిధులు సమకూర్చాల్సి వస్తోంది. ఇందుకోసం రూ.31 వేల కోట్ల వరకు నిధులు అవసరమవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఇటీవల కేబినెట్ భేటీ తర్వాత రుణమాఫీ లెక్కలు వెల్లడించారు. ఈ క్రమంలో.. వచ్చే బడ్జెట్‌లో రుణమాఫీకి రూ.31 వేల కోట్లకు ప్రతిపాదనలు పెట్టారు.

రైతు భరోసాకూ పెరుగుతున్న బడ్జెట్..

రైతుభరోసా పథకానికి కూడా బడ్జెట్ పెరుగుతోంది. గతంలో రైతుబంధు పథకంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున రెండు పంటలకు కలిపి రూ.10 వేలు ఇచ్చేవారు. ఇప్పుడు రైతుభరోసా పథకంలో ప్రతి సీజన్‌కు రూ.7,500 చొప్పున.. ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఖరీఫ్ సీజన్ నుంచే రైతుభరోసా ప్రారంభమవుతోంది. అయితే ఎకరానికి రూ.5 వేలు పెరుగుతున్న నేపథ్యంలో బడ్జెట్ కూడా పెరుగుతోంది. గతంలో ఏడాదికి రూ.15 వేల కోట్ల నిధులు రైతుబంధుకు పెట్టేవారు. కాంగ్రెస్,ప్రభుత్వం రూ.23 వేల కోట్ల బడ్జెట్‌లో పెడుతున్నట్లు సమాచారం. అయితే ఈ పథకంలో ఇకపై పరిమితి విధించనున్నారు. గతంలో ఎంత భూమి ఉన్నా రైతుబంధు ఇవ్వగా.. ఇప్పుడు కటాఫ్ పెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ఏ ప్రాతిపదికన అనర్హులను తొలగించాలన్న అంశంపై వచ్చే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదేళ్లుగా పంటలబీమా పథకం అమలు కావడంలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రకటించి.. ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన (పీఎం-ఎఫబీవై)లో చేరింది. అయితే మెరుగైన పంటల బీమా అమలుచేసేందుకు కసరత్తు చేస్తోంది. రైతులపై ప్రీమియం భారం వేయకుండా.. ఉచితంగా క్రాప్ ఇన్సురెన్స్ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఇందుకుగాను రూ.3 వేల కోట్లతో ప్రతిపాదనలు తయారు చేసినట్లు సమాచారం. ఇక రైతులకు కూడా రూ.5 లక్షల బీమా పథకం గత ప్రభుత్వ హయాం నుంచి కొనసాగుతోంది. ఎల్ఐసీతో అనుసంధానమై రైతులకు బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. రైతుల తరఫున ప్రీమియం చెల్లించేందుకు బడ్జెట్‌లో రూ.1,500 కోట్లు ప్రతిపాదించడం గమనార్హం. వీటితోపాటు వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి రూ.500 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిసింది.

ఖరీఫ్,సీజన్ నుంచే రూ.500 బోనస్..

ఈ ఖరీఫ్ సీజన్ నుంచే 'బోనస్' పథకాన్ని కూడా ప్రభుత్వం అమలు చేస్తోంది. సన్నరకాలు సాగుచేసిన రైతులకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం వస్తుంది? ఎంత సేకరిస్తారు? అనే దానిని బట్టి నిధులు అవసరమవుతాయి. టన్నుకు రూ.5 వేల చొప్పున.. ఎన్ని టన్నుల ధాన్యం సేకరిస్తే.. అన్ని నిధులు రాష్ట్ర ప్రభుత్వం సన్నాల రైతులకు చెల్లించాల్సి వస్తుంది. ఇదిలా ఉండగా.. డిప్యూటీ సీఎం, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క ఈ నెల 25న వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మ్యాచింగ్ గ్రాంటు ద్వారా వచ్చే పథకాలు, నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటల బీమా పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు, రాబోయే సీజన్‌కు పిలవాల్సిన క్రాప్ ఇన్సురెన్స్ టెండర్లపై చర్చించారు. రైతు సంక్షేమ, వ్యవసాయ పథకాలకు ఇప్పటివరకు చేస్తున్న ఖర్చు, తమ హామీలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో పెరుగుతున్న బడ్జెట్‌పై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగానే వ్యవసాయశాఖ అధికారులు రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థికశాఖకు సమర్పించారు.

బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న చిన్నారి

– ఐపీఎస్ ఆఫీసర్ కల తీర్చిన అధికారులు

శంకరపట్నం, జూన్ 27 (ప్రజా జ్యోతి) ప్రస్తుతం కాలంలో వయసుతో సంబంధం లేకుండా పిల్లలు, పెద్దలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. ముక్కు పచ్చలారని చిన్నారులకు చిన్న వయసులోనే నిండు నూరేళ్ళు నిండిపోతున్నాయి. తాజాగా వారణాసికి చెందిన తొమ్మిదేళ్ల చిన్నారికి సంబంధించిన ఓ హృదయమైన కథ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రణవీర్ భారతి అనే చిన్నారి కి %ఖూ% అధికారి కావాలనేది కల. అయితే ఆ చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ బారిన పడింది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని మహామన క్యాన్సర్ ఆస్పత్రిలో బ్రెయిన్ ట్యూమర్‌కు చికిత్స పొందుతోంది. %ఖూ% అధికారి కావాలనే ఆ చిన్నారి కల తీరింది. %ఖూణ+% జోన్ వారణాసి వారి అధికారిక %శ% హ్యాండిల్‌లో చిన్నారి రణవీర్ భారతి కోరిక నెరవేరిన విషయాన్ని షేర్ చేశారు. 9 ఏళ్ల రణవీర్ భారతి వారణాసిలోని మహామన క్యాన్సర్ హాస్పిటల్‌లో బ్రెయిన్ ట్యూమర్‌కు చికిత్స పొందుతోంది. అటువంటి పరిస్థితిలో భారతి %ఖూ% అధికారి కావాలనే తన కోరికను వ్యక్తం చేసింది. ఆ చిన్నారి కోరిక గురించి పోలీసు అధికారుల వద్దకు తెలిసింది. ఇప్పుడు ఆ చిన్నారి కోరిక నేరవేరడంతో ఆ చిన్నారికి సంబంధించిన ఫోటోలు నెట్టింట్లో షేర్ చేశారు. భారతి ఖాకీ దుస్తులు ధరించి ధరించి క్యాబిన్ లోపల కూర్చుంది. భారతి ఇతర పోలీసు సిబ్బందిని కలిసింది. అంతేకాదు పోలీసులకు షేక్ హ్యాండ్ ఇచ్చి సంతోషంగా గడిపింది ఆ చిన్నారి. ఈ వీడియో గ్రూప్ ఫోటోతో క్లోజ్ అయింది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియో రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. మీరు నా హృదయాన్ని గెలుచుకున్నారు. నేను మనస్పూర్తిగా శిరస్సు వంచి మీకు నమస్కరిస్తున్నాను అని ఒకరు కామెంట్ చేయగా మరొకరు ప్రశంసనీయమైన పని అంటూ వ్యాఖ్యానించారు. చాలా మంచి పని చేశారు అంటూ పోలీసు అధికారులపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు కొందరు.

ప్రతి అంగన్వాడీ విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ పంపిణీకి ఏర్పాట్లు

– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ
– అంగన్వాడీ పిల్లలకు గ్రే కలర్, రెడ్ కలర్ ఏక రూప దుస్తులు

పెద్దపల్లి / సుల్తానాబాద్ జూన్ 27 (ప్రజా జ్యోతి) అంగన్వాడి కేంద్రాలలో ఉన్న విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా మారుస్తు మూడు నుండి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రీ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రతి అంగన్వాడి పిల్లలకు రెండు జతల ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ పిల్లలకు గ్రే కలర్, రెడ్ కలర్ లో ఏక రూప దుస్తులను ప్రభుత్వం డిజైన్ చేసిందని, పెద్దపల్లి జిల్లాకు ముందుగా గ్రే కలర్ యూనిఫామ్ బట్ట చేరిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న 278 అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య అందించడం జరుగుతుందని, వీటిలో 3547 మంది బాలురు, 3263 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. మహిళా స్వశక్తి సంఘాల ద్వారా అంగన్వాడి పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.

గ్రంథాలయంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రతులు అందుబాటులో ఉంచాలి

– సెక్షన్ అధికారుల క్యాబిన్ వద్ద తప్పనిసరిగా ఉద్యోగి పేరు, హోదాతో కూడిన బోర్డు ఏర్పాటు
– సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి / సుల్తానాబాద్ జూన్ 27 (ప్రజా జ్యోతి) సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న గ్రంథాలయం, భోజనశాల గదులు, కలెక్టరేట్ రికార్డు గది, పోస్ట్ ఆఫీస్, ఎన్.ఐ.సి, క్రచ్ సెంటర్, వివిధ ప్రభుత్వ కార్యాలయాలను, రికార్డు రూములను కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో కంప్యూటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ప్రతి ప్రభుత్వ ఉత్తర్వు కాపీ గ్రంథాలయంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. భోజనశాల గదులు, గ్రంథాలయంలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని అన్నారు. సెక్షన్ అధికారుల క్యాబిన్ వద్ద ఉద్యోగి పేరు, హోదాతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కార్యాలయాల్లో ప్రతి ఫైల్ పకడ్బందీగా రికార్డు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలతోనే సింగరేణి పరిరక్షణ

– అన్ని కార్మిక సంఘాలు ఒక్క తాటి పైకి రావాలి
– ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు విశ్వనాథ్

గోదావరిఖని , జూన్ 27 (ప్రజాజ్యోతి) ఐక్య ఉద్యమాలతోనే సింగరేణి పరిరక్షింపబడుతుందని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్ అన్నారు. గురువారం గోదావరిఖని తిలక్ నగర్ ఐఎఫ్టియు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మిక సంఘాలు విడివిడిగా పోరాటాలు చేయడం వల్ల యాజమాన్యం లబ్ధి పొందుతున్నారు .సింగరేణిలో ఎన్నికల పర్వం మొదలైనప్పటి నుంచి కార్మిక సంఘాల మధ్య అనైక్యత పెరిగిందన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం అధికంగా పెరిగిపోవడం, కార్మిక సంఘాలన్నీ ఒక్క తాటి పైకి వచ్చి యాజమాన్యానికి తమ శక్తిని చూపించకపోవడం వల్ల పోరాడి సాధించుకున్న హక్కులను సైతం కాపాడుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. గుర్తింపు సంఘం, ప్రాతినిత్య సంఘం, రిజిస్టర్ కార్మిక సంఘాలు, విప్లవ కార్మిక సంఘాల పేరుతో పోరాటాలు నిర్వహిస్తూ కార్మికులను మాత్రం ఒక్కతాటిపైకి తీసుకువచ్చే ఐక్య కూటమి సింగరేణిలో లేకపోవడం కార్మిక వర్గానికి నష్టం కలుగుతుందని వాపోయారు. గతంలో సింగరేణిలో ఐఎఫ్టియు పాత్ర కీలకంగా ఉన్నప్పటికి కాలక్రమేన అనేక చీలికలకు గురై బలమైన కార్మికోద్యమాలను నిర్మించడం లేదన్నారు. చిన్న,పెద్ద కార్మిక సంఘాలన్నీ భేషజాలకు పోకుండా కార్మిక వర్గ ప్రయోజనాలే లక్ష్యంగా, బొగ్గు బావుల రక్షణే ధ్యేయంగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్మిక సంఘాల తో పాటు కార్మికులు ఐక్య పోరాటాలకు మరోమారు సిద్ధమై సింగరేణి రక్షణ కోసం సమర శీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి దాముక లచ్చయ్య, ఈ ముత్తయ్య బుష్పాక రామచందర్, రవీందర్, ఎల్లయ్య భీమయ్య ఎండి ఖాసిం పాల్గొన్నారు.

నాలుగు రోజులపాటు వర్షాలు పడే అవకాశం



శంకరపట్నం, జూన్ 27 (ప్రజా జ్యోతి) తెలంగాణలో రాబోయే నాలుగు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉందని,ఎపరిశోధన కేంద్రం వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు ఒక ప్రకటనలో తెలిపారు. రోజుకు 10 నుంచి 25 మిల్లీమీటర్ల వర్షం పడుతుందన్నారు. పగటి అత్యధిక ఉష్ణోగ్రతలు 34.2 నుంచి 35.6, రాతి అత్యధిక ఉష్ణోగ్రతలు 25.8 నుంచి 26.4 సెల్సియస్ డిగ్రీలు ఉంటాయన్నారు. వరి సాగు చేసే రైతులు దుక్కులు దున్ని, పచ్చిరొట్ట విత్తనాలు వేసుకోవాలని సూచించారు.

అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా "హౌజ్ ఎలక్షన్స్"

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: భారతదేశంలాంటి ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు చాలా కీలకంగా వ్యవహరిస్తాయని, ఎన్నికల ద్వారానే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలుపర్చగలుతామని మరియు ప్రజలకు కావల్సిన అభివృద్ధి ఫలాలను చాలా సులభంగా అందజేయవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో పాఠశాల హౌజ్ ఎన్నికల నియమవళిని పాటిస్తూ ఏర్పాటు చేసినటువంటి "హౌజ్ ఎలక్షన్స్" ప్రక్రియ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు మరియు ఓట్లు ప్రజాస్వామ్య దేశంలో కీలకంగా వ్యవహరిస్తూందని మరియు ప్రజల మనోభావాలకు దర్పణం అని చెప్పారు. ఎన్నికల వాతావరణం తలపించే విధంగా పాఠశాలలో పోలింగ్ స్టేషన్, పోలింగ్ కేంద్రం, పోలింగ్ ఆఫీసర్, ఓటింగ్ యంత్రం, రిటర్నింగ్ అధికారి, తదితర అంశాలను తెలియపర్చారు. విద్యార్థులకు ప్రాథమిక దశనుండే ఎన్నికల పట్ల అవగాహన కల్పించడానికై మరియు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికై ప్రతి సంవత్సరం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఈ సంవత్సరం సైతం రెట్టింపు ఉత్సాహంతో పాఠశాలలోని వివిధ విభాగాల కెప్టెన్స్, వైస్ కెప్టెన్లకు ఎన్నికల వాతావరణం కల్పించే విధంగా ఎన్నికలు నిర్వహించడం జరిగినదని చెప్పారు. పాఠశాలలోని "తేజస్", "సరస్", "ధృవ" మరియు "లక్ష్య" విభాగాలకు విద్యార్థులకు వేరువేరుగా ఎన్నికల పోటీలను నిర్వహించడం జరిగినదని తెలుపుతూ విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపడానికై మరియు శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికై ప్రత్యేకంగా సామాజిక స్పృహను కల్పించడానికై ఎన్నికలను అట్టహాసంగా నిర్వహించడం జరిగినదని చెప్పారు. ప్రారంభానికి ముందు డావి. నరేందర్ రెడ్డి గారు విద్యార్థులకు ఎన్నికల విశిష్టత, ఓటు హక్కు వినియోగించే తీరు స్పష్టంగా తెలియజేశారు. పాఠశాలలోని "తేజస్", "సరస్", "ధృవ" మరియు "లక్ష్య" విద్యార్థులు నాయకత్వ లక్షణాలను బలపర్చడానికై ప్రత్యేక నాటికను రూపొందించి ప్రదర్శించి సభికులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది ఔత్సాహికులు వారి ఉత్సాహాన్ని ప్రదర్శించి పోటీలో పాల్గని కేటాయించిన గుర్తులను ప్రచారం చేసుకొని ఓట్లను అభ్యర్థించారు. ప్రత్యేకంగా వారు ప్రదర్శించిన "ఓటు విలువైన హక్కు", "ఓటు వేయకపోతే కోల్పోతాం మన హక్కు" నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఓట్లను లెక్కించడం జరుగుతుందని మరియు గెలుపొందినవారికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రమాణ స్వీకారం చేయించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో ఆలస్యమెందుకు: తెలంగాణ, హైకోర్టు

శంకరపట్నం, జూన్ 27 (ప్రజా జ్యోతి) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం. కల్యాణలక్ష్మి చెక్కుల పంపి ణీలో ఆలస్యం ఎందుకు చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి సర్కార్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం చేసింది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్ పంచనివ్వడం లేదని. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతో అధికారులు చెక్కులు పంపిణీ చేయ కుండా ఆపుతున్నారని హైకోర్టులో హుజురాబాద్ నియోజకవర్గ,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. త్వరగా,చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అను మతులు ఇప్పించాలని పాడి,కౌశిక్ రెడ్డి కోర్టును అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారించిన కోర్టు చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని తెలంగాణ ప్రభుత్వ, అధికారులను కోర్టు ప్రశ్నించింది. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎందుకు ఆలస్యమైందో చెప్పాలని అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అడ్వర్టైజ్మెంట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: కరీంనగర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అడ్వర్టైజ్మెంట్ అసోసియేషన్ కరీంనగర్ శాఖ నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. నగరంలోని మినీ పద్మనాయక కల్యాణ మండపంలో అసోసియేషన్ సభ్యులు సమావేశమయ్యారు. అసోసియేషన్ కార్యాచరణపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా దండే జనార్దన్ రెడ్డి, అధ్యక్షులుగా యెలిగేటి కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా గంగుల మహేందర్ రెడ్డి, కోశాధికారిగా కొమిరె మల్లయ్య గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రేణ మల్లయ్య, ఆకుల నాగయ్య, పిచర లక్ష్మణ్ రాజు, సంయుక్త కార్యదర్శులుగా సిరిపురం నాగభూషణం, ముస్కు విద్యాసాగర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కటుకం కేశవ్, బరిగేల ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా ఎన్ లక్ష్మణ్ రావు, జే.సత్యారాజ్, ఎం.కుమార్, యూ. రాజేశం, ఎస్. శ్రీధర్, ఎం. డి. అజిజ్, బి. కనుకయ్య గౌడ్, పీ లో. ప్రవీణ్ కుమార్, ఏ. మునీశ్వర్, ఎం. చక్రపాణిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులంతా నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. మరియు గౌరవ అధ్యక్షులు, అధ్యక్షుల వారిని రాము యాడ్ ఏజెన్సీ రాము గారు సన్మానించడం జరిగింది.

పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొన్న, నల్ల మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్ జూన్ 27 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాలలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి బోనాలు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి హాజరై బోనమెత్తి పెద్దమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో సుభిష్టంగా ఉండాలని వేడుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం,వైస్ ప్రెసిడెంట్ చొప్పరి శ్రీనివాస్,కార్యదర్శి కంకణాల సతీష్, కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్,డైరెక్టర్లు సనవేణి లక్ష్మయ్య, కంకణాల కనకయ్య, భూత గడ్డ కనకయ్య, ఉస్తేం లక్ష్మీనారాయణ, కంకణాల శ్రీనివాస్, పోచవేణి రవి, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్తే%శీ% రవి,సిద్ధ తిరుపతి పురం రమణ, గుర్రాల కిరణ్, మహిళలు యువతి యువకులు ముదిరాజ్ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని ధర్శించుకున్న తీన్మార్ మల్లన్న

మల్లన్న కి శుభకాంక్షలు తెలిపిన తెల్లం వెంకటరావు.

భద్రాచలం, జూన్ 27, ప్రజా జ్యోతి

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం నందు ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టుభద్రుల శాసన మండలి సభ్యుడిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటి సారిగా గురువారము భద్రాచలం శ్రీ

సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకొనడానికి విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. అనంతరం స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మామిడి పుల్లారావు, శ్రీనివాస్, ప్రవీణ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ధరణీ దరఖాస్తుల పరిశీలన వేగవంతం

ఖమ్మం ప్రతినిధి, జూన్ 27 ప్రజా జ్యోతి: జిల్లాలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసినట్లు అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్

లో ధరణి దరఖాస్తుల పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధరణి పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రతిరోజు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి రోజువారి లక్ష్యం ఏర్పరచుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేస్తున్నట్లు తెలిపారు. తహశీల్దార్లు, ఆర్డీవోలు తమ తమ లాగిన్ లో ఉన్న ఫైళ్ల పరిశీలన త్వరితగతిన పూర్తికి ఆదేశాలు ఇచ్చి, రోజువారి పరిష్కార పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. తహశీల్దార్ల పరిశీలన తర్వాత ఆర్డీవోల లాగిన్, అక్కడి నుండి అదనపు కలెక్టర్ లాగిన్ కి వస్తాయని, ఫిజికల్ ఫైళ్ల పరిశీలన చేసి, కలెక్టర్ కు పరిష్కారానికి ఫార్వార్డ్ చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

పట్టపగలే కత్తితో బెదిరించి దారిదోపిడి

మూడు తులాల బంగారు ఆభరణాలు అపహరణ
సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్సై గిరిధర్ రెడ్డి

తిరుమలాయపాలెం, జూన్ 27, ప్రజా జ్యోతి :

పట్టపగలే గుర్తుతెలియని దుండగులు కత్తితో బెదిరించి ఓ రైతు మెడలో నుంచి రెండు తులాల బంగారు చైను ఆరు గ్రాముల ఉంగరం బలవంతంగా బెదిరించి లాక్కొని పారిపోయిన సంఘటన గురువారం జరిగింది పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండల కేంద్రమైన తిరుమలాయపాలెం గ్రామానికి

చెందిన కొండ బాల బాబురావు గురువారం మధ్యాహ్నం సుమారు రెండున్నర గంటల సమయంలో తిరుమలాయపాలెం ఊరు సమీపంలో ఉన్న తన పామాయిల్ తోటకు వెళ్లి మొక్కలకు విద్యుత్ మోటార్ ద్వారా నీళ్లు పెట్టి తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో మోటార్ సైకిల్ వద్దకు వస్తుండగా చెట్ల పొదల్లో మాటు వేసి ఉన్న ఇద్దరు అగాంతకులు ముఖాలకు మాస్కులు ధరించి చేతులకు బ్లౌజులు పెట్టుకొని కత్తులు కర్రలతో వచ్చి అతని బెదిరించి మెడలో ఉన్న రెండు తులాల బంగారు చైన్ లాక్కొని చేతికి ఉన్న సుమారు 6 గ్రాముల ఉంగరం ఎత్తుకెళ్లారు తన చేతిలో ఉన్న సెల్ ఫోన్ గుంజుకొని సుమారు 15 మీటర్ల దూరంలో ముళ్ళ పొదలు విసిరేసి అగాంతకులు పరారయ్యారు దీంతో బాధితుడు కొండబాల బాబురావు వెంటనే తన కుటుంబ సభ్యులకి సమాచారం ఇవ్వటంతో వారు స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వటంతో స్థానిక ఎస్సై గిరిధర్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు బాధితులు కొండబాల బాబురావు ద్వారా ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అతి త్వరలోనే నిందితులను గుర్తిస్తామని రైతులైన వ్యాపారులైన మహిళలైన బంగారు ఆభరణాలు ధరించి నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లకూడదని అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై బైరెడ్డి గిరిధర్ రెడ్డి కోరారు.

నిరుపేద మరకాల లక్ష్మి మూడు ఉద్యోగాలు సాధించింది

చింతకాని జూన్ 27. ప్రజా జ్యోతి:

మండల పరిధిలో చింతకాని ఎమ్మార్వో ఆఫీస్ కాలనీకి చెందిన మరకాల లక్ష్మి అనే యువతి ఇటీవల వెలువడిన గురుకుల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో పిజిటి, టిజిటి, మరియు లైబ్రరీనిగా 1:2నిష్పత్తిలో ఉద్యోగాలు సాధించింది అంతేకాకుండా గురుకుల టిజిటి మరియు పిజిటి లో 1:1 నిష్పత్తిలో క్వాలిఫై అయినట్లు ఆమె తెలిపారు టిజిటి లో జాబ్ వచ్చినట్లు ఆమె తెలిపారు నిరుపేద కుటుంబంలో పుట్టి నాకు వివాహం చేసుకున్నాక నా యొక్క భర్త అత్తమామలు నన్ను పోటీ పోటీ పరీక్షలు రాసేందుకు ప్రోత్సహించినారు నన్ను ప్రోత్సహించిన నా కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారు ప్రోత్సాహం వలన ఈరోజు నేను ఉద్యోగాలు సంపాదించాలని ఆమె తెలిపారు ప్రస్తుతం ఆమె లచ్చగూడెం కస్తూర్బా బాలికల పాఠశాలలో ఇంగ్లీష్ సిఆర్టిగా విధులు నిర్వహిస్తూనే ఈ ఉద్యోగాలకు ప్రిపేర్ కావడం జరిగిందని ఆమె తెలిపారు

జిల్లా అభివృద్ధికి సహకరించండి..

పారిశ్రామిక పురోభివృద్ధికి తోడ్పాటివ్వండి...
మౌళిక సదుపాయల, మానవ వనరుల అభివృద్ధి మీ బాధ్యతే ..
ఎంఎల్ఎ కూనంనేని..

కొత్తగూడెం, జూన్ 27, ప్రజాజ్యోతి :

భద్రాద్రి కొత్తగూడెం ఎంతో చైతన్య వంతమైన జిల్లా అని, ఈ జిల్లాని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేసి సహకరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు.

కొత్తగూడెంలో రూ.128.48 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ గత పాలకుల చేతిలో ఘోరంగా దెబ్బతిన్న ప్రజలు ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏరికోరి తెచ్చుకున్నారని, ఈ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు కోర్కెల మేరకు పనిచేయాలని కోరారు. జిల్లా అన్ని రంగాల్లో పూర్తిగా అభివృద్ధి పథంలో నడవాలంటే ప్రభుత్వం చొరవ చూపి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాల్సిన వసరం ఉందన్నారు. కొత్తగూడెం-పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతు కార్పోరేషన్ ఏర్పాటు

చేయాలని, ఇలా చేయడం ద్వారా ప్రజలు మేలు చేకూరడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. పాల్వంచ కేంద్రంలో 800 మె.వాట్ల విద్యుత్ ఉత్పత్తిని ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం, పాల్వంచలలో నెలకొన్న సర్వే నెంబర్ల సమస్యకు పరిష్కారం చూపాలని, సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెంకు ఎలాంటి ఉపయోగం లేదని, దీనిని ఇరిగేషన్ మంత్రికి కూడా వివరించామని, ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలలు ఈ జిల్లాలోని భూములను కూడా తడిపేందుకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయాలని, దీనిపై తమకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. అదే విధంగా సింగరేణి బొగ్గు గనులు, అనేక పరిశ్రమలు ఉన్న ఈ జిల్లాలో ఐటి హజ్ అవసరం ఎంతైనా ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకోవాలని, ఐటి హాబ్ ఏర్పాటుకు సింగరేణితో చర్చిస్తే సమస్య తీరుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి రోడ్ల సమస్యలు తీరడం లేదని, బైపాస్ రోడ్లు ఏర్పాటు చేయం ద్వారా పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీరుతుందని, ప్రస్తుతం చిన్నపాటి ట్రాఫిక్ సమస్య తలెత్తినా గంటలకొద్దీ వాహనాలు నిలిచిపోతున్నాయని, వేదికపై ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, ఆర్అండ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ప్రజలకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని, మానవ వనరుల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. దీంతో స్పందించిన భట్టి అన్ని విధాలుగా, అన్నిరంగాల్లో ఈ జిల్లా ముందంజలో ఉండే విధంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎలు డా.తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లాపరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పలువురు స్థానిక సంస్థల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం ముంపు ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన పొంగులేటి

భద్రాచలం, 27 జూన్, ప్రజాజ్యోతి:

బడుగు బలహీన వర్గాల ప్రజలు మరియు రైతన్నలు యువత ఆడబిడ్డలు అందర్నీ దృష్టిలో ఉంచుకొని వారికి అన్ని విధాల సహకరించి ప్రభుత్వం తరఫున విడుదలయ్యే అన్ని సంక్షేమ పథకాలు అందించి వారిని అభివృద్ధిలో తీసుకురావడానికి

ఇందిరమ్మ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ పంచాయతీరాజ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం నాడు భద్రాచలంలోని గోదావరి వరదలు ముంపునకు గురి అయ్యే గ్రామాలను వరద తాకిడికి గురికాకుండా నూతనంగా నిర్మిస్తున్న కూనవరం రోడ్డులోని కరకట్ట ప్రదేశాలను ఆయన పరిశీలించారు.

గోదావరి వరదల ప్రభావం ఎంత మేరకు వస్తే గ్రామాలు ముంపునకు గురి అవుతాయని సంబంధిత సీఈని అడిగి తెలుసుకుని 33 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న కరకట్ట ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గోదావరి వరదల వలన ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు వరదల వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని దృష్టిలో పెట్టుకొని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. వచ్చే సంవత్సరం ఆగస్టు నాటికి పూర్తి స్థాయిలో కరకట్ట నిర్మాణం పూర్తి చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఉన్న హయాంలో సీతారామయ్య ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడం జరిగిందని ప్రాజెక్టు నిర్మాణానికి 24 కోట్లు శాంక్షన్ చేయడం జరిగిందని సుమారు రెండు లక్షల 70 వేల ఎకరాలకు నీరందించడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన ఆ ప్రాజెక్టుని పూర్తిస్థాయిలో నిర్మాణం చేయకుండా కాలయాపన చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల వ్యవధిలో మూడు నెలలు ఎంపీ ఎలక్షన్ల కోడ్ ఉన్నందువలన పనులు చేయలేకపోయామని ప్రస్తుతానికి బీద ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా ఈరోజు సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించడానికి ట్రయల్ రన్ ప్రారంభించామని అది విజయవంతం అయిందని దాదాపు 15 క్యూసెక్కుల నీరు విడుదల చేయనున్నామని ఆయన అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో

మొత్తం నాలుగు పంపుల ద్వారా 104 కిలో మీటర్లు నీటి సరఫరాకు ప్రధాన కాలువలు పూర్తి చేశామని ఈ కాలువకు ఏంకూరు వద్ద నాగార్జునసాగర్ కాలువకు అనుసంధానం చేయనున్నామని తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 1.20 లక్షల ఎకరాలకు మొదటి విడతగా సాగునీరు అందించినట్లు తెలిపారు. వచ్చే మూడు సంవత్సరాలలో విడుదలవారీగా సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తిచేసి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆరు పాయింట్ 74 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఆయన అన్నారు. అనంతరం గోదావరి కరకట్ట పక్కన ఉన్న విస్తా కాంప్లెక్స్ దగ్గరలోని పంపింగ్ స్లోయిస్ పాయింట్ను పరిశీలించి వరద ఎక్కువైనప్పుడు ఎన్ని క్యూసెక్కుల నీరు దీని ద్వారా గోదావరి సంబంధిత సీ అని అడిగి తెలుసుకుని ఇక్కడ పర్మినెంట్గా పంపిణీ ఏర్పాటు చేయాలని గేట్లు కూడా నిర్మాణం చేపట్టాలని వర్షాకాలం పోయిన తర్వాత దీనికి సంబంధించిన పనులు ప్రారంభించాలని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు గోదావరి వరదలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా అధికారులు సూచించిన ప్రకారము వరద తాకిడి రాకముందే అధికారులు చూపిన ప్రదేశాలకు చేరుకోవాలని తప్పకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, అశ్వరావు పేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, సి ఈ శ్రీనివాసరావు, ఈ ఈ రాంప్రసాద్, డి ఈ మస్తాన్రావు, ఏఈ వెంకటేశ్వరరావు, వివిధ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల కొనుగోళ్లను కాంగ్రెస్ పార్టీ వెంటనే నిలిపేయాలి: ఎంపీ రవిచంద్ర

సింగరేణి తెలంగాణ కొంగు బంగారం, దీన్ని ప్రైవేటుపరం కానివ్వం
పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకానికి జాతీయ హోదా ఇవ్వాలి
ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి
బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలి

ఖమ్మం ప్రతినిధి, జూన్ 27 ప్రజా జ్యోతి: తమ బీఆర్ఎస్ నుంచి గెల్చిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ కొనుగోలు చేయడం చేయడం తీవ్ర అభ్యంతరకరమని, ఇటువంటి అప్రజాస్వామిక పద్ధతులకు వెంటనే స్వస్తి చెప్పాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించమని, అందుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని మేనిఫెస్టోలో పేర్కొని, దానికి విరుద్ధంగా వ్యవహరించడం ఆక్షేపణీయమన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,సహచర ఎంపీ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డితో కలిసి పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఢిల్లీలో

విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకానికి జాతీయ హోదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణి తెలంగాణ కొంగు బంగారం అని, తమ రాష్ట్రానికిదే గొప్ప ఆదాయవనరు అని,దీన్ని ప్రైవేటుపరం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.దీన్ని ప్రైవేటుపరం చేయాలనే ఆలోచనలు, కుట్రలను తమ నాయకులు కేసీఆర్ గారు భగ్నం చేశారని, ఈ గనుల పరిరక్షణకు పోరాడామని, అవసరమయితే ఇక ముందు కూడా పోరాడుతామన్నారు. గనుల మంత్రిగా ఉన్న తెలంగాణ బిడ్డ కిషన్ రెడ్డి తగు చొరవ తీసుకుని బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపీ రవిచంద్ర కోరారు. బయ్యారం, పక్కనే ఛత్తీస్గఢ్ రాష్ట్రం బైలదిల్లలో సమృద్ధిగా ఉన్న ఇనుప ఖనిజాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉక్కు కర్మాగారం నెలకొల్పితే యువతకు ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని, తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి, బండి సంజయ్, రామ్మోహన్ నాయుడు, చంద్రశేఖర రావులకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యారంగాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలి

అంతరాలు లేని సమాజాన్ని నిర్మించాలి: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
ఘనంగా ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి సన్మాన కార్యక్రమం

మధిర జూన్ 27 ప్రజా జ్యోతి

టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాయపట్నం

నందు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కస్తూరిబాయి పదవీ విరమణ సందర్భంగా స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి నాగూర్ పలీ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కస్తూరిబాయి సేవలను కొనియాడారు. చదువు ద్వారా సమాజంలో మార్పు వస్తుందని, అంతరాలు తొలగిపోతాయని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని తెలియజేశారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి అంతరాలు లేని విద్య అందరికీ అందించాలని కోరారు. విద్య ర్యాంకుల కోసం కాదని మంచి సమాజాన్ని నిర్మించాలని తెలియజేశారు. అందరూ ఒక దగ్గర చదువుకోవాలని, చదువులో అంతరాలు పోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకునేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కస్తూరిబాయి 35 సంవత్సరాల పాటు అనేక వందల మంది విద్యార్థులను తీర్చిదిద్దారని వీరిని స్ఫూర్తిగా తీసుకుని పనిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ బడులలో కెజి తరగతులు ప్రారంభించాలి. సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని, మిగిలిన ఖాళీలకు పదోన్నతులు నిర్వహించాలని , పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చావాదుర్గాభవాని , జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, ఆంజనేయులు, వీరబాబు, నాగేశ్వరరావు, మీరాఖాన్, సాంబయ్య, రమాదేవి, అరుణ, యంఇఓ ప్రభాకర్, వినోదరావు, వీరయ్య, , కోటేశ్వరరావు, ప్రీతం, రామకృష్ణ, పొన్నం వెంకటేశ్వరరావు, శీలం నరసింహారావు, తదితర యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు పలువురు ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మం టౌన్, జూన్ 27 ప్రజా జ్యోతి: నేడు కూసుమంచి మండలం పాలేరులోని బి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్లో చేపట్టే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర యువజన సర్వీసులు, టిజి ఎస్ టిఇపి, హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10.00 గంటల నుండి జాబ్ మేళా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. ఫార్మా, ఐటి, మార్కెటింగ్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, కాల్ సెంటర్, డాటా ఎంట్రీ ఆపరేటర్, అడ్మినిస్ట్రేషన్, రియల్ ఎస్టేట్,

రిటైల్, హౌజ్ కీపింగ్, స్టోర్ మేనేజర్, డెలివరీ బాయ్, వెల్డర్, ఫిట్టర్, చెఫ్, డ్రైవర్ మున్నగు విభాగాల్లో ఏమీ చదువుకొనని వారు మొదలుకొని పీజీ అర్హతలు కలిగిన యువతీ యువకులు ఇట్టి జాబ్ మేళా లో పాల్గొనవచ్చని ఆయన అన్నారు. ప్రాముఖ్యత జలిగిన 65 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని, నిరుద్యోగ యువత ఉపాధికి ఇది సువర్ణావకాశమని అదనపు కలెక్టర్ తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు **https://forms.gle/aWH1uo5poS6RrT3D** 6 లింక్ ద్వారా కాని లేదా క్రింద ఫోటోలోని క్యూఆర్ కోడ్ ను కానీ స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు హెల్ప్ లైన్ నెంబర్లు 8886711991, 9642333668 లను సంప్రదించాలని అదనపు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

మాదకద్రవ్యాల నిర్మూలనకై ర్యాలి
కారేపల్లి సిఐ బి.తిరుపతిరెడ్డి

కారేపల్లి జూన్ 27 ప్రజా జ్యోతి:

మాదకద్రవ్యాలను నియంత్రించి,యువత చేడు వ్యసనాల బారి నుంచి రక్షించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి, తహసిల్దార్ సోనబోయిన సంపత్ కుమార్ లు అన్నారు.బుధవారం ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక పోలీస్ స్టేషన్ నుండి సినిమా హాల్ మెయిన్ రోడ్ మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది.బస్టాండ్ సెంటర్లో విద్యార్థులు మానవహారం

నిర్వహించి, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల సామాజిక,మానసిక,శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు.అందుకే దేశభవిష్యత్తును కుంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికడదామన్నారు.ప్రతి ఏటా జూన్ 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాలు అమ్మకాలు లేదా వినియోగించిన వారి గురించి సమాచారం ఇచ్చి డ్రగ్స్ నివారణలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మాదకద్రవ్యాలు అమ్మకాలు,వినియోగించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై ఎన్ రాజారాం,ఎక్సైజ్ ఎస్సై.వసంత,మండల వైద్యాధికారి సురేష్,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ మీటకోటి సింహాచలం,నాయకులు తలారి చంద్ర ప్రకాష్,అడపా పుల్లారావు,పోలీసు సిబ్బంది రమేష్,వెంకన్న,శంకర్,శివ,నరేందర్,శంకర్,ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ పార్థసారథి, కానిస్టేబుళ్లు జాన్ పాషా,మదార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మురికి కాలువను తలపిస్తున్న పంట కాలవ

కోదాడ టౌన్ జూన్ 27 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణం కొమరబండ 11వ వార్డులో దాదాపుగా 200 ఎకరాల వ్యవసాయ సాగుకు సంబంధించిన నీరు కొమరబండ చెరువు నుంచి పంట కాలువ ద్వారా నీరు చేరాల్సి ఉంది ఇరిగేషన్

అధికారుల నిర్లక్ష్యం కారణంగా అది ఇప్పుడు మురికి కాలువగా మారి రైతుల పాలిట శాపంగా మారింది ఇరిగేషన్ అధికారుల కు ఎన్ని సార్లు రైతులు గోడు విన్నవించుకున్నా అధికారులు స్పందించడం లేదు ఇప్పుడు పంటలు వేసే సమయం నీరులేక భూములు ఎండిపోతున్నవి వెంటనే అధికారులు స్పందించి కాలువను శుభ్రం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు కార్యక్రమంలో సామాజిక కార్యకర్త గోవింద నవీన్ మరియు రైతులు. పెద్ద మాల జోజీ పాల్గొన్నారు.

పిసిసి చీఫ్ కోసం కాంగ్రెస్ కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు. ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్‌ను లోక్‌సభభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను పునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మరోవైపు తెలంగాణ పీసీసీ చీఫ్ ఎన్నికపై అధిష్టానం కసరత్తు పూర్తి చేసిందని తెలుస్తోంది. ముఖ్య నాయకులను అందుబాటులో ఉండాలని ఏఐసీసీ ఆదేశించింది. రాత్రి 8 గంటలకు ముఖ్య నాయకులతో సీఎం రేవంత్.. ఇంఛార్జి దీపా దాస్ మూన్షి సమావేశం అవుతారు. ఆ తర్వాత ప్రకటన ఉంటుంది. ఇప్పటికే ఆశావహులు తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. పార్లమెంట్ హాల్‌లో సోనియాగాంధీని వర్కింగ్ ప్రెసిడెంట్

మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ కలిసి చర్చించారు. తమ పేర్లను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ పార్టీని గెలిపించారు. ఆయనకు సీఎం పదవి వచ్చింది. ఇక పార్టీ బాధ్యతల నుంచి ఆయనను తప్పించి వేరే వారికి ఇస్తారని చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ అది ప్రచారంగానే ఉంది. లోక్ సభ ఎన్నికలు అయిపోయాయి. ఈ నెల 27వ తేదీతో అంటే గురువారంతోనే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడై 3 సంవత్సరాలు పూర్తి అవుతోంది. కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పీసీసీ చీఫ్ పదవికాలం 3 సంవత్సరాలు. ఆ తర్వాత కొత్త వారిని నియమించాల్సి ఉంటుంది. లేదా పొడిగించవచ్చు. అయితే, సీఎంగా, పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ పోస్టును మరొక నేతకు కేటాయించాలని అధిష్టానాన్ని కోరారు. నిజానికి అసెంబ్లీ ఎన్నికలు పూర్తవ్వగానే తెలంగాణ కాంగ్రెస్ కు కొత్త బాస్ వస్తారని అంతా ఊహించారు. కానీ లోక్ సభ ఎన్నికలు వెంటనే ఉండటంతో రేవంత్ రెడ్డినే అధిష్టానం కొనసాగించేసింది. దీంతో ఇప్పుడు మార్పు అనివార్యం కాగా, రేవంత్ రెడ్డి కూడా సామాజిక న్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని, కొత్త పీసీసీ చీఫ్ నిర్ణయంపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ కోరారు. బీసీ లేదా ఎస్సీ సామాజికవర్గ నేతకు పీసీసీ దక్కే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు పీసీసీ చీఫ్ ఆశావహుల్లో ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గం నుంచి సంపత్ కుమార్, ఎస్టీ సామాజిక వర్గం నుంచి సీతక్క, బలరాం నాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. రేవంత్ ఛాయిస్ గా మంత్రి సీతక్క పేరు తెర మీదకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. గిరిజన మహిళకు పీసీసీ పగ్గాలు అప్పగించటం ద్వారా సానుకూలత పెరిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేస్తున్నారు. మరోవైపు పార్టీ జాతీయ స్థాయి పోస్టులుసైతం తెలంగాణ నేతలకు దక్కే అవకాశం ఉంది. సిడబ్ల్యూసీ, జనరల్ సెక్రటరీ, సెక్రటరీ పోస్టులకోసం నేతలు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

–గురుకులాల్లో స్పెషల్ కోటా ఇవ్వాలి –ప్రభుత్వం వెంటనే సర్క్యులర్ జారీ చేయాలి
–విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి.

హైదరాబాద్ బ్యూరో,జూన్ 27:
రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బి. రాజశేఖర్, కార్యదర్శులు బి. జగదీశ్వర్,గంధ్ర నవీన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ్ కుమార్, ఎం.రమేష్ తదితరులు గురువారం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇటు ప్రభుత్వానికి,అటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేది.. క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ప్రజలతో ఉంటూ సర్వీసు చేస్తున్న వారి జాబితాలో జర్నలిస్టులు ప్రధానంగా ఉన్నారని అన్నారు. రాష్ట్ర కేంద్రంతో పాటు జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేసే జర్నలిస్టులకు తక్కువ జీతాలు ఉండటంతో ఆర్థిక సమస్యలతో జీవనం సాగిస్తున్నారని ఫెడరేషన్ నేతలు వివరించారు.
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యను అందిస్తోందని, అయితే తమ జర్నలిస్టుల పిల్లలకు ఈ గురుకులాల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని విజ్ఞప్తి వారు కోరారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా ప్రభుత్వం నుంచి సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి

చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వం తరపున తమవంతు సహకారం అందించాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలని సంఘం నాయకులు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కోరారు. గురుకుల విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ప్రత్యేక కోటా ద్వారా సీట్లు కేటాయించాలని కోరారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందించారు.

రాహుల్ ఇచ్చిన హామీమేరకు రుణమాఫీ

మొదటిపేజీ తరువాయి..

భాజపాను కేసీఆర్ గెలిపించారు. కంచుకోట గా చెప్పుకొనే మెదక్‌లో భారాస మూడో స్థానంలో నిలిచింది. సిరిసిల్ల, సిద్దిపేటలో భాజపాకు అన్ని ఓట్లు పడ్డాయంటే అర్థమేంటని ప్రశ్నించారు. ఇన్నాళ్లూ ఎమ్మెల్యేలను దగ్గరకు రానివ్వని కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ తలుపులు తెరిచారు. రాష్ట్రావతరణ దినోత్సవాలకు కేసీఆర్‌ను ఆహ్వానించాం. అక్కడ మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కోరింది భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డే. విచారణ కమిషన్ కేసీఆర్‌కు లేఖ రాయగానే విచారణ ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రావతరణ వేడుకల్లో విపక్ష నేత మాట్లాడే సంప్రదాయం ఉందా?గతంలో మాకు కనీసం ఆహ్వానం కూడా లేదని రేవంత్‌రెడ్డి అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చేరికతో గందరగోళం నెలకొందని,ఇప్పుడు అంతా సర్దుకుందని.. పరిస్థితి చక్కబడిందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఇంకా ఖరారు కాలేదని సీఎం తెలిపారు. విద్యాశాఖ తన పరిధిలోనే ఉందని, అన్ని పరీక్షలు సవ్యంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. శాఖలకు మంత్రులు లేరనడం సరికాదన్నారు. మంత్రులు నిరంతరం సమీక్షలు చేస్తున్నారని, జీవన్‌రెడ్డి వల్ల కాంగ్రెస్‌కు నష్టం జరగాలని.. గుంట నక్కలు ఎదురు చూస్తున్నాయని, ప్రత్యర్థుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీవన్‌రెడ్డి అలక అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవాలని ప్రతిపక్షాలు చూశాయి. కాంగ్రెస్ పట్ల ఆయనకున్న నిబద్ధత వారికి అర్థం కాదు. సీనియర్ నేత అయిన ఆయన సేవలను పార్టీ వినియోగించుకుంటుంది. పీసీసీ అధ్యక్షుడి పదవీ కాలం మూడేళ్లు. కొత్త అధ్యక్షుడిని నియమించమని అధిష్ఠానానికి ఇదివరకే చెప్పాను. మంత్రివర్గ విస్తరణ గురించి ఎక్కువగా ప్రచారం చేస్తున్నారు. అన్ని శాఖలకు సమర్థమైన మంత్రులు ఉన్నారు. విద్యాశాఖ నా పరిధిలోనే ఉంది. ఇప్పటివరకు అన్ని పరీక్షలు సవ్యంగానే నిర్వహించాం. నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. కేసీఆర్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేసి మంత్రులను నియమించకపోయినా ఆనాడు మీడియా ప్రశ్నించలేదు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం. బడ్జెట్‌లో నిధుల కోసం కేంద్ర మంత్రులను కలుస్తున్నాం. త్వరలో ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రిని కలుస్తాం. ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధే మా ధ్యేయం. తెలంగాణ ప్రజలకు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయబోతున్నాం. ఆనాడు సోనియా గాంధీ తెలంగాణ ఇస్తానని చెప్పి ఆ వాగ్దానాన్ని నెరవేర్చారు. రాష్ట్రంలో ఎలాంటి ఘటనలు జరగకుండా ఎన్నికలు పూర్తయ్యాయి. దానిపై విమర్శించడానికి భారాసకు అవకాశం లేకుండా పోయింది. శాంతిభద్రతలను కాపాడుకుంటూ ముందుకు వెళ్తున్నాం. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి సమస్యలు లేవు. ఏమైనా ఉంటే పరిష్కరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాం. ఫామ్ హౌస్‌లో పడుకోవడానికి తాను కేసీఆర్‌ని కాదని, క్యాలెండర్ డేట్ ప్రకారం నిర్దిష్టంగా ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యాశాఖ మీద అనేక రివ్యూలు చేశామని, ఏ ఒక్క శాఖ ఖాళీగా లేదని అన్ని శాఖలకు మంత్రులు ఉన్నారని, సమర్థవంతంగా పని చేస్తున్నారని చెప్పారు. కేంద్రంలో అన్ని శాఖల మంత్రులను కలుస్తున్నామని, బీజేపీ పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు కూడా కేంద్రాన్ని కలవలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌కు ఓట్లు వేయకపోతే ప్రజల తప్పు అన్నట్టు కెసిఆర్ మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి వేయించారని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కులగొట్టాలని చూస్తున్నారంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసుకొని కేంద్రం నుంచి రావాల్సిన అంశాలు...పక్క రాష్ట్రంతో సంబంధాలు కొనసాగిస్తామని, రోజుకు 18 గంటలు పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యుత్‌పై కమిషన్ తాము ప్రతిపాదించలేదని.. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీలో డిమాండ్ చేశారని, దీంతో రిటైర్డ్ జడ్జితో విచారణకు ఆదేశించామన్నారు. వాళ్లు కమిషన్ అడిగారు.. మేము కమిషన్ వేశామని.. కేసీఆర్ తన వాదనను కమిషన్ ముందు వినిపించుకునే అవకాశం వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో నర్సింగ్ అధికారుల కీలక పాత్ర

నర్సింగ్ అధికారుల సమస్యల పరిష్కరానికి ప్రభుత్వంపై ఒత్తిడి
– టిజెఎస్ అధ్యక్షులు ప్రో. కోదండరాం

హైదరాబాద్ బ్యూరో,జూన్ 27:
ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం మరియు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో నర్సింగ్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, అనేక సమస్యలతో సతమతమౌతున్న నర్సింగ్ అధికారుల సమస్యల

పరిష్కరానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవస్తానని టిజెఎస్ అధ్యక్షులు ప్రో. కోదండరాం పేర్కొన్నారు. హైదరాబాద్, నాంపల్లి, తెలుగు యూనివర్సిటీ, ఆడిటోరియం లో గురువారం తెలంగాణ నర్సింగ్ అధికారుల సంఘం రాష్ట్ర సదస్సు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవి కిరణ్ పవ్వడి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. శివ సాయి కృష్ణ స్వాగతం పలుకగా, ప్రో. కోదండరాం ముఖ్యఅతిథిగా, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. నాగన్న గౌడ్, సంఘం సలహాదారు బి. వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సదస్సునుద్దేశించి ప్రో. కోదండరాం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నర్సింగ్ అధికారుల సమస్యల పట్ల ఉదాసీన వైఖరి ప్రదర్శించిందని నర్సింగ్ ఉద్యోగుల బదిలీలలో స్థానికత పాటించలేదని, డీఏ, పిఆర్సి పెంపును పట్టించుకోలేదని, ఆసుపత్రులలో కనీసం నర్సింగ్ ఉద్యోగులకు దుస్తులు మార్చుకునే గది, త్రాగు నీరు, వాష్‌రూమ్‌లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. నర్సింగ్ అధికారులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను ముఖ్యంగా జి.ఓ.నెంబర్ 317 ద్వారా స్థానికత కోల్పోయిన నర్సింగ్ ఉద్యోగులకు న్యాయం మరియు జాతీయ వైద్య మండలి నిబంధనల మేరకు ప్రతి 100 పడకల ఆసుపత్రిలో 5 మంది హెడ్ నర్సుల నియామకానికి సంబంధించి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తానని ప్రో. కోదండరాం హామీ ఇచ్చారు. వై. నాగన్న గౌడ్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి ఒక కళ మరియు సైన్స్ అలాగే మానవతా సేవ అని, అనారోగ్యం నుండి కోలుకోవడానికి మరియు సరైన ఆరోగ్యం మరియు జీవన నాణ్యతను నిర్వహించడానికి ప్రజలకు సహాయపడుతుందని తెలిపారు. అవసరమైన వైద్య సేవలను అందించే ఆరోగ్య సంరక్షణ అధికారుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడివుందన్నారు. రాష్ట్ర ప్రజలకు సమర్థవంతమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి "ఆరోగ్యకరమైన తెలంగాణ" నిర్మాణంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 7,000 మంది నర్సింగ్ అధికారులను నియమించిందని గుర్తు చేసారు. సంఘం ఐక్యతతో ఉంటేనే హక్కులు సాధించబడుతాయని, ఆరోగ్య సంరక్షణ ప్రదాతలైన నర్సింగ్ అధికారులు సమస్యలపై వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ను కలసి పరిష్కరానికి కృషి చేస్తానని వై. నాగన్న గౌడ్ చెప్పారు. ఈ సదస్సులో తెలంగాణ నర్సింగ్ అధికారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి. కవిత, ఉపాధ్యక్షులు ఎస్. సుజీవన్, కె. విజయేశ్కాంత్, ఈ. స్వాతి, సహాయ కార్యదర్శులు ఎండి. సలావుద్దీన్, కె. రామ నాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శులు జి. నరేంద్ర రాజన్, కె. వినోద్, కోశాధికారి జి. నరేష్, నేతలు రాజేందర్ రెడ్డి, నంద కుమార్, మొగిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిని ప్రైవేటీకరించేందుకు బొగ్గుగనుల వేలం

మొదటిపేజీ తరువాయి..

అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అందుకే సింగరేణికి బొగ్గు గనులు కేటాయించకుండా నష్టాల్లోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆ తర్వాత సింగరేణి నష్టాల్లో ఉందంటూ పెట్టుబడుల ఉపసంహరణ కోసం రంగం సిద్ధం చేస్తున్నారని విమర్శించారు. అయితే కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కై సింగరేణి గనులను అమ్మకానికి పెట్టిన విషయం.. ప్రతి సింగరేణి కార్మికుని అర్థమవుతోందన్నారు. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో జరిగిన సకల జనుల సమ్మె కారణంగా సింగరేణి ప్రాధాన్యతను దేశం గుర్తించిందని చెప్పారు. ఈ సమ్మె జరిగిన సమయంలో.. దక్షిణాది రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతమే మన పార్టీ విధానమని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఉద్యమ కాలంలోనే కాదు.. అనంతర ప్రభుత్వంలో ఉన్నప్పుడు సైతం తమది ఇదే విధానమన్నారు. అందుకే ప్రైవేటు కంపెనీల ఒత్తిడులను పక్కన పెట్టి... రైతు బీమాను ఎల్ఐసీ ఇచ్చామని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతలను సైతం బీహెచ్ఈఎల్‌కి

అప్పగించామని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ బొగ్గు గనులను వేలం వేయకుండా ఆపగలిగారన్నారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రెండు బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు కేటాయించినప్పటికీ.. తట్టెడు తెలంగాణ బొగ్గును ఎత్తకుండా విజయవంతంగా అడ్డుకున్నామని కేటీఆర్ వివరించారు. అయితే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు.. ఆ పార్టీ నాయకత్వం కలిసికట్టుగా తెలంగాణ బొగ్గు గనులను వేలానికి పెట్టాయని మండిపడ్డారు. పార్లమెంట్‌లో తెలంగాణ గొంతుక లేదన్న ఓ విధమైన భ్రమతోనే కాంగ్రెస్, బీజేపీలు ఈ కుటిల ప్రయత్నాలకు తెర తీశాయన్నారు. సింగరేణి కోసం మొదటి నుంచి పోరాటం చేసి... ఆ సంస్థను బలోపేతం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. సింగరేణి కష్టాల్లో ఉంటే కార్మికులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్న విషయాన్ని సైతం ఆ యా పార్టీల నేతలు మర్చిపోతున్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సింగరేణిని కాపాడుకుంటామని ఆ ప్రాంత నేతలకు ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

నేడు వరంగల్‌లో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపాదనలు సొంత ఎజెండాతో చేసిందని అర్థం అయ్యిందన్నారు. దాన్ని మార్చాల్సి ఉందని చెప్పారు. 3 నెలల కాలవ్యవధి పెట్టి మాస్టర్ ప్లాన్ తయారీ చేస్తామని స్మార్ట్ సిటీ పనుల అంశం చర్చ ఉంటుందని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అంశం చర్చిస్తామని సురేఖ తెలిపారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, దాని సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తామని, మమూనూర్ ఎయిర్ పోర్ట్ అంశం కూడా చర్చకు వస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు చేశామని వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి టెక్స్ టైల్ పార్క్ కు 12 గంటలకు సీఎం చేరుకుంటారని చెప్పారు. టెక్స్ టైల్ పార్క్ సందర్శించి కొత్త కంపెనీల స్థాపన, ఉపాధి కల్పన,కోసం ప్రభుత్వ పరంగా చేపట్టాల్సి అంశాలపై సీఎం పరిశీస్తారని తెలిపారు. అక్కడ నుంచి సెంట్రల్ జైల్ కూల్చి ఆ స్థలంలో నిర్మిస్తున్న హాస్పిటల్ నిర్మాణ పనులను సీఎం పరిశీలిస్తారని చెప్పారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్ కు చేరుని వనమహోత్సం ప్రారంభించి ప్రజాప్రతినిధులు , అధికారులతో కలిసి రివ్యూ చేపడతారని వెల్లడించారున. హనుమకొండ కలెక్టరేట్ లో 15 అంశాలపై సీఎం రేవత్ రెడ్డి సుదీర్ఘంగా రివ్యూ చేస్తారని చెప్పారు. శ్రీ భద్రకాళి గుడి మాఢ వీధుల నిర్మాణం, వరంగల్ నూతన మాస్టర్ ఎ÷-లాన్, కాలోజీ కళాక్షేత్రం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్మార్ట్ సిటీ పనులు, రింగ్ రోడ్, మామునూరు ఎయిర్ పోర్ట్ పునరుద్ధరణలంటి అంశాలపై రివ్యూ మీటింగ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఎఫెక్ట్ వల్ల రెండు నెలలు పనులు చేయలేకపోయామని ఇప్పటికే నయింనగర్ నాలా పనులు, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. గ్రేటర్ వరంగల్ లో పెండింగ్ పలనులను స్పీడ్ గా పూర్తిచేసేందుకు సీఎం రివ్యూలో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చెప్పారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967